



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 281 | మంగళవారం 07 -10 -2025 | పేజీలు : 12 | వెల-3




## రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవ్వండి

టాటా గ్రూప్ చైర్మన్
చంద్రశేఖరన్‌కు లోకేశ్ ఆహ్వానం
అన్ని రంగాల్లోనూ
పెట్టుబడులు పెట్టండి
ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్
ఇన్‌ఫ్రా అభివృద్ధిలో
పాలుపంచుకోండి
రూఫ్‌టాప్ సోలార్
అభివృద్ధిలో కూడా
విశాఖలో టాటాఎలెక్సీ
సెంటర్ పెట్టండి
శ్రీసిటీలో ఎలక్ట్రానిక్ వాహన
విడిభాగాల యూనిట్ల
స్థాపనను పరిశీలించండి
భూమి, వసతులు కల్పిస్తాం..
లోకేశ్ హామీ
పలువురు ఇతర
పారిశ్రామికవేత్తలతోనూ వరుస
భేటీలు.. పెట్టుబడులకు ఆహ్వానం

2లో




# మీరూ సిందూర్ వీరుల్లాంటివారే

దేశాన్ని శుభ్రపరుస్తున్న దేశభక్తులు మీరు
స్వచ్ఛ విజేతలకు పాదాభివందనాలు: సీఎం చంద్రబాబు
స్వచ్ఛాంధ్ర సాకారంతోనే స్వర్ణాంధ్ర సాధ్యం
ఇక ఏటా స్వచ్ఛ అవార్డులు
సంజీవని ద్వారా కుటుంబానికి కోటి బీమా
పరిశుభ్రత అందరి బాధ్యత.. అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు వెల్లడి

వివరాలు 2లో



## రాష్ట్రాల మధ్య సహకారం ముఖ్యం

2019లో నేను ఓడినప్పుడు జస్టిస్
గోపాలగౌడ అండగా ఉన్నారు..
ఎంతో ధైర్యం చెప్పారు
సుప్రీం మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.
గోపాలగౌడ పుట్టినరోజు వేడుకల్లో
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

2లో

ఇరుగు, పొరుగు రాష్ట్రాల మధ్య సహకారం ముఖ్యమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రాల మధ్య సరిహద్దులు కేవలం కొన్ని నియంత్రణలకు మాత్రమేనని తెలిపారు. మానవత్వానికి, మనోభావాలకు సరిహద్దులు ఉండవని వ్యాఖ్యానించారు. చిక్కబళ్లాపుర జిల్లా చింతామణిలో సోమవారం జరిగిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలగౌడ 75వ పుట్టినరోజు వేడుకలకు ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలాది మంది అభిమానులను ఉద్దేశించి పవన్ కల్యాణ్ ప్రసంగించారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన జస్టిస్ గోపాలగౌడ.. పేద వర్గాలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో న్యాయవాద వృత్తిని చేపట్టి, సుప్రీం కోర్టు న్యాయమూర్తి స్థాయికి ఎదిగారని తెలిపారు. ఓ వైద్యుడి నిర్లక్ష్యానికి గురైన బాధితులకు ఏకంగా రూ.6 కోట్ల పరిహారం

## మల్లికార్జున ఖర్గేను పరామర్శించిన రేవంత్ రెడ్డి

అస్వస్థతతో ఆసుపత్రిలో చేరి
ఇటీవల డిశ్చార్జ్ అయిన ఖర్గే
గుండె వేగం తగ్గకుండా పేస్ మేకర్
ఇంప్లాంట్ సర్జరీ చేసిన వైద్యులు
బెంగళూరుకు వెళ్లి ఖర్గేను
పరామర్శించిన రేవంత్ రెడ్డి

2లో



## సీజేఐపై బూటుతో దాడికి యత్నం... ప్రధాని మోదీ స్పందన

సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్
గవాయ్‌పై దాడికి విఫలయత్నం
న్యాయవాది వేషంలో వచ్చి వస్తువు
విసిరేందుకు ప్రయత్నించిన వ్యక్తి
వెంటనే అడ్డుకుని బయటకు
తీసుకెళ్లిన భద్రతా సిబ్బంది
ఘటనను తీవ్రంగా ఖండించిన
ప్రధాని మోదీ

2లో



## జగన్ హయాంలో కల్తీ మద్యంతో ప్రాణాలు తీశారు: అనిత



2లో

ప్రజారోగ్యంపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్న అనిత
కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న గిరిజన విద్యార్థులకు పరామర్శ
విద్యార్థుల అస్వస్థతపై విచారణకు నిపుణుల కమిటీ వేశామని వెల్లడి




## ఏపీలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు భేష్

2లో

పేదరిక నిర్మూలనకు
'పీ4' అద్భుతంగా ఉంది
రాజస్థాన్ ప్రణాళికశాఖ
ముఖ్య కార్యదర్శి ప్రశంస




## రాష్ట్రంలో అమెరికా దిగ్గజ ఫార్మా కంపెనీ ఎలి లిల్లీ పెట్టుబడులు

**రూ.8,800 కోట్లు**

2లో

దేశంలోనే ఆ కంపెనీ తొలి తయారీ
కేంద్రం హైదరాబాద్‌లో ఏర్పాటుకు సిద్ధం
సీఎం రేవంత్‌రెడ్డితో సంస్థ ప్రతినిధుల చర్చలు
వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగాలు
త్వరలోనే నియామకాలు: కంపెనీ ప్రకటన
తెలంగాణకు ఇది ఒక గర్వకారణం
ఫార్మా కంపెనీలను ప్రోత్సహించేలా
ప్రభుత్వ విధానం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## ఉద్యోగులను మోసం చేశారు ప్రభుత్వంపై జగన్ తీవ్ర విమర్శలు



ఉద్యోగుల విషయంలో
కూటమి ప్రభుత్వం మోసం
చేస్తోందని జగన్ ఆరోపణ
ఎన్నికల హామీలను
విస్మరించారంటూ తీవ్ర
విమర్శలు

2లో

# మీరూ సిందూర్ వీరుల్లాంటివారే

స్వచ్ఛాం ధ్ర అవార్డులకు ఎంపికైన విజేతలంతా ఆపరేషన్ సింధూర్ వీరుల్లా కనిపిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశాన్ని శుభ్రపరుస్తున్న పారిశుధ్య కార్మికులంతా దేశభక్తులేనని స్పష్టం చేశారు. స్వఛారేధ్ర సాధ్యం కాకుండా స్వరా?ంధ్ర సాధన వీలు కాదని వ్యాఖ్యానించారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన స్వఛారేధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. జై స్వఛ్ సేవక్....అంటూ నినదిస్తూ..సభలోని వారందరితో జై కొట్టించారు. "ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనికవీరులు ఉగ్రవాదులను ఏరివేశారు. ఆరోగ్యాన్ని పణం పెట్టి పనిచేసే పారిశుధ్య కార్మికులు కూడా అలాంటి వీరులే. స్వఛ్ కార్మికులందరికీ ఈ వేదికనుంచి పాదాభివందనం చేస్తున్నాను. మహాత్ముడు స్వఛతను దైవత్వంతో పోల్చారు. మన ప్రాంతాలు, పరిసరాలు ఇంత స్వఛరేగా ఉన్నాయంటే అందుకు పారిశుధ్య కార్మికులే కారణం. వారు లేకపోతే స్వఛ్ ఉద్యమమే లేదు. సూర్యుడు ప్రతిరోజు కాస్త అటు ఇటుగా అయినా ఉదయిస్తాడేమోగానీ, తెల్లవారుజాము 4 గంటలకల్లా వీరు పని మొదలుపెడతారు. వారి రుణం తీర్చుకోలేం" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక ఏటా స్వఛ్ అవార్డులను ప్రదానం చేస్తామని తెలిపారు. మన స్వఛ్ సంకల్పానికి మెచ్చి కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి స్వఛ్ సర్వేక్షణ అవార్డులు ఇస్తోందని, ఈ ఏడాది ఏపీకి 5 అవార్డులు దక్కాయన్నారు. విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్‌విశాఖ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్లు పరిశుభ్రతలో రాష్ట్రం పేరు నిలబెట్టాయని వివరించారు.

హైం కంపోస్టింగ్, సోర్స్ సెగ్రిగేషన్, సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్, బీట్ ద హీట్, గ్రీన్ ఆంధ్రప్రదేశ్ ...ఇలా ఒక్కో నెల ఒక్కో థీమ్‌తో ఫలితాలు సాధించామన్నారు. ప్రజల నుంచి పొడి చెత్త సేకరించి వారికి నిత్యావసరాలు తిరిగిచ్చేలా స్వఛరేథం తెచ్చామని, త్వరలో మరో 100 మండలాలకు రథాలు రానున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన స్వఛ్ భారత్ నిధులను సద్వినియోగం చేసుకోలేకపోయిందని, 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసి పోయిందని విమర్శించారు. తిరుమలను కూడా అపరిశుభ్రంగా మార్చారని, చెత్త పన్ను వేసి చెత్తను మాత్రం వదిలేశారని దుయ్యబట్టారు. వచ్చే ఏడాది జనవరి 1 నాటికి ఏపీని చెత్తరహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని సీఎం తెలిపారు. స్వఛమైన, పచ్చనైన, ఆరోగ్యకవంతమైన రాష్ట్రం కోసం అందరం పనిచేద్దామని పిలుపునిచ్చారు. యూజ్ అంట్ త్రో పాలసీ కాదు.. యూజ్-రికవరీ-రీయూజ్ పాలసీ అమలు చేస్తున్నామని తెలిపారు. సంజీవని పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. కోటి బీమా అందించేలా యాక్సెస్ బ్యాంకుతో ఒప్పందం చేసుకున్నామన్నారు. కాగా, ప్రతి నెల మూడో శనివారం సీఎం 'స్వరా?ంధ్ర-స్వఛ్ ఆంధ్ర' అవగాహన కార్యక్రమంలో పాల్గొంటున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న 85 లక్షల టన్నుల చెత్తను ఏడాదిలోగా తొలగించాలని సీఎం ఆదేశించారు. ఆయన చెప్పిన దానికంటే 15 రోజుల ముందే చెత్తను తొలగించేశాం" అని తెలిపారు. అనంతరం 75 మందికి అవార్డులను ప్రదానం చేశారు.

**శుభ్రతలో ఇలా భాగమయ్యాం: విజేతలు** "నాకు 350 ఇళ్లు కేటాయించారు. తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే విషయంపై ఉదయం 11 గంటల వరకు ఆ ఇళ్లలోని వారికి అవగాహన కల్పిస్తున్నాం. మధ్యాహ్నం నుంచి కాలువలను శుభ్రపరుస్తున్నాం" అని పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన విజేత తౌడురాజు సభలో వివరించారు. వంట చేయడం వల్ల వచ్చే చెత్తను కంపోస్టుగా తయారుచేసి కూరగాయాలు పండిస్తున్నవైనాన్ని గుంటూరుజిల్లా పొన్నూరు మండలానికి చెందిన విజేత అనే మహిళ తెలిపారు. ఈ సభలో స్వఛారేధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు స్వగ్రామానికి ముఖ్యమంత్రి**

**తమ్ముడు రామ్మూర్తి సంవత్సరీకానికి హాజరు** ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం స్వగ్రామమైన తిరుపతిజిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెకు రానున్నారు. గతేడాది ఆయన సోదరుడు నారా రామ్మూర్తినాయుడు అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన సంవత్సరీకం సందరరేగా స్వగ్రామంలో జరిగే కార్యక్రమానికి బాబు హాజరుకానున్నారు. కాగా, మంత్రి లోకేశ్ సహా చంద్రబాబు కుటుంబసభ్యులు సోమవారం రాత్రికే నారావారిపల్లి చేరుకున్నారు.

# రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవ్వండి

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో టాటా గ్రూప్ భాగం కావాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ పిలుపిచ్చారు. అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. సోమవారం ముంబైలో ఆయన టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో సమావేశమయ్యారు. టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్‌కుమార్ బంగా, ఇండియా హెూటల్స్ ఎండీ పునీత్ చత్వాల్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కొహ్లత్కర్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, టెలిమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ తదితరులు కూడా పాల్గొన్నారు. విశాఖపట్నంలో ఈ నెలలో రాష్ట్ర అగ్ర నేతల సమక్షంలో నిర్వహించే టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవానికి హాజరుకావాలని చంద్రశేఖరన్‌ను లోకేశ్ ఆహ్వానించారు.టాటా పవర్ రెన్యూవబుల్స్ ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ ఇన్‌ఫ్రా అభివృద్ధిలో.. రాష్ట్ర ప్రజలకు సౌకర్యంగా ఉండేలా రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధి చేసే ప్రక్రియలో కూడా ప్రభుత్వంతో భాగస్వామి కావాలని కోరారు. 'రాష్ట్రంలో సెల్ మాడ్యూల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ స్థాపనకు అవకాశాలను పరిశీలించండి. విశాఖలో టాటాఎలెక్సీ ప్రాంతీయ కార్యాలయం, ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయండి. సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికల్స్ అటానమస్ సిస్టమ్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీస్ ఆధారిత మొబిలిటీ/ఇన్నోవేషన్ వంటి రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయండి. శ్రీసిటీలో ఎలక్ట్రానిక్ వాహన విడిభాగాలు, యూనిట్ల స్థాపనను పరిశీలించండి. ఇందుకు అవసరమైన భూమి ఇతర సదుపాయాలు కల్పిస్తాం. మచిలీపట్నం లేదా మూలపేట పోర్టులకు సమీపంలో సోడా యాష్ ఉత్పత్తి యూనిట్‌ను స్థాపించండి. విశాఖలో డేటా సిటీ ప్రాంతంలో ఏ-1 రెడీ డేటా సెంటర్ క్యాంపస్ స్థాపనకు గల అవకాశాలను పరిశీలించండి' అని లోకేశ్ అభ్యర్థించారు.

## ఏపీలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు భేష్

ఏపీలో పేదరిక నిర్మూలనకు అమలు చేస్తున్న పీ-4 కార్యక్రమం అదుతేంగా ఉందని రాజస్థాన్ ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి చేతన్ ప్రకాశ్ ప్రశంసించారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు బాగున్నాయని కొనియాడారు. ఇక్కడ అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను పరిశీలించి తమ రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇందుకు ఏపీ ప్రభుత్వ సహకారం తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన రాజస్థాన్ ప్రణాళికశాఖ ఉన్నతాధికారుల బృందం సోమవారం అమరావతి సచివాలయంలో 20 సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్‌తో భేటీ అయ్యింది. ఈ సందరరేగా దినకర్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని స్వరా?ంధ్రగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు తీసుకుంటున్న చర్యలను రాజస్థాన్ అధికారులకు వివరించామని తెలిపారు. అనంతరం రాజస్థాన్ ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి చేతన్ ప్రకాశ్ మాట్లాడుతూ ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్నామన్నారు. పారదర్శకత కోసం వినియోగిస్తున్న టెక్నాలజీ గురించి తెలుసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ ప్రణాళికశాఖ అధికారులు నిర్మల్ సేధి, వినేశ్ సింగ్ పాల్గొన్నారు.

## బీహార్ పీఠం కోసం ఉత్కంఠ పోరు..

## ముగ్గురు ప్రముఖులకు అసలు సిసలు పరీక్ష

**బీహార్ అసెంబ్లీ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి**

**నితీశ్, తేజస్వి, ప్రశాంత్ కిశోర్‌లకు అగ్నిపరీక్ష**

**మరోసారి సీఎంగా నితీశ్ రికార్డు సృష్టిస్తారా?**

**ఒంటరి పోరాటం చేస్తున్న ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్**

**తొలిసారి ఎన్నికల బరిలో ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం ముంచుకొస్తున్న వేళ, ఆ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎన్నికలు ముగ్గురు కీలక నేతల రాజకీయ భవిష్యత్తుకు అసలైన అగ్నిపరీక్షగా నిలవనున్నాయి. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, రాజకీయ వ్యూహకర్త నుంచి నాయకుడిగా మారిన ప్రశాంత్ కిశోర్.. ఈ ముగ్గురి భవితవ్యాన్ని ఈ ఎన్నికల ఫలితాలు నిర్దేశించనున్నాయి. వీరి గెలుపోటములు బీహార్ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయి.

**నితీశ్ కుమార్: నిలుస్తారా.. నిష్క్రమిస్తారా?** దాదాపు రెండు దశాబ్దాలుగా బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న 74 ఏళ్ల నితీశ్ కుమార్‌కు ఈ ఎన్నికలు అత్యంత కీలకం. ఒకప్పుడు 'సుశాసన్ బాబు'గా సుపరిపాలనకు పేరుగాంచిన ఆయన, ఇటీవలి కాలంలో పాలన కంటే రాజకీయంగా పొత్తులు మార్చడం వల్లే ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. దీనికి తోడు ఆయన ఆరోగ్యంపై సోషల్ మీడియాలో వస్తున్న వీడియోలు కొత్త సందేహాలను రేకెత్తిస్తున్నాయి. జేడీయూ-బీజేపీ కూటమికి ఆయనే సారథ్యం వహిస్తున్నప్పటికీ, మళ్లీ ఆయనే సీఎం అభ్యర్థిగా ఉంటారా అనే చర్చ జరుగుతోంది. ఈ ఎన్నికల్లో గెలిచి రికార్డు స్థాయిలో పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారా? లేక ఆయన రాజకీయ శకం ముగిసిపోతుందా? అనేది తేలాల్సి ఉంది.

**తేజస్వి యాదవ్: యువనేత పోరాటం ఫలించేనా?**

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు, 35 ఏళ్ల తేజస్వి యాదవ్ ఈ ఎన్నికల్లో గట్టి సవాలును ఎదుర్కొంటున్నారు. తండ్రి అనారోగ్యంతో ఉండటంతో పార్టీ బాధ్యతలను పూర్తిగా తన భుజాలపై వేసుకున్నారు. 2020 ఎన్నికల్లో 75 సీట్లతో ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా అవతరించినా, కాంగ్రెస్ వైఫల్యం కారణంగా అధికారానికి దూరమైంది. గతేడాది లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈసారి ఎలాగైనా గెలవాలని పట్టుదలగా ఉన్నారు. రాహుల్ గాంధీ యాత్రతో పాటు సొంతంగా 'బీహార్ అధికార్ యాత్ర' చేపట్టి ప్రజల్లోకి వెళ్లారు. బీజేపీ-జేడీయూ కూటమి బలమైన ఎన్నికల యంత్రాంగాన్ని ఎదుర్కొని ఆయన ఎంతవరకు విజయం సాధిస్తారో చూడాలి.

**ప్రశాంత్ కిశోర్: వ్యూహకర్తగా సక్సెస్.. నేతగా నెగ్గుతారా?** ఎన్నికల వ్యూహకర్తగా ఎందరో నేతలను గెలిపించిన ప్రశాంత్ కిశోర్, ఇప్పుడు తానే స్వయంగా రాజకీయ బరిలోకి దిగుతున్నారు. గతేడాది ఆయన స్థాపించిన 'జన్ సురాజ్' పార్టీ ఈ ఎన్నికలతో అరంగేట్రం చేయనుంది. 2022లో రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘ యాత్ర చేసిన పీకే, తనకు ప్రజల్లో గణనీయమైన మద్దతు ఉందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్రధాన పార్టీల నేతలు ఆయనను తేలిగ్గా తీసిపారేస్తున్నారు. సోషల్ మీడియాలో భారీ ప్రచారంతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నప్పటికీ, ఈ ప్రచారం ఓట్ల రూపంలోకి మారుతుందా? లేదా? అన్నది ఫలితాల తర్వాతే తెలుస్తుంది.

## రాష్ట్రంలో అమెరికా దిగ్గజ ఫార్మా కంపెనీ

## ఎలి లిల్లీ పెట్టుబడులు

అమెరికాకు చెందిన ప్రఖ్యాత ఔషధ తయారీ కంపెనీ ఎలి లిల్లీ.. భారతదేశంలోనే తమ మొట్టమొదటి తయారీ కేంద్రాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. దీనికోసం 100 కోట్ల డాలర్ల (రూ.8,871 కోట్లు) పెట్టుబడులు పెడతామని తెలిపింది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎలి లిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, ఎలి లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్‌కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలి లిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళిక, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందించే సహకారంతో అధునాతన ఔషధ తయారీ యూనిట్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఇక్కడి నుంచే దేశంలో ఎలి లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ నెట్‌వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనున్నట్లు పేర్కొంది. ఫార్మా తయారీ యూనిట్ ఏర్పాటుతో రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మారంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని.. వీలైనంత త్వరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారి ఏర్పాటు చేస్తున్న అధునాతన యూనిట్.. తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుందని పేర్కొన్నారు. తాజాగా, దేశంలోనే తమ తొలి ఫార్మా తయారీ కేంద్రాన్ని తెలంగాణలో నెలకొల్పటానికి ముందుకొచ్చింది. ఈ సందరరేగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. విస్తరణలో భాగంగా ఎలి లిల్లీ కంపెనీ భారీ పెట్టుబడులకు సిద్ధపడటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇది ఒక గర్వకారణమని అన్నారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

**దిగ్గజ ఫార్మా కంపెనీలకు చిరునామా హైదరాబాద్: సీఎం** దేశంలోనే ఫార్మా హబ్‌గా పేరొందిన హైదరాబాద్ ఇప్పుడు యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 1961లో ఐడీపీఎల్‌ను స్థాపించినప్పటి నుంచే హైదరాబాద్ దిగ్గజ ఫార్మా కంపెనీలకు చిరునామాగా మారిందని, ప్రస్తుతం 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారాన్ని అందిస్తామన్నారు. హైదరాబాద్‌లో ఎలి లిల్లీ కంపెనీ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో పలువురికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఎలి లిల్లీ విస్తరణ ఫార్మా రంగానికి కొత్త ఉత్తేజం అందిస్తుందని, ఇప్పటికే లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ వేగవంతమైన వృద్ధిని సాధిస్తోందన్నారు.

**150 ఏళ్ల కంపెనీ** అమెరికాకు చెందిన ఎలి లిల్లీ కంపెనీ 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో కొనసాగుతోంది. ప్రధానంగా మధుమేహం, స్థూలకాయం, ఆల్జీమర్, క్యాన్సర్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తోంది. మన దేశంలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగళూరులో ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాలున్నాయి. హైదరాబాద్‌లో ఈ ఏడాది ఆగస్టులోనే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది.

## బెంగళూరులో తేల్చుకుని రండి:

## రేవంత్ రెడ్డికి కవిత డిమాండ్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు విషయమై కరా?టక కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చించి ఒక స్పష్టమైన నిర?యానికి రావాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "కరా?టకలో పర్యటించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లిఖార్జున ఖర్గేతో చెప్పించి అల్మట్టి ఎత్తు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి" అని ఆమె పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చే అల్మట్టి ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడటం లేదని కవిత ప్రశ్నించారు. కరా?టక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయని, రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెస్ అధిషా'నమే పెద్ద దిక్కు అని ఆమె గుర్తు చేశార మల్లిఖార్జున ఖర్గేను పరామర్శించి రాజకీయాలు మాట్లాడేందుకు కరా?టకలో పర్యటిస్తున్న రేవంత్ రెడ్డికి ఆమె ఒక విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రాల మధ్య సహకారం ముఖ్యం

ఇవ్వాలని తీర్పు ఇచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తొలగించిన సంస్థలోనే కార్మికుడికి ఉద్యోగం కల్పించేలా ఆయన తీర్పు ఇచ్చారని గతాన్ని గుర్తు చేశారు. గోపాలగౌడ అభిప్రాయా లు యువత, మహిళలు, రైతులు, కార్మికులు, పర్యావరణానికి చేరువగా ఉంటాయని, అవే భావాలు కలిగిన తాను ఆయనకు దగ్గరయ్యానని పవన్‌కల్యాణ్ చెప్పారు. "నేను 2019 ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేసి ఓడిపోయా. ఆ సమయంలో జస్టిస్ గోపాలగౌడ అండగా ఉన్నారు. ఎంతో ధైర్యం చెప్పారు. సినిమాలలో బిజీగా ఉన్నప్పుడే నా వంతుగా సమాజానికి ఏదైనా చేయాలని రాజకీయాలలోకి వచ్చా. గోపాలగౌడ వంటి ఎంతోమంది ఆదర్శప్రాయుల సలహాలు నాకు కీలకం." అని పవన్ కల్యాణ్ అన్నారు.

**నీటి సమస్య పరిష్కారానికి కృషి!** కరా?టకలోని చిక్కబళ్లాపుర, కోలార్ జిల్లాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి సోదరభావంతో తాను ప్రయత్నిస్తానన్నారు. "ఒకప్పుడు ఇది సరస్సులు ఉండే ప్రాంతం. కొన్నేళ్ల పాటు కొనసాగిన అనావృష్టి కారణంగా నీటి సమస్య ఏర్పడింది. దీనిని పరిష్కరించేందుకు సోదరభావంతో ప్రయత్నం చేస్తా." అని పవన్ అన్నారు. ఏపీ, కరా?టక రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా స్నేహ సంబంధాలు ఉన్నాయని, ఎంతో మంది తెలుగువారు విద్య, ఉద్యోగ, వ్యాపారాల కోసం కరా?టకలో నివసిస్తున్నారని చెప్పారు. ఇటీవలే 4 కుంకీ ఏనుగులను ఇచ్చి.. కరా?టక ప్రభుత్వం తమకు సహకరించిందన్నారు. శ్రీశైలం మల్లన్న దర్శనానికి వచ్చే కన్నడ భక్తులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించే విషయమై ఇప్పటికే సీఎం చంద్రబాబుతో చర్చించానని, ప్రధాని నరేంద్రమోదీ సహకారంతో సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి సోమణ?, కోలార్ ఎంపీ మల్లేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. సభ ముగిసేదాకా అభిమానులు 'పవర్ స్టార్' అంటూ నినాదాలతో హెూరెత్తించారు. హెలికాప్టర్ వరకు ఆయన వెంట వచ్చి వీడ్కోలు పలికారు.

## మల్లికార్జున ఖర్గేను పరామర్శించిన రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించారు. ఖర్గే అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రిలో చేరారు. బెంగళూరులోని ప్రఖ్యాత ఎం.ఎస్. రామయ్య ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందిన అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు. ఖర్గే శ్వాస సంబంధిత సమస్యలు, జ్వరంతో బాధపడుతున్న కారణంగా, ఆయన గుండె వేగం తగ్గకుండా ఉండేందుకు వైద్యులు పేస్ మేకర్ ఇంప్లాంట్ ప్రక్రియ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెంగళూరుకు చేరుకున్నారు. పరామర్శ అనంతరం, వారి మధ్య రాజకీయ అంశాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సుప్రీంకోర్టులో విచారణకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

## సీజేఐపై బూటుతో దాడికి యత్నం...

## ప్రధాని మోదీ స్పందన

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ పైకి ఓ వ్యక్తి బూటు విసిరేందుకు యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన జస్టిస్ గవాయ్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు.వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా, న్యాయవాది దుస్తుల్లో ఉన్న ఓ వ్యక్తి అనూహ్యంగా ధర్మాసనం వైపు దూసుకొచ్చాడు. సీజేఐ జస్టిస్ గవాయ్‌పైకి తన పాదరక్షను విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకుని కోర్టు హాలు నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆ వ్యక్తి 'సనాతన ధర్మం' గురించి నినాదాలు చేసినట్లు సమాచారం.ఈ అనూహ్య ఘటనతో విచారణకు కొద్దిసేపు అంతరాయం కలిగినా, సీజేఐ జస్టిస్ గవాయ్ ఏమాత్రం చలించలేదు. "ఇలాంటి వాటివల్ల మన ఏకాగ్రత దెబ్బతినకూడదు. మేం చలించం. ఇవి నన్ను ప్రభావితం చేయలేవు" అని వ్యాఖ్యానించి విచారణను కొనసాగించారు. ఆ తర్వాత, దాడికి యత్నించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, ఆ విషయాన్ని విస్మరించాలని ఆయన సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. "సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి ప్రతి భారతీయుడినీ ఆగ్రహానికి గురిచేసింది. ఇలాంటి నీచమైన చర్యలకు మన సమాజంలో చోటు లేదు. ఇది తీవ్రంగా ఖండించదగింది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ జస్టిస్ గవాయ్ ప్రదర్శించిన సంయమనాన్ని ప్రశంసించారు. ఇది న్యాయ విలువల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తోందని అభినందించారు. మరోవైపు, ఈ దుశ్చర్యను సుప్రీంకోర్టు అడ్వొకేట్స్-ఆన్-రికార్డ్ అసోసియేషన్ (స్కోరా) ఏకగ్రీవ తీర్మానంతో ఖండించింది. న్యాయవాద వృత్తికే అవమానకరమైన ఈ చర్య, న్యాయస్థానం గౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.

## జగన్ హయాంలో కల్తీ మద్యంతో

## ప్రాణాలు తీశారు: అనిత

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం ఏరులై పారిందని, దాని కారణంగా ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఆరోపణలు చేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక అర్హత మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు లేదని ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం వల్ల జరిగిన మరణాలను ఈ సందరరేగా ఆమె గుర్తుచేశారు. మన్యం జిల్లాకు చెందిన గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అస్వస్థతకు గురై విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. సోమవారం హెూంమంత్రి అనిత వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల అస్వస్థత ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని, వైద్య నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణకు ఆదేశించామని అనిత తెలిపారు. పాఠశాలల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. నిన్న మంత్రి సంధ్యారాణి కూడా విద్యార్థులను పరామర్శించారని ఆమె పేర్కొన్నారు. గత జగన్ ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులకు డిప్యూటీ సీఎం పదవులు ఇచ్చినా, వారు ఒక్కసారి కూడా ఆశ్రమ పాఠశాలల వైపు కన్నెత్తి చూడలేదని అనిత విమర్శించారు. కానీ ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని ఆమె వివరించారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని హెూంమంత్రి అనిత హామీ ఇచ్చారు.

## ఉద్యోగులను మోసం చేశారు:

## ప్రభుత్వంపై జగన్ తీవ్ర విమర్శలు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వారిని నమ్మించి మోసం చేస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉద్యోగుల సంక్షేమాన్ని గాలికొదిలేసి, భూ పందేరాలపైనే కేబినెట్ సమావేశాల్లో చర్చిస్తున్నారని ఆరోపించారు. "అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతున్నా, మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. తీపి మాటలతో అరచేతిలో వైకుంఠం చూపి, ఇప్పుడు వారిని నడిరోడ్డుపై నిలబెట్టారు" అని జగన్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామన్న మధ్యంతర భృతి (ఐఆర్) ఊసే లేదని, మెరుగైన పీఆర్సీ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ ప్రస్తావనే తీసుకురావడం లేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో వారం రోజుల్లోనే ఐఆర్ ప్రకటించడమే కాకుండా, పీఆర్సీ కమిషన్‌ను కూడా నియమించామని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పీఆర్సీ ఛైర్మన్‌ను తొలగించి, ఉద్యోగులకు జీతాలు పెరగకుండా అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన నాలుగు డీఏలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని, పండుగలకు కూడా బకాయిలు చెల్లించకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారని జగన్ పేర్కొన్నారు. సీపీఎస్/జీపీఎస్‌పై ఆమోదయోగ్యమైన పరిష్కారం అని చెప్పి, అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా సమీక్ష జరపలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన జీపీఎస్ విధానాన్నే ఇప్పుడు కేంద్రంతో పాటు పలు రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. ఉద్యోగులకు పీఆర్సీ బకాయిలు, డీఏలు, జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి వాటి కింద ప్రభుత్వం సుమారు రూ.31 వేల కోట్లు బకాయి పడిందని జగన్ ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఏ తేదీన జీతాలు వస్తాయో తెలియని దుస్థితికి ఉద్యోగులను నెట్టారని అన్నారు.

# పిసిఒడి పై అవగాహన



**డాక్టర్. ఎ అరుణ కుమారి**
**ఎంబీబీఎస్ డి జి ఓ**
**ఎఫ్ఎజీఈ**
**ఇన్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్**
**గోల్డ్ మెడల్**
**నెరవాటి మల్టీ స్పెషాలిటీ**
**హాస్పిటల్ నంద్యాల**

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 06 . (నంది పత్రిక ):**పిసిఒడి అంటే ఏంటి ? పిసిఓడి అంటే పాలి సిస్టిక్ ఒవేరియన్ డిసీస్, అండాశయాలలో అపరిపక్వమైన గుడ్లను ఉత్పత్తి చేసే ఒక వైద్య పరిస్థితి దీనివలన స్త్రీలలో మగవారిలో ఉండే హార్మోన్లు విడుదల అవుతాయి . వీరిలో క్రమ రహిత ఎళీళీతుచక్రాలు, వంధ్యత్వం ,జుట్టు రాలడం మొటిమలు మరియు బరువు పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**ముఖ్య లక్షణాలు:**క్రమరహిత నెలసరి అధిక ఆండ్రోజన్ స్థాయిలు బరువు పెరగడం మొటిమలు అండాశయాలలో తిత్తులు మధుమేహం అధిక ఎళీళీతుస్రావం జుట్టు రాలడం అవాంచిత రోమాలు చర్మం నల్లబడటం

**కారణాలు :**ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యత పేలవమైన జీవనశైలి జన్యు సంబంధిత కారణాలు

**నిర్ధారణ :**స్కానింగ్ రక్త పరీక్షలు మరియు రోగి యొక్క లక్షణాలు

**చికిత్స :** మెరుగైన జీవనశైలి ఆహారం పీచు పదార్థాలు ఆరోగ్యకరమైన కొవ్వులు పిండి పదార్ధములు తగు మోతాదులో తీసుకోవడం యోగ మరియు వ్యాయామము ఉపకరిస్తుంది.

**వైద్య చికిత్సలు :** మందులు మరియు లాప్రోస్కోపీ ఉపయోగపతాయి.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 29 వినతులు

**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 6 నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 29 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వెనుకల సమర్పించగా, 7 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునిక ృష? లు తమ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రాండ్ వరల్డ్ మార్గంలో చెత్త సేకరణ కేంద్రం ఏర్పాటు చేయడం వలన ఇబ్బందిగా ఉంది తొలగించాలని, తాతయ్య గుంట గంగమ్మ ఆలయం మార్గంలో ప్రమాదంగా ఉన్న రావి చెట్టు తొలగించాలని, వర్షాలు వస్తే బైరాగిపట్టేడ భగత్ సింగ్ కాలనీ నీటిమయం అవుతోంది పరిష్కరించాలని, యూడీస్ బ్లాక్ అవుతోంది సరిచేయాలని, అసంపూర్తిగా ఉన్న మాస్టర్ ప్లాన్ రోడ్డు పూర్తి చేయాలని, శివజ్యోతి నగర్ లో అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, రైల్వే కాలనిలో డ్రైనేజి కాలువ మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని డిప్యూటీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



## ఎంజీఆర్ విగ్రహం ధ్వంసం.. తమిళనాడులో కలకలం

తమిళనాడులో దివంగత మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే వ్యవస్థాపకుడు ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడం తీవ్ర కలకలం రేపింది.

# అనారోగ్య సమస్యతో బాధపడుతున్న శివకోటి ప్రసాద్ కు ఆర్థిక సహాయం చేసిన - జిల్లా అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరావు







**పల్నాడు. అక్టోబర్ 06 . (నంది పత్రిక ):**పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం 25వ వార్డు పెద్ద చెరువు 1వ లైన్ కు చెందిన బెజ్జంకి శివ కోటి ప్రసాద్ గత 10 సంవత్సరాల క్రితం రైలు ప్రమాదంలో తన రెండు కాళ్ళు కోల్పోగా ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి బాలేదని తెలుసున్న జిల్లా అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరావు,ప్రధానకార్యదర్శి నరేంద్రవరపు దుర్గ గణేష్,నరసరావుపేట నియోజకవర్గం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాజవరపు శివరావ్,పట్టణ ప్రధాన కార్యదర్శి దమ్మాలపాటి రామక ృష?,ఉపాధ్యక్షులు బెజ్జంకి వెంకటేష్,రాజుపాలెం మండలం బలిజేపల్లి గ్రామం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు ఈరోజు నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు మరియు రాష్ట్ర శాలివాహన (కుమ్మర) కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ చేతుల మీదగా 30000 రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది.ఈ సందర్బంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మరియు రాష్ట్ర శాలివాహన (కుమ్మర) కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ మాట్లాడుతూ సాటి కులస్తుడు అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడని తెలుస్కుని తమ వంతుగా సాయం చేయడమే కాకుండా అన్నివిధాలుగా సంఘాన్ని,కులస్తులను చైతన్యం చేస్తున్న జిల్లా అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరావు ను,కమిటీ సభ్యులను అభినందించారు.అనారోగ్య సమస్యతో బాధపడుతున్న శివ కోటి ప్రసాద్ కు అన్నివిధాలుగా అండగా ఉంటానని.ఆసుపత్రి కీ అయ్యే ఖర్చు తాము బరిస్తామని,కుటుంబ పోషణకు నెట్టుడు బండి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం కోశాధికారి గొట్టం మస్తాన్ రావు,మీడియా కమిటీ చైర్మన్ గొట్టం నాగేశ్వరావు,లీగల్ సెల్ కన్వీనర్ దగ్గుపాటి వెంకటేశ్వరావు,కార్యనిర్వాహన కార్యదర్శి కానాల సురేష్,అన్నారపు వెంకటేష్,నరసరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు తొర్లికొండ రామారావు,చిలకలూరిపేట నియోజకవర్గం అధ్యక్షులు

పులుకులూరి అంజి,పాటిబండ్ల చిన్న,చెన్నయ్య,మొగిలిచర్ల కోటేశ్వరరావు కుమ్మర శాలివాహన సోదర,సోదరీమణులు,ఎన్డిఏ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పందిపాడు కాలనీపై కమిషనర్ ప్రత్యేక దృష్టి





**తక్షణమే రూ. 35 లక్షల నిధులు మంజూరు**
**మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలుబీ కాలనీ ప్రతినిధి నాగేంద్రకు ప్రశంస**

**కర్నూలు నంది పత్రిక...** కర్నూలు నగరంలో మౌలిక వసతుల లేమితో సతమతమవుతున్న పందిపాడు ఇందిరమ్మ కాలనీ వాసులకు మున్సిపల్ కమిషనర్ ఊరటనిచ్చారు. సోమవారం నాడు కాలనీ వాసులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ కు కలిసి అర్జీ సమర్పించారు. రోడ్ల కోసం రూ. 35 లక్షలు తక్షణ మంజూరు కాలనీవాసుల వినతికి మున్సిపల్ కమిషనర్ అత్యంత సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా రోడ్ల సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు గాను, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రూ. 35 లక్షల నిధులను మంజూరు చేశారు. కాలనీలో రోడ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, ప్రజల కష్టాలను తీరుస్తామని ఈ సందరరేగా కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ తక్షణ స్పందన కమిషనర్ వారి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

**విలేఖరి నాగేంద్రుడు కమిషనర్ అభినందన** ఈ సందరరేగా కాలనీ సమస్యలను ప్రభుత్వ ద ృష్టికి తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించిన విలేఖరి నాగేంద్రను మున్సిపల్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. "కాలనీలోని సమస్యలన్నింటినీ మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి, సమస్యలు పరిష్కారమయ్యేలా క ృషి చేసినందుకు" నాగేంద్రను కమిషనర్ మెచ్చుకున్నారు.

**సమస్యలన్నీ పరిష్కరిస్తాం: కమిషనర్ హామీ** పందిపాడు ఇందిరమ్మ కాలనీ వాసులు తమ కాలనీలో నెలకొన్న సమస్యలైన నీటి ట్యాంకుల్లో పాచి, విద్యుత్, వీధి దీపాల సమస్య, మురుగు కాల్వల నిర్వహణ లోపం వంటి ఇబ్బందులను కమిషనర్ ద ృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలన్నింటినీ శ్రద్ధగా విన్న మున్సిపల్ కమిషనర్ , ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా, ప్రణాళి కాబద్ధంగా పరిష్కరిస్తామని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

కమిషనర్ తక్షణ స్పందన మరియు మంజూరు చేసిన నిధులు, అలాగే కాలనీ ప్రతినిధికి దక్కిన ప్రశంసల పట్ల పందిపాడు ఇందిరమ్మ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలనీ- రైతు సంఘం



**పాములపాడు అక్టోబర్ 6 (నంది పత్రిక):-** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి నష్టపరిహారం అంచనా వేసి వెంటనే ఆదుకోవాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు కోట్ల.నాగేశ్వర్ రెడ్డి, వైయస్సార్ మండల రైతు విభాగం అధ్యక్షులు పి.అంబయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.స్వామన్న లు, రైతులతో కలిసి తహాసిల్దార్- జి.సుభద్రమ్మ కు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందరరేగా రైతు సంఘం మండల అధ్యక్షుడు కోట్ల.నాగేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రైతు విభాగము మండల అధ్యక్షుడు పి.అంబయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి టీ.వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.స్వామన్న లు మాట్లాడుతూ తుపాను వరదల వల్ల రైతులు పూర్తిగా కుదేలై నష్టాలు ఊబిలో కూరుకు పోయారని అన్నారు. అప్పుల భారంతో ఉన్న రైతులను తక్షణమే ఆదుకోవాలని, అదేవిధంగా రబీ సీజన్లో రైతుల కావలసిన విత్తనాలు ఉచితంగా అందించాలని, ఎరువులు సబ్సిడీకి అందించాలని, సకాలంలో రైతులకు బ్యాంకుల నుండి రుణాలను మంజూరు చేయాలన్నారు. పసుపు, మొక్కజొన్న, సోయాబీన్, మిరప, పత్తి, ఉల్లిగడ్డ, వరి వంటి పంటలు వేసి భారీగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అంచనా వేసి రైతులను ఆదుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులు వేసిన పంటలను ఆయా గ్రామాలలో పరిశీలించి పంట నష్టపరిహారం అంచనా వేయాలన్నారు. ఆగస్టు నెలలో కురిసిన వర్షానికి వ్యవసాయ అధికారులు కేవలం 370 హెక్టార్లలో మాత్రమే అంచనా వేశారని, కానీ సెప్టెంబర్ నెల కురిసిన భారీ వర్షాల వల్ల దాదాపుగా చాలా హెక్టార్లలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని వెంటనే అధికారులు వెళ్లి పరిశీలించి పంట నష్టపరిహారం రాయాలని అన్నారు.

అంతే కాకుండా నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి 40 వేల రూపాయలు పంట నష్టపరిహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా పంట నష్టపరిహారం అంచనా వేస్తే తిరిగి భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు అధికారులను హెచ్చరించారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా పంట నష్టపరిహారం అంచనా వేయాలని వారు కోరారు. ఇస్కాల గ్రామం దగ్గర భవనాసి వాగుపై వంతెన ఏర్పాటు చేసి, రబి సీజన్లో వరదల వల్ల పంటలు నష్టపోకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్, బాల యేసు, కే.ప్రతాప్, గాలి గౌడు, రామమూర్తి యాదవ్, బరిగల.తిమ్మయ్య, కె.ఏసేపు, ఆయా గ్రామాల రైతులు, పాల్గొన్నారు.

# హైకోర్టులోనే తేల్చుకోండి!

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర?యాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. విచారణ పరిధి మేరకు హైకోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. బీసీ రిజర్వేషన్లను 25 నుంచి 42 శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబరులో జీవో 9 తీసుకొచ్చింది. ఆ జీవో రాజ్యాంగ విరుద్ధమని ఆరోపిస్తూ వంగా గోపాల్‌రెడ్డి ఈ నెల 4న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. "బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 9ని తీసుకొచ్చింది. ఎస్సీలకు 15, ఎస్టీలకు 10 శాతంతో కలిపి రిజర్వేషన్లు 67 శాతానికి చేరతాయి. ఇది రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం 2018లోని 'సెక్షన్ 285ఏ'కు విరుద్ధం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 243డీ, 243టీ కింద ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే. ఇందిరా సహానీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా సహా అనేక రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు నిర్దేశించిన 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఉల్లంఘించడమే. గతంలో మహారాష్ట్ర, బిహార్, రాజస్థాన్‌లు 50్న పరిమితిని అధిగమించడానికి చేసిన ప్రయత్నాలను కోర్టులు కొట్టివేశాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని జీవో 9పై స్టే విధించండి" అని గోపాల్‌రెడ్డి కోరారు. ఆ పిటిషన్ సోమవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. రాష్ట్ర సర్కారు తరఫున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వి, సిద్ధార్థ్ దవే, ఏడీఎన్ రావు హాజరయ్యారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ..

# అర్జీలను నాణ్యతతో గడువులోపు పరిష్కరించండి

**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**



**కర్నూలు, నంది పత్రిక.....**అర్జీదారుల నుండి వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులకు సూచనలు ఇచ్చారు.పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అర్జీలు పెండింగ్ లేకుండా చూసుకోవాలని, లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు.ముఖ్యమంత్రి కార్యాలయ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అజయ్ కుమార్ , అనురాధ, జడ్పీ సీఈఓ నాసర రెడ్డి , ట్రైబల్ వెలేర్ ఆఫీసర్ కొండన్న జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు




**పాములపాడు అక్టోబర్ 6 (నంది పత్రిక):**-పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాంద్ర.శివానందా రెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య, మండల కన్వీనర్- జి.రవీంద్రనాథ్ రెడ్డి ల ఉత్తర్వుల మేరకు గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, టిడిపి నాయకులు సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, మాజీ సర్పంచ్ జమ్మిరత్నమ్మ, యూనిట్ ఇంచార్జ్ ఆది రెడ్డి,రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, ఏ.చంద్రశేఖర్ గౌడ్, వెంకటరాముడు తదితర నాయకులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది వీఆర్వో మహబూబ్ బాషా తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరరేగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంత రెడ్డి, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కంభం. మోహన్ గౌడ్ లు మాట్లాడుతూ ఈ స్మార్ట్ రేషన్ కార్డులు ఏటీఎం, ఆధార్ కార్డు, పాన్ కార్డు సైజులో ఉండి, క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందన్నారు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు వస్తాయన్నారు. ఇది జోబులో పెట్టుకోవడానికి కూడా అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్ఏలు మధు, తదితరులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వండి

**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 19 అర్జీలు**

**కర్నూలు నంది పత్రిక......** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశు ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..** 1. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సమీపంలోని ఇందిరాగాంధీ నగర్ నందు తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని స్థానికులు అనిత, ఆనంద్, నాగరాజు తదితరులు కోరారు. 2. 40వ వార్డు రహమత్ నగర్ నందు సిసి రహదారి నిర్మించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు పుల్లారెడ్డి, స్థానికులు మహ్మద్, అహ్మద్ బాష, తదితరులు కోరారు. 3. 19వ వార్డు రాంప్రియ నగర్, ఇంజనీర్స్ కాలనీ, మదర్ ల్యాండ్ ప్రాంతాల్లో రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విష? వర్ధన్ రెడ్డి, రవి, కిరణ్, తదితరులు విన్నవించారు.



నంది
మంగళవారం 07-10-2025

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం





**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 58 ఫిర్యాదులు.**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ**

**కర్నూలు నంది పత్రిక......** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 58 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) రైల్వే శాఖ లో గవర్నమెంట్ ఉద్యోగం%-% లేదా మైక్రో సాఫ్ట్ వేర్ లో ప్రైవేట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి హైదరాబాద్ కు చెందిన విజయభాస్కర్ రూ . 7 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూల్ కి చెందిన దినేష్ నాయుడు ఫిర్యాదు చేశారు. 2) ఫోర్జరీ సంతకాలతో నకిలీ భూమి పట్టా ఇచ్చి రూ. 10 లక్షలు తీసుకొని తిరిగి డబ్బులు ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్న కుమ్మరి విజయలక్ష్మి, రాముడు , ఏజెంట్ చిలక రాజశేఖర్ ల పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు , ఏ .క్యాంపుకు చెందిన ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు.3) కర్నూల్ రాజ్ విహార్ సెంటర్లో లాడ్జి లీజు తీసుకున్నాను. గడువు ముగియకముందే ఖాళీ చేయించారు. ఫర్నిచర్, వస్తువులు బలవంతంగా తీయించారు. నాకు రావలసినవి ఇప్పించగలరని కర్నూలు , వాసవి నగర్ కు చెందిన శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. 4) పెదపాడు కు చెందిన గిడ్డయ్య అనే వ్యక్తి రూ. 5 లక్షలు తీసుకొని ఇవ్వడం లేదని , 8 సంవత్సరాల నుండి పక్షవాతంతో ఉన్నానని , కోర్టు నుండి ఉత్తర్వులు వచ్చినా కూడా స్పందించడం లేదని కర్నూల్ కొత్తపేటకు చెందిన జె . లక్ష్మణరావు ఫిర్యాదు చేశారు. 5) నకిలీ డాక్యుమెంట్లు స ృష్టించి మా భూమిని సాగు చేసుకుంటూ మోసం చేస్తున్న నాగరాజు అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని హొళగుంద మండలం, పెద్ద హ్యాట గ్రామానికి చెందిన సతీష్ ఫిర్యాదు చేశారు. 6) చిన్న కుమా రుడు రసూల్ అహ్మద్ ఆస్తి , బంగారం, డబ్బులు తీసుకొని బయటకు పంపించాడని న్యాయం చేయాలని కర్నూల్ పెద్ద మార్కెట్, కోట వీధికి చెందిన హుస్సేన్ బి ఫిర్యాదు చేశారు. 7) పెదపాడు గ్రామ%-% దగ్గర ఉన్న హరికృష్ణ? నగర్ లోని మా ప్లాట్ లో వేరే వ్యక్తులు రాళ్ళ పాతి మోసం చేస్తున్నారని న్యాయం చేయాలని కర్నూల్, ఆదిత్య నగర్ కు చెందిన లక్ష్మీరెడ్డి ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐ లు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఎంతో ఉపశమనం

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ**



**కర్నూలు నంది పత్రిక......** జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశవ్యాప్తంగా దాదాపు 83 రకాల వస్తువుల ధరలు తగ్గాయని, ఇది ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలుగుతుందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ అన్నారు . సోమవారం ఆయన నాగిరెడ్డి కాలనీ, టెలికాం నగర్ కాలనీల్లో వాణిజ్య దుకాణదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆ సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. జీఎస్టీ తగ్గింపుతో ప్రజల పొదుపు గణనీయంగా పెరుగుతుందని, గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ వ్యవస్థను ఇప్పుడు రెండు స్లాబులకు సరళీకరించడం వ్యాపార వర్గాలకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల కింద 47 శాతం నిత్యావసర వస్తువుల పన్ను మినహాయింపు పొందడం సాధారణ ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. సబ్బులు, షాంపూలు, బ్రష్‌లు, పేస్ట్‌లు, చీపురులు, పప్పులు, ఉప్పు, పెన్నులు, పెన్సిళ్లు వంటి వస్తువులపై పన్ను రద్దుతో ప్రతి కుటుంబానికి నెలకు ?5,000 నుంచి ?20,000 వరకు పొదుపు సాధ్యమవుతుందని వివరించారు. అలాగే మొబైల్‌ఫోన్లు, టెలివిజన్లు, ఏసీలు, కార్లు, కంప్యూటర్లు, బైకులు వంటి వస్తువుల ధరలు కూడా గణనీయంగా తగ్గాయని తెలిపారు.జీఎస్టీ ద్వారా కేంద్ర ప్రభుత్వం సేకరించే పన్నులను రహదారులు, రైల్వేలు, మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగిస్తోందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దాదాపు రూ.2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్లోకి ప్రవహించనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్వోలు జునైద్, వాజిద్, ఆర్ఐ రాజు, రసూల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపు పై కరపత్రాలు పంపిణీ



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 6 నంది ప్రతిక** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపు పై రూపొందించిన కరపత్రాలను సోమవారం మెప్మా అధికారులు ఆవిష్కరించి, ప్రజలకు పంపిణీ చేశారు. మెప్మా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపర్ జి.ఎస్.టి. 2.0 తగ్గింపుపై మెప్మా పి. డి. జలా ఏఫ్రైమ్, అసిస్టెంట్ కమిషనర్ వరలక్ష్మి దేవి లు వివరించారు. సూపర్ జి.ఎస్.టి. 2.0 పై నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య సూచనల మేరకు నగరంలోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జి.ఎస్.టి. పన్ను రేటును రెండు స్లాబ్‌లుగా మార్చాయని, అంటే 28శాతం నుండి 18 శాతం మరియు 12 నుండి 5 శాతం కి తగ్గించబడిందని తెలిపారు. అలాగే కొన్ని వస్తువులు 0% అమలులోకి వచ్చాయని తెలిపారు. కొన్ని ప్రదేశాలను అంటే మాడిసిన్ మరియు ఎలక్ట్రానిక్ వస్తువులు మొదలైన దుకాణాలను సందర్శించి, సరఫరా బిల్లులో పన్ను తగ్గింపు రేటు అమలు చేయబడిందా అని అడిగి తెలుసుకున్నారు. వస్తువులను కొనుగోలు చేసిన ప్రజలతో తనిఖీ చేసి విచారించారు. దుకాణ యజమానులు రేట్ల తగ్గింపు ప్రకారం వస్తువుల కొనుగోలుపై రాయితీ రేటు ఇవ్వకపోతే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణ యజమానులు ఏవైనా సందేహాలు లేదా దుష్ప్రవర్తన చేస్తే అటువంటి లావాదేవీలపై అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. పి. ఎం. యూ. సిబ్బంది.రమణ, ప్రమీల, సి. ఎం. ఎం. లు కృష్ణవేణి, సోమకుమార్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్, జివిస్ టి అధికారులు, సిబ్బంది తదితరులు

# డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. రఘునందన్ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను సందర్శించారు







**అన్ని విభాగాల హెచ్ ఓ డి లతో సమీక్ష పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచనలు**

**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. రఘునందన్ సోమవారం సందర్శించారు. ఆసుపత్రిలో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, స్కూల్ ఆఫ్ నర్సింగ్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విభాగాలను తనిఖీ చేసి, సంబంధిత వైద్యులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. **స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్** డా. రఘునందన్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడుతూ %--% పేషెంట్లకు నాణ్యమైన, సమయపాలనతో కూడిన సేవలు అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. బాధ్యతతో, సేవా భావంతో పనిచేయాలి అని సూచించారు.ఆయన పేషెంట్లతో మాట్లాడి చికిత్సా సేవలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతిక పద్ధతులను మరింత విస్తృతంగా ఉపయోగించి సేవల నాణ్యతను పెంచాలని సూచించారు. **స్కూల్ ఆఫ్ నర్సింగ్ తనిఖీ** స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవనాన్ని పరిశీలించారు.కొత్త భవన నిర్మాణానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్లు పరిశీలించి, ఏపీఎంఎస్ఐడిసి (%ఇన్ఫ్రా%) ఇంజనీర్లతో చర్చించారు. భవన నిర్మాణ పనుల పూర్తి వివరాలను సమర్పించవలసిందిగా, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీర్లకు ఆదేశించారు. **కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సమీక్ష** కాలేజ్ ఆఫ్ నర్సింగ్ హాస్టల్ వసతులను స్వయంగా పరిశీలించారు.విద్యార్థులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఏపీఎంఎస్ఐడిసి (%ఇన్ఫ్రా%) ఇంజనీర్లను ఆదేశించారు.

**అన్ని విభాగాల హెచ్ఓడీలతో సమీక్ష సమావేశం** డా. రఘునందన్ అన్ని విభాగాల హెచ్ఓడీలతో సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది సమయపాలన, పరిశుభ్రత, పేషెంట్ల పట్ల సేవా భావం వంటి అంశాలపై సమీక్ష చేపట్టి, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి. ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడంలో ముందుండాలి అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అదనపు డీఎంఈ %డా% సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కర్నూలు వైద్య కళాశాల అదనపు డీఎంఈ %డా% ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్, డా.ప్రకాష్, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్, డా.రేణుకాదేవి, డా.సాయి సుధీర్, డా. సింధు, డా.హరి చరణ్, ఆసుపత్రి ఇన్‌ఛార్జ్ సివిల్ఆర్ఎంఓ, డా.వెంకటరమణ, అన్ని విభాగాల హెచ్ఓడీలు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి..!





**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**వైయస్సార్ కడప జిల్లా,చీఫ్ బ్యూరో అక్టోబర్ 6:నంది పత్రిక –** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పాత పిజిఆర్ఎస్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులతో పీజిఆర్ఎస్ పెండింగ్ అర్జీల పై సమీక్ష చేశారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..** 1) కాసినాయన మండలం వద్దమాను గ్రామం కు చెందిన చంద్రశేఖర్ రెడ్డి ఊర్లో ఉన్న మా భూమిని ఆక్రమించుకొని ఆన్లైన్ ఎక్కించుకున్నారని వాటిని రద్దుచేసి ఆ భూమిని సర్వే చేయించి మాకు ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీని సమర్పించారు.2) సిద్దవటం మండలం కడసానిపల్లి గ్రామానికి చెందిన మేకలయ్య వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీని సమర్పించారు.3) పీకే దిన్నే మండలం సీఎంఆర్ పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఇటీవల లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ జరిగిందని, లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ కు సంబంధించిన పెన్షన్ మంజూరు చేయించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ వెంకటపతి,జడ్పీ సీఈఓ ఓబులమ్మ, మెప్మా పీడీ కిరణ్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**అర్జీలు పరిష్కార తీరు పారదర్శకంగా, నాణ్యతతో ఉండాలి - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**
**పిజిఆర్ఎస్ లో 248 అర్జీలు అందాయి**



**ఏలూరు చీఫ్ బ్యూరో, అక్టోబర్,6:నంది పత్రిక** పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవచూపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత అంబరీష్, డీఆర్డీఏ పీడీ ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, సర్వే ఏడి అన్సారీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. పీజీఆర్ ఎస్ లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే పరిష్కార మార్గాలు చూపించి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని..** పెదపాడు మండలం చిన్న సత్యవోలు గ్రామానికి చెందిన సింగవరపు వెంకట అప్పారావు తన భూమి గ్రామ సర్వే.ఆర్.ఎస్. నెం. 453 ప్రక్కన ఉన్న భూమిని కొందరు చేపల చెరువు త్రవ్వుతున్నారని దీని వలన చుట్టుప్రక్కల ఉన్న తమ అపరాల పంటలకు నష్టవాటిల్లు తుందని కనుక అధికారులు పరిశీలించి తమకు నష్టపరిహారం అందించాలని కోరుతూ అర్జీ అందజేశారు. ఏలూరు పట్టణానికి చెందిన దొండపాటి విశాల్ ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్ లో బిటెక్ మొదటి సంవత్సరంలో జాయిన్ అయి బిటెక్ మొదటి సంవత్సరం పూర్తిచేశానని, తనకు అనారోగ్యం, కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం నేను గోపన్నపాలెం సిఆర్ కాలేజి నందు జాయిన్ అయినానని, గతంలో నేను చదివిన బిటెక్ ఇంజనీరింగ్ కాలేజిలో మొదటి సంవత్సరం పూర్తిచేసిన బిటెక్ సర్టిఫికేట్ ఇవ్వమని అడిగితే కాలేజి వారు రూ.75,000/- లు కడితేనే ఇస్తామని చెబుతున్నారని, కావున తమరు నాకు బిటెక్ చదివిన మొదటి సంవత్సరం సర్టిఫికేట్ ఇప్పించమని అర్జీ అందజేశారు. ముదినేపల్లి మండలం చిగురుకోట గ్రామానికి చెందిన గాజుల గోవర్ధన తనకు ఆధారమైన 0.05 సెంట్లు భూమిలో ఇల్లు నిర్మించుకొని దానిలో నివాసం ఉంటున్నానని, నిమ్మగడ్డ విజయక్రాంతి అనుకుమె మా ఇంటి నుంచి వెళ్లగొట్టారని, కావున అధికారులు వచ్చి సర్వేచేసి తన ఇల్లును తనకు ఇప్పించమని అర్జీ అందజేశారు. పోలవరం మండలం పాతపేటకు చెందిన కత్తవ వెంకటలక్ష్మి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. చాట్రాయి మండలం చీపురుగూడెంకు చెందిన ఘంటసాల వెంకటేశ్వరరావు తనకు పింఛన్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. టి.నర్సాపురం మండలం మక్కినవారిగూడెం కు చెందిన చక్రపు సాయమ్మ నా కుమారునికి తన ఇల్లు, స్థలం వ్రాసి ఇచ్చానని అప్పటి నుంచి తనను పట్టించుకోవడం లేదని, ఇచ్చిన ఇల్లును, స్థలంను తిరిగి తనకు ఇప్పించమని అర్జీ అందజేశారు. సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 200సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 248 దరఖాస్తులు అందాయి. దరఖాస్తు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలి.

**అధికారులు ప్రతిరోజు విధిగా కొంత సమయం కేటాయించి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలి.**

**జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**

భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 6 నంది పత్రిక సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో పాటు డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈరోజు వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలనుంచి 168 అర్జీలు అందాయి. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి పెట్టిందని, పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపించి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ఈరోజు పిజిఆర్ఎస్ కు అందిన ఫిర్యాదులలో ముఖ్యమైనవి కొన్ని ఈ విధంగా ఉన్నాయి. పాలకొల్లుకు చెందిన గుబ్బల సత్యనారాయణ తణుకు చందపర్రు గ్రామంలో ఉన్న 1.25 సెంట్లు భూమిలో చేపలు చెరువు సాగు చేస్తున్నానని, ఈ భూమి 50 సంవత్సరాలు నుండి నా స్వాధీనంలో ఉందని, క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్నానన్నారు. ఈమధ్య చేసిన రీసర్వేలో 1.19 సెంట్లు మాత్రమే చూపించారన్నారు. తిరిగి ఈ సర్వే చేయించి 1.25 సెంట్లు వన్ బి నందు నమోదు చేయాలని అర్జీని సమర్పించారు. పెనుగొండ మండలం, రామన్నపాలెం గ్రామానికి చెందిన పసుపులేటి దుర్గ అర్జీని సమర్పిస్తూ ఇటీవల నిర్వహించిన రిసర్వేలో తనకు ఉన్న 60 సెంట్లు భూమిని 54 సెంట్లుగా చూపించారని, 6 సెంట్లు భూమి పక్క వారి పొలంలో కలిసిందని, మండల తహసిల్దార్ ను కలిసిన సమస్య పరిష్కారం కాలేదని, దయచేసి తిరిగి రీ సర్వే చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరారు. దువ్వ గ్రామానికి చెందిన కుప్పాలా వెంకటరత్నం అర్జీని సమర్పిస్తూ తన వివాహ సమయంలో తన తండ్రి ఒక ఎకరం భూమిని పసుపు, కుంకుముగా ఇచ్చారని, అప్పటనుండి ఆ భూమి నా స్వాధీనంలోనే ఉందని, ఈమధ్య నా భూమిని ఆనుకొని ఉన్న దువ్వ ధానేశ్వరి అమ్మవారి దేవస్థానం వారు నా భూమిలో కొంత భాగం ఆక్రమించుకున్నారన్నారు. పలుమార్లు దేవస్థానం వారిని సంప్రదించగా సరిచేయలేదని, దానేశ్వరి దేవస్థానం వారు ఆక్రమించుకున్న భూమిని తిరిగి తనకు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఇరగవరం మండలం, రాపాక నివాసి వెంకట నరసమ్మ (83) అర్జీని సమర్థిస్తూ, తనకు నలుగురు సంతానమని అందరినీ ప్రయోజకులను చేసి వివాహాలు జరిపించానన్నారు. తన భర్త 2018లో చనిపోయారని తన కొడుకులు చూడనందున గత ఆరు సంవత్సరాల నుండి నా కుమార్తెల వద్ద ఉంటున్నానన్నారు. తన పేరును ఉన్న 25 సెంట్లు భూమిపై వచ్చే పంట కూడా నన్ను తిననివ్వడం లేదని అన్నారు. ఆ భూమి తాలూకు దస్తావేజులు నా కొడుకులు తీసుకు వెళ్లిపోయారని, ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతూ కుమార్తెలపై ఆధారపడి జీవిస్తున్ననన్నారు. దయచేసి తన పోషణకు, వైద్య ఖర్చులకు అవసరమయ్యే సొమ్మును తన కొడుకుల నుండి ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. పాలకోడేరు మండలం శ ృంగ వ ృక్షం గ్రామానికి చెందిన నార్న శ్రీనివాస్ జవ్వాది వారి వీధి నుంచి కొటికలపూడి వారి వీధి వరకు సందు ఆక్రమణలకు గురైందని సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని వినతిపత్రం సమర్పించారు. పెనుగొండ గ్రామానికి చెందిన పితాని సత్యవతి వితంతు పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. పాలకోడేరు మండలం విస్సా కోడేరుకు చెందిన వంగవరపు ఏసేబు తనకు కళ్ళు సరిగ్గా కనిపించడం లేదని, వికలాంగ ధ్రువీకరణ పత్రం ఉందని, తనకు వికలాంగు పింఛను మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవ ృద్ధుల సంక్షేమ ట్రిపునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ చేసిన : టీడీపీ రాష్ట్ర యువనేత భూమా భార్గవ్ రామ్ గారు

**కార్యకర్తలకు అండగా టీడీపీ, భూమా కుటుంబం**




శిరువెళ్ల :(నంది పత్రిక) సిరివెళ్ల మండల కేంద్రంలోని కొల్లి జోజి అను బాధితునికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన 66,880 రూపాయల చెక్కును టిడిపి రాష్ట్ర యువనేత భూమ భార్గవ్ రామ్ గారు సోమవారం పంపించేశారు. కొల్లి జోజీ అనారోగ్య కారణాల %చీ×ఙజ% ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్య సేవలు పొందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జోజి కుటుంబానికి వైద్య సేవల ఖర్చు బారంగా మారడం వల్ల ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ గారి ద ృష్టికి తీసుకువెళ్లినట్లు ఎస్సీ కాలనీ బూత్ కమిటీ ఇంచార్జ్ లు జి రాజు, %జూ%. కుమార్ తెలిపారు. ఈ సందరరేగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందించిన చెక్కును భూమా భార్గవ్ రామ్ గారు అందజేసి మానవతా హ ృదయం చాటుకున్నారని రాజు, కుమార్ తెలిపారు. గతంలో భూమా అఖిల ప్రియా గారు మంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ కాలనీలో మరో నాలుగు కుటుంబాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మరియు భూమా భార్గవ్ రామ్ గారు మరియు భూమ జగత్ విఖ్యాత్ రెడ్డి గారు ఆర్థిక సహాయం అందించి పేదల పట్ల ప్రజలు, భూమా కుటుంబానికి ఉన్న మానవత్వాన్ని చాటి చెప్పారని. అన్నారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి సహాయం నీది నుండి లబ్ధి పొందిన కుటుంబాలు ఎమ్మెల్యే గారికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.

## తరిగొపుల గ్రామంలో క్యాన్సర్ నివారణ టీకాలు..

**బచ్చు జానకిరాం పొండేషన్ ద్వారా**

**టీకా వేసిన డాక్టర్.బి, రవీంద్రబాబు, డాక్టర్.బి, సాయివాణి**



జూపాడుబంగ్లా అక్టోబర్ 6 (నంది పత్రిక)మండలం లోని తరిగోపుల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు సోమవారం క్యాన్సర్ నివారణ టీకాలు కర్నూలు ఓమెగా హాస్పటల్ ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు డాక్టర్.రవీంద్రబాబు ఆరు నెలల కిందట విద్యార్థులకు ఉచితంగా టీకాలు వేశారు. రెండో విడత డోసును సోమవారం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చిడాక్టర్" రవీంద్రబాబు సొంత ఊరైన తరిగోపుల గ్రామానికి వచ్చిఎంతో ఖరీదైన %న్రూఎ% క్యాన్సర్ నివారణ టీకాలు వేస్తున్నందుకు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసి బచ్చు జానకిరామ్ ఫౌండేషన్ కు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, నాగార్జున రెడ్డి, జయ నాగేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, మరియు కర్నూల్ కిడ్నీ , క్యాన్సర్ కేర్ గాయత్రి ఎస్టేట్ కర్నూల్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి



ప్యాపిలి, అక్టోబర్ 6. కొత్త ప్రభుత్వం ఏర్పడి 15 నెలల గడిచినా పెండింగ్ డి ఏ లు కానీ,పి ఆర్ సి కమిటీ కానీ నియమించక పోవడం దారుణమని,30% ఐఆర్ తక్షణమే ప్రకటించాలని,రోజు రోజు కి యాప్ ల భారం తో ఉపాధ్యాయులు బోధన చేయలేని పరిస్థితి వచ్చిందని ,యాప్ ల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారని, కానీ రోజుకో కొత్త ప్రోగ్రాం తీసుకుని వస్తూ యాప్ లో ఫోటోలు అప్లోడ్ చేయమని ఒత్తిడి చేస్తున్నారని దీనివల్ల బోధన కుంటుపడుతుందని, కావున యాప్ ల భారం తగ్గించాలని,దాదాపు 30 వేల కోట్ల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని,వీటన్నిటి పరిష్కారం కొరకు ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నా కు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరు కావాలని యూటీఎఫ్ సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్,మాజీ యూటీఎఫ్ ప్యాపిలి మండల అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి పిలుపునిచ్చారు.పాఠశాల అనంతరం హుస్సేనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అన్వర్ బాషా,గోపాల్,చార్లెస్, కంబగిరి రాముడు,దివాకర్,జయలక్ష్మి, రుక్సానా ఖాతున్, లక్ష్మీదేవి, రాగవేణి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## తగ్గించిన జిఎస్టి పై అవగాహన ప్రదర్శన మరియు షాపింగ్ ను ప్రారంభించిన జాయింట్ కలెక్టర్

**తగ్గిన జిఎస్టి ని సద్వినియోగం చేసుకొని ప్రజలు లబ్ధి పొందాలి**

**జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**



కర్నూలు, నంది పత్రిక......కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తగ్గించిన జిఎస్టిని ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య ప్రజలను కోరారు. సోమవారం ఉదయం బళ్ళారి చౌరస్తా దగ్గర ఎస్.ఏ.పీ క్యాంప్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ తగ్గింపు ప్రదర్శనను మరియు షాపింగ్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ అక్కడ ఏర్పాటు చేసిన కార్, ట్రాక్టర్ , మోటార్ సైకిల్ , స్కూటీ, ఔషధ స్టాల్ , బుక్ స్టాల్ , ఎలక్ట్రానిక్ గూడ్స్, టూత్ పేస్ట్ ,బ్రష్ ,షాంపు ఆయిల్ , మొదలగు స్టాల్స్ ను పరిశీలించి ఒక్కో స్టాల్ నందు ఎంత శాతం జీఎస్టీ తగ్గిన వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆ తర్వాత అక్కడ చేరిన వారితో మాట్లాడుతూ.... పెన్సిల్ , ఎరేజర్ , క్రేయాన్స్ , గ్లోబ్ , బుక్స్ , మ్యాప్స్ పై అంతకుమునుపు ఉన్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా తీసివేసి ఇప్పుడు ఏమీ లేకుండా చేశారని , కొన్ని మోడల్ కార్లపై 46,500 నుండి 1,29,000 వరకు జిఎస్టి భారం తగ్గిందని , ట్రాక్టర్లు పై 52,000 పైగా, వివిధ రకాల మోటార్ సైకిళ్లు , స్కూటర్ లపై 5,500 నుండి 12,300 రూపాయల వరకు జీఎస్టీ భారం తగ్గిందని , పాలు మొదలగు ఆహార పదార్థాలు మరియు వంట పాత్రలపై 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించారని , హెయిర్ ఆయిల్స్ , షాంపూ మొదలగు వాటిపై 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించారని , పళ్ళు శుభ్రం చేసుకునే టూత్ పేస్ట్ బ్రష్ లపై 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించారని , టీవీలు , ఫ్రిడ్జ్ , వాషింగ్ మిషన్ , ఏసీలపై 28 శాతం నుండి 18 శాతానికి తగ్గించారు. కావున ఈ తగ్గింపు జిఎస్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ప్రజలకు సూచించారు. జీఎస్టీ తగ్గింపు పై పూర్తి అవగాహన ప్రజలు కలిగి ఉండాలని ఈ ప్రదర్శన యొక్క ముఖ్య ఉద్దేశమని జీఎస్టీ తగ్గించని దుకాణదారులకు పై ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవ సమావేశానికి జాయింట్ కమిషనర్ కమర్షియల్ టాక్సెస్ నీరజ , జిల్లా సప్లై అధికారి రాజా రఘువీర్ , జిల్లా మేనేజర్ సివిల్ సప్లై వెంకట రాముడు ,ఎస్ఏపీ క్యాంపు డీఎస్పీ మహబూబ్ బాషా, అపోలో మెడికల్ సిబ్బంది ,ట్రాక్టర్ ,కార్ ,మోటార్ సైకిల్ షోరూం ప్రతినిధులు , బుక్ స్టాల్, వివిధ వ్యాపారస్తుల యాజమాన్యాలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్ర కనీస వేతనాల డైరెక్టర్ గా నియమితులైన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని కలసిన

**టిడిపి నాయకులుకొత్తపేట జక్రియ అండ్ బ్రదర్, ఉల్లి వెంకటసుబ్బయ్య బ్రదర్స్:**



శిరివెళ్ళ:-(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని బోయిలకుంట్ల గ్రామం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీసవేతనా ల డైరెక్టర్గా నియమితులైన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి నివాసంలో శిరివెళ్ళ టిడిపి నాయకులు కొత్తపేట జక్రియ బ్రదర్స్ అరిప్ మరియు, టిడిపి స్టేట్ వారియర్ ఉల్లి వెంకటసుబ్బయ్య, ఉల్లి ప్రసాద్- మద్దిలేటి కేసీ కెనాల్ 16వ లాక్ నీటి సంఘం అధ్యక్షులు చిలకల రాం పుల్లయ్య లు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలతో శాలువలతో సన్మానించిపూల బోకేను అందజేసి అభినందనలు , శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మరియు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు భార్గవ రామ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ శ్రీకాంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వంలో ఎంతో ప్రాధాన్యమున్న "కనీస వేతనాల శాఖ" డైరెక్టర్ పదవి లభించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, ఆయన నాయకత్వంలో ఆ శాఖ పేద మరియు కార్మిక వర్గాల సంక్షేమం కోసం మరిన్ని నూతన విధానాలు, సంస్కర ణలు చేపడుతుందని పేర్కొన్నారు. అలాగే ఆయన సేవలు రాష్ట్రంలోని కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో మార్గదర్శకంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైసిపి సీఈసీ సభ్యుడిగా మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన గోనిగండ్ల మండల నాయకులు



ఎమ్మిగనూరు, అక్టోబర్ 6,(నంది పత్రిక): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కె. చెన్నకేశవ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందరరేగా గోనెగండ్ల మండల పార్టీ అధ్యక్షులు కె.వి.క ృష? రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు రాజగోపాల్ రెడ్డి ఆయనను నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చెన్నకేశవ రెడ్డికి షాలువా కప్పి, పూలమాల వేసి శు భాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ,కె చెన్నకేశవ రెడ్డి ప్రజాసేవా తపన,వైయస్ఆర్ సిద్ధాంతాల పట్ల అంకితభావం పార్టీకి గర్వకారణమని పేర్కొన్నారు. కె. చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ,వైయస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసేవను మరింత ఉజ్వలంగా కొనసాగిస్తూ పార్టీ అభివ ృద్ధికి క ృషి చేస్తానన్నారు.

## భరత్ కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల ధర్నా




ఎమ్మిగనూరు అక్టోబర్6,(నంది పత్రిక) జిల్లాలో కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన రైతులకు ఒక ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం పంపిణీ చేసి,ఖరీఫ్ సీజన్ లో రైతులు తీసుకున్న బ్యాంక్ అప్పులను రద్దు చేయాలని కోరుతూ సోమవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమితి పిలుపు మేరకు సోమప్ప సర్కిల్ నుండి తాహశీల్దార్ కార్యాలయం రాస్తారోకో చేపట్టి అనంతరం తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా,వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్నమాట్లాడుతూ అధిక వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకి 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలి. అధికారులు పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి జాబితా తయారు చేసిన రైతులందరికీ న్యాయం చేయాలి. రబి సీజన్ కు 90% సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలి అని అన్నారు. ఫసల్ బీమా,వాతావరణ బీమా,పంట బీమా పూర్తిస్థాయిలో వర్తింపజేయాలి. జిల్లాలోని అన్ని మండలాలను అధిక వర్షాల వల్ల నష్టపోయిన మండలాలుగా గుర్తించాలి అని,రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను మాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

**గ్రామ సర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి**



శిరివెళ్ళ :-(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని మొత్కపల్లి గ్రామంలో స్థానిక పరిధిలో సోమవారం నాడు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమావేణుగోపాల్ రెడ్డి, వీఆర్వో మల్లేశ్వరప్ప, గ్రామ కార్యదర్శి రాజా, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శివరామిరెడ్డి, టిడిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, నంది రెడ్డి, మహేశ్వరుడు, పిడుదుల లూరథయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా అధికారులు నాయకులు గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి, ఇంటింటికీ వెళ్లి కొత్త రేషన్ కార్డులను ప్రజలకు అందజేశారు. ఈ సందరరేగా గ్రామ సర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రేషన్ కార్డులను డిజిటల్ రూపంలో అందించడం గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. ఈ డిజిటల్ కార్డుల ద్వారా ప్రతి కుటుంబం తన హక్కులను సులభంగా పొందగలదు. కార్డు వివరాలు ఆన్‌లైన్‌లో ఎప్పుడైనా చూడవచ్చు, మార్పులు చేయవచ్చు. ఇకపై ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒక క్లిక్‌తోనే అన్ని సమాచారం అందుబాటులోకి వస్తుంది. గ్రామ ప్రజలందరూ ఈ డిజిటల్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

## భీమవరంలో 10వ తేదీన పింఛన్ అదాలత్ నిర్వహణ.

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**




భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 6నంది పత్రిక జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పిజిఆర్ఎస్ సమావేశం అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ అక్టోబర్ 10వ తేది ఉదయం 10.00 గంటలకు భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ కె ఆడిటోరియంలో ఏపీ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ ఆధ్వర్యంలో పింఛన్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం సర్వీసులో ఉన్నవారు, రిటైర్డ్ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. జిల్లా అధికారులు తమ పరిధిలోని ఉప కార్యాలయాలకు సమాచారం అందించి వారికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి పెన్షన్ అదాలత్ కు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీరెకాలికంగా అపరిష్క ృతంగా ఉన్న పింఛను మంజూరు, జిపిఎఫ్, మిస్సింగ్ క్రెడిట్ సంబంధించి అన్ని సమస్యలను ఈ పింఛన్ అదాలత్‌లో పరిష్కరించు కోవచ్చు అన్నారు. దీనిలో భాగంగా సందరరేగా ఈ నెల 9వ తేదీన పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందరూ హాజరు కావాలని ఆయన ఆదేశించారు..

# అక్టోబర్ 16 వ తేదీన జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేయాలి - రాష్ట మంత్రులు





కర్నూలు, నంది పత్రిక......అక్టోబర్ 16 వ తేదీన జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేయాలని మంత్రులు అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ పేర్కొన్నారు.సోమవారం నగరం లోని స్టేట్ గెస్ట్ హౌస్ లో జిల్లాలో ప్రధాన మంత్రి పర్యటనపై మంత్రులు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, అధికారులు తదితరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 3 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నామని, జీఎస్టీ సంస్కరణలు, జిల్లా అభివృద్ధి గురించి సమావేశంలో వివరిస్తారన్నారు.. ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారని మంత్రి తెలిపారు..కార్యక్రమం విజయవంతం అయ్యేలా అధికారులకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రధాని పర్యటన విజయవంతం అయ్యేలా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. వేదిక, బస్సుల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు తగిన సూచనలు చేశారు.రాష్ట రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సభ నిర్వహణకు వీలుగా రోడ్ల కనెక్టివిటీ పెంచే విధంగా చూడాలని ఎస్ ఈ లను ఆదేశించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ బహిరంగ సభ నిర్వహణ లో ఎలాంటి లోపాలు ఉండకూడదని, గత అనుభవాలను ద ృష్టిలో ఉంచుకుని, సభను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారంతో ఉమ్మడి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేస్తామని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ, ఆదోని ఎమ్మెల్యే డా.పార్థ సారధి తదితరులు సభ విజయవంతం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు..బస్సుల పార్కింగ్ కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పాణ్యం, ఆళ్లగడ్డ ఎమ్మెల్యేలు సూచించారు.కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ .సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రధాని పర్యటన ఏర్పాట్ల గురించి మంత్రులకు వివరించారు. అనంతరం సభ నిర్వహణ ప్రదేశాలను గూగుల్ మ్యాప్ ద్వారా పరిశీలించారు.. గుట్టపాడు, రాగమయూరి, నన్నూరు టోల్ ప్లాజ్ వద్ద సభ నిర్వహణ కు గల వీలును పరిశీలించారు.అనంతరం గుట్టపాడు, రాగమయూరి, నన్నూరు టోల్ ప్లాజ్ వద్ద సభ నిర్వహణ ప్రదేశాల వద్దకు వెళ్ళి, మంత్రులు, అధికారులు పరిశీలించారు.ఈ సందరరేగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విలేకరులలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కర్నూలు జిల్లాలో ఈ నెల 16వ తేదీన పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించామన్నారు... దేశ వ్యాప్తంగా జీఎస్టీ లో అనేక కొత్త రిఫార్మ్స్ (సంస్కరణలు) తీసుకొని వచ్చి, పేదవారికి దాదాపుగా 2 లక్షల కోట్ల రూపాయల భారాన్ని తగ్గించడం జరిగిందన్నారు.. నిత్యావసర వస్తువుల ధరలన్నీ తగ్గాయన్నారు... సామాన్యుడు వాడే వస్తువుల ధరల నుండి మధ్య తరగతి వారు వాడే ఫ్రిడ్జ్, ఏసీ ల మీద కూడా ధరలు తగ్గించడం జరిగిందన్నారు... సామాన్యుడి మీద భారం తగ్గించాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకొని రావడం జరిగిందన్నారు .. జీఎస్టీ ధరల తగ్గింపు ద్వారా దేశంలోని, రాష్ట్రంలోని ప్రతి ఒక కుటుంబానికి లాభం చేకూరుతుందన్నారు.. ఈ విషయాన్ని ప్రజలకు వివరించేందుకు దాదాపుగా 3 లక్షల మంది ప్రజలతో కర్నూలు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రావడం సంతోషంగా ఉందని మంత్రి వివరించారు...సభ నిర్వహణ ప్రదేశాన్ని ఫైనలైజ్ చేసి, ఏర్పాట్లు మొదలు పెడతామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్ఎల్సీలు బిటి నాయుడు, బీద రవిచంద్ర, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, ఆదోని ఎమ్మెల్యే పార్ధసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కేడిసిసి బ్యాంక్ చైర్మన్ విషు? వర్ధన్ రెడ్డి, డి సి ఎం ఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి, టీడీపీ పార్టీ మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ పార్టీ ఆలూరు ఇంచార్జి జ్యోతి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు,బిజెపి, జనసేన కో ఆర్డినేటర్ లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..





## ఎగువ అహోబిలంలో మహా పూర్ణాహుతితో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు...





ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 6 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలం ఎగువ అహోబిలం క్షేత్రంలో ఈనెల 2 నుండి ప్రారంభమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పవిత్రోత్సవ కార్యక్రమాలు సోమవారం మహా పూరా?హుతి కార్యక్రమంతో వైభవంగా ముగిసాయి. ఎగువ అహోబిలం ఉత్సవమూర్తి మీ జ్వాల నరసింహస్వామి, శ్రీ చెంచులక్ష్మి , శ్రీదేవి భూదేవి అమ్మవార్ల విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు. స్వామివారిని పట్టు పవిత్ర మాలలతో అలంకరించి హోమం, పూరా?హుతి కార్యక్రమాలను నిర్వహించారు. అహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి స్వీయ పర్యవేక్షణలో ఈ ఏడాది పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా ముగిసినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి తెలిపారు. చెన్నై, కాంచీపురం తదితర ప్రాంతాల నుండి వచ్చిన వేద పండితులు వేద గోష్ఠి కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని వివరించారు.



## టమోటా రైతులకు అండగా ఉంటాం

### రైతులు ఆందోళన చెందొద్దని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, చీఫ్ బ్యూరో అక్టోబర్ 6 నంది పత్రిక: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టమోటా ధరలపై రైతులకు భరోసా ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తినపుడు, రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఆదివారం రాప్తాడు మార్కెట్‌లో టమోటా ధరలు గరిష్టం రూ.18, కనిష్టం రూ.9, మోడల్ ధర రూ.12గా ఉన్నాయి. 30%--%40 మెట్రిక్ టన్నుల సరుకు పత్తికొండ మార్కెట్‌కు వస్తుందని, దసరా సెలవుల కారణంగా 10 టన్నులు అదనంగా చేరినట్లు, రోడ్లపై 2వ గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం స ృష్టించబడినట్లు మంత్రి వివరించారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామని, ఈ రోజు పత్తికొండ మార్కెట్ నుంచి 10 మెట్రిక్ టన్నులు చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కు, 15 మెట్రిక్ టన్నులు రైతు బజార్లకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ, కరా?టక, మహారాష్ట్రకు సరుకు వర్షాల కారణంగా తగ్గిన నేపథ్యంలో, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల టమాటా అమ్మకాలు మందగించాయని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ప్రస్తుతం టమాటాలకు ట్రెండింగ్ ధర బట్టి రైతులకు మంచి ధర లభిస్తోంది. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

## స్మార్ట్ కార్డులు పంపిణీ



జూపాడుబంగ్లా అక్టోబర్ 6: (నంది పత్రిక) మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నంద్యాలటిడిపి అధికార ప్రతినిధి సి.గిరీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందరరేగా సి. గిరీశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా రేషన్ సరుకులు పొందడానికి వీలుకల్పిస్తుందిన్నారు. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజనమ్మ, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, నాగార్జున రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ విజయలక్ష్మి, లబ్ధిదారులుపాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకం.

**తల్లి,తండ్రి, దైవం అన్ని గురువేనని, గురుతర బాధ్యతగా స్వీకరించి నవసమాజం నిర్మాణంకు కృషిచెయ్యాలి.**

**విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి భావిభారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి.**

**నేను గిరిజన వసతి గృహంలో చదువు కున్నవాడినే.**

**విద్యార్థులకు పాఠాలు చెప్పిన - జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ ...**



ఏలూరు/ బుట్టాయిగూడెం,చీఫ్ బ్యూరో అక్టోబరు 06:నంది పత్రిక బుట్టాయిగూడెం మండలం లంకపాకల/ కోయిదా: గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమీషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించి, కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు, విద్యార్థి దశ గోల్డెన్ రోజులని ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు. నేను కూడా గిరిజన వసతి గ ృహాల్లో చదువు కున్నానని, మాకు అప్పుడు అన్ని సౌకర్యాలు లేవని అన్నారు. కల్పిస్తున్న సౌకర్యాలు, బోధన, పరిశుభ్రత, టాయిలెట్లను పరిశీలించారు. విద్యార్థులకు ఈరోజు వండిన ఆహార పదార్థాలను స్వయంగా రుచిచూచి ఎస్సీ కమిషన్ సభ్యులు సంత ృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందరరేగా జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల గ ృహాల్లో ఉండే విద్యార్థులకు ఇంటిని మరిపించేలా సకల సౌకర్యాలు కల్పించి సరస్వతి దేవాలయాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఆశ్రమ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు మంచి ఆరోగ్యం, చదువు పట్ల ఏకాగ్రత కలుగుతుందన్నారు. వైరల్ జ్వరాలు, అంటు రోగాలు వ్యాపించే ప్రస్తుత సీజన్ లో దోమలు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని, వసతి గ ృహాలు ఆవరణ, పరిసరాలలో ఫాగ్గింగు క్రమం తప్పకుండా చేయించాలని అన్నారు. విద్యార్థులు నిద్రించే ప్రదేశాలలో, కిటికీలకు, దోమతెరలు ఏర్పాటు చెయ్యాలని అన్నారు. వంటచేసే ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థులకు వేడి పదార్థాలను పెట్టాలని వారి ఆరోగ్యాన్ని కంటికి రెప్పలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యత గల పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధన చెయ్యాలని, అవసరం అయితే పది సార్లు చెప్పినా అర్థకాకపోతే పదకొండవ సారి చెప్పి పూర్తిగా చదువుపై పట్టు సాధించేలా ఉతీర?తా శాతం పెంచాలన్నారు. విద్యార్థులకు మినరల్ వాటరు సమ ృద్ధిగా అందించాలని, విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలన్నారు. క్రమం తప్పకుండా విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైతే మందులు ఇవ్వాలని అన్నారు. మరుగుదొడ్లు, స్థానాలు గదులు పూర్తి పరిశుభ్రతతో ఉండాలని, మరమ్మత్తులకు గురైతే వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. వంటగదిలో ఆహార పదార్థాలు తయారీ చేసేటప్పుడు, విద్యార్థులకు ఆహారం పెట్టేదప్పుడు సిబ్బందికి తప్పనిసరిగ్గా చేతికి గ్లోజులు వేసుకోవాలని అన్నారు. విద్యార్థులకు మంచి, చెడులుపై క్లాస్ తీసుకోవాలని, చదువుతో పాటు ఆటలు, పాటలు, సంగీతం, క్రీడలుపై కూడా విద్యార్థులకు నేర్పాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ఇంచార్చి ఆర్డీవో, యస్సి కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, జిల్లా ఆర్డబ్ల్యూయస్ అధికారి జి.త్రినాధబాబు, విద్యుత్ శాఖ ఇఇ ఫీర్ అహ్మద్ ఖాన్, గ ృహనిర్మాణ శాఖ ఇఇ కె.వి.వి.యస్.ప్రసాదు, డిప్యూటీ వైద్యఆరోగ్య శాఖ అధికారి డా. సురేష్, మండల వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్.రాంబాబు, ఉపాధ్యాయులు, ఐటిడిఏ ఉద్యోగులు, ఎస్టీ సంఘాలు ప్రతినిధులు, నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు డ్రైనేజీ పనులు ప్రారంభం

### డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా కు కృతజ్ఞతలు తెలిపిన దళిత ప్రజలు.



బేతంచెర్ల అక్టోబర్ 6 ( నందిపత్రిక ). బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ యందు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయండి మహాప్రభో... అనే వార్త గత నెల క్రితం నందిపత్రిక దినపత్రికలో ప్రచురించగా, అందుకు సంబంధిత జిల్లా అధికారులు స్పందించారు. నంద్యాల టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి లొడ్డ శేఖర్, లొడ్డ రామమద్దయ్య మరియు కాంట్రాక్టర్ గజ్జల గోపాల్ డ్రైనేజీ కాలువల పునర్నిర్మాణం కొరకు సోమవారం పూజలు నిర్వహించారు. సంబంధిత డ్రైనేజీ కాలువల పనులను పంచాయతి రాజ్ ఏ ఈ మహేష్ పరిశీలించి పనులు ప్రారంభించారు. అనంతరం టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి లొడ్డ శేఖర్ మాట్లాడుతూ,గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు గత ఐదు సంవత్సరాలుగా,మురుకి కూపంలో జీవించారని, కూటమి ప్రభుత్వం కాలనీ ప్రజల సమస్యను గుర్తించి, డ్రైనేజీ పునర్నిర్మానం పనులను చేపట్టామన్నారు. డ్రైనేజీ పునర్నిర్మాణ పనులు చేపట్టినందుకు,డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ కు,దళిత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ వెంకటశివనాగయ్య, టిడిపి నాయకులు శివ నారాయణ, నల్లాడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘర్షణలో ఇరువురికి గాయాలు





**-ఆలయం వద్ద పూజల విషయంలో ఘర్షణ**
**-బోరెడ్డి రమణారెడ్డిపై బడిషతో దాడి చేసిన కమ్మరి శ్రీనివాస ఆచారి**
**శీనివాస ఆదారికి దేహశుద్ధి చేసిన గ్రామస్థులు**

**కొత్తపల్లి – నంది పత్రిక :** తన ఇంటి ముందు ఉన్న పురాతన ఆలయంలోనే ముందు పూజలు, కొబ్బరికాయ కొట్టాలన్న విషయంలో జరిగిన ఘర్షణలో ఇరువురికి గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల మేరకు మండలంలోని జీ. వీరాపురం గ్రామ ప్రజలు ప్రతి సంవత్సరం వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని నల్లమల అటవీప్రాంతంలోని వరదరాజస్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. అయితే అందులో భాగంగానే వరదరాజస్వామి వద్దకు వెల్లే సమయంలో గ్రామంలోని ఆలయాల్లో ముందుగా పూజలుచేసి, టెంకాయలు కొట్టడం అనవాయితే, ఆ క్రమంలో గ్రామ పెద్ద అయిన బోరెడ్డి రమణారెడ్డి ఆడ వారితో, మేళ తాలలతో కలిసి రామాలయంలో పూజ చేసి కాయ కొట్టె సమయంలో పక్కనే ఉన్న కమ్మరి శ్రీనివాస ఆచారి తన ఇంటివద్ద ఉన్న బ్రహ్మం గారి ఆలయం పురాతనమైనదని అక్కడే మొదట పూజలు చేయాలని వారితో ఘర్షణ పడ్డారు. ఘర్షణలో శ్రీనివాస ఆచారి, రమణారెడ్డిపై చెక్కపనిచేసే బడిషతో తలపై బలంగా కొట్టాడు. దీంతో తలపై లోతైన గాయం అయింది. రమణారెడ్డి అపస్మారక స్థితిలోకి వెల్లాడు. దీంతో అక్కడున్న మరికొంత మంది గ్రామస్థులు శ్రీనివాస ఆచారికి దేహశుద్ధి చేసి వదిలేశారు. ఇందులో శ్రీనివాస ఆచారి కూడా కుడి కన్నుపై రక్త గాయం కాగా, మెడవద్ద, వీపుపై, నడుముపై కందిన గాయాలు అయ్యాయయి. గ్రామస్తులు 108 కి ఫోన్ చేయగా సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ముందుగా తీవ్రంగా గాయపడ్డ రమణారెడ్డిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడ ప్రథమ చికిత్స అందించి అక్కడినుంచి మేరుగైన వైద్యం కోసం కర్నూలుకి తరలించారు. మరి కొద్ది సేపటికి శ్రీనివాస ఆచారిని కూడా అంబులెన్సులో తరలించి ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందించారు. గ్రామస్థులు అందరు రమణారెడ్డి భార్య బోరెడ్డి చిన్నక్కతో కలిసి పిర్యాదు చేసినట్లు తెలుస్తుంది..





## భద్రతా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు – సీఐ హెచ్చరిక



**పోరుమామిళ్ల, అక్టోబర్ 6 (నంది పత్రిక):** దీపావళి సీజన్ నేపథ్యంలో పోరుమామిళ్ల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండా రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని టపాసుల అమ్మక కేంద్రాలు, గోదాములను పరిశీలించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, పటాకుల వ్యాపారులు మరియు గోదాముల యజమానులు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. అన్ని పటాకుల షాపులు లైసెన్స్ పొందిన ప్రదేశాలలోనే ఏర్పాటు చేయాలని, గోదాములు జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఉండకూడదని హెచ్చరించారు. షాపుల వద్ద ఫైర్ ఎక్స్టింగ్విషర్‌లు, ఇసుక బకెట్లు, నీటి బారెల్లు వంటి అగ్ని నియంత్రణ పరికరాలు తప్పనిసరిగా ఉంచాలని, విద్యుత్ వైరింగ్ పూర్తిగా సురక్షితంగా ఉండేలా చూడాలని సూచించారు.అలాగే షాపుల వద్ద ధూమపానం, మంటలు వెలిగించడం, మొబైల్ ఫోన్ వినియోగం పూర్తిగా నిషేధమని, హెచ్చరిక బోర్డులు మరియు బ్యానర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోదాములు మరియు షాపుల మధ్య తగిన సురక్షిత దూరం ఉండాలని, ఫైర్ సర్వీస్, పోలీస్, రెవెన్యూ శాఖల అనుమతి లేకుండా పటాకుల నిల్వ లేదా విక్రయం చేయరాదని తెలిపారు. చిన్న పిల్లల చేత పటాకుల నిర్వహణ జరగకుండా యజమానులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సి ఐ డి. శ్రీనివాసులు, ఎస్ ఐ ఆ వి. కొండారెడ్డి హెచ్చరించారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన టిడిపి ఎస్ టి సెల్ రాష్ట్ర కార్యదర్శి.

**బేతంచెర్ల అక్టోబర్ 6 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణం నందన్న కోటపేట కాలనీని వాసితులకు సోమవారం నాడు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మేకల నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రూబెన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్ డిజిటల్ అసిస్టెంట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ మండలంలో దారుణ హత్య

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 6 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం ఆర్ కృషా?పురం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో మేడపై నిద్రిస్తున్న ఓలమ్మ (40) అనే మహిళను భర్త శేషగిరిరావు ఇటుకలతో తలపై కొట్టి, మేడ పైనుంచి తోసి హత్య చేసినట్లు ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. భారీ అక్రమ సంబంధం కలిగి ఉందన్న అనుమానంతో ఈ హత్యకు పాల్పడినట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# గండికోట ముంపు నిర్వాసితులకు న్యాయబద్ధమైన పరిహారం, పునరావాసం

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### సమస్యలన్నింటికీ పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే

**కడప, చీఫ్ బ్యూరో అక్టోబర్ 6 : నంది పత్రిక** గండికోట జలాశయ నిర్వాసిత గ్రామస్తులకు పునరావాసం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, న్యాయబద్ధమైన పరిహారం అందించేందుకు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు గండికోట జలాశయం ముంపు గ్రామస్తులకు పునరావసం, పరిహారం, మౌలిక సదుపాయాలు కల్పించే అంశమై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జేసీ అదితి సింగ్, ఆర్డీవో సాయిశ్రీ, ఎస్డీసిలు శాంతమ్మ, నీలమయ్య లతో కలిసి గ్రామస్తులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గండికోట రిజర్వాయర్ లో పూర్తిస్థాయిలో నీటిని నిల్వచేసి జిల్లాను సస్యశ్యామలం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అన్ని రకాల నీటి అవసరాలను తీర్చే దిశగా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా నీటి నిల్వ సామర్థ్యం పెంపుదల విషయంలో మరికొన్ని గ్రామాలు ముంపునకు గురి కావడంతో.. ఆయా గ్రామస్థులకు కూడా పరిహారం, పునరావాసం కల్పించడంలో భాగంగా వివిధ దశల్లో పరిహారం, పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి నివాస గృహాలను లబ్ధిదారులకు వారి పేరుతో ద్రువీకరణ, రిజిస్ట్రేషన్ చేయించి అందించేందుకు తక్షణమే చర్యలు చేపడుతామన్నారు.గండికోట నిర్వాసిత గ్రామస్తులకు పునరావాసం, పరిహారం కల్పన విషయంలో.. 2019, 2023 వరకు కూడా చాలా వరకు పరిహారం అందించడం జరిగిందని, కొండాపురం నమండలంలోని ఇంకా 3 గ్రామాలకు పరిహారం అందాల్సి ఉందన్నారు. మొత్తం 22 గ్రామాల వరకు ముంపునకు కూరయ్యాయని, వారందరికీ పరిహారం, పునరావాసం కూడా కల్పించడం జరిగిందన్నారు. మొత్తం 26 పునరావాస గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పునరావాసం కల్పించడంలో కొన్ని అంశాలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకారం అందాల్సిన పరిహారం నిధులు, పునరావాస కల్పనలో భాగంగా పునరావాస గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడంలో పూర్తి స్థాయిలో పనులను చేపట్టాల్సి ఉందన్నారు. అంతే కాకుండా సామాజిక, ఆర్థిక సర్వే విషయంలో కూడా పూర్తిస్థాయిలో వివరాలు అందాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గండికోట పునరావాస గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సరిస్తోందన్నారు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. అంతేకాకుండా గండికోట రిజర్వాయర్ కోసం భూములు, ఇళ్లను కోల్పోయిన నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లపుడు వెన్నంటే ఉంటుందన్నారు. పునరావాస కాలనీల్లో అన్నిరకాల మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో విస్తృతమైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందేలా ప్రాజెక్టులు రానున్నాయన్నారు. అనంతరం ముంపు గ్రామాలకు సంబంధించిన సమస్యలపై ఆయా గ్రామస్తుల నుండి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు అర్జీలను స్వీకరించారు. ఎర్రగుంట్ల మండలం హనుమనగుత్తి పునరావాస గ్రామంలో స్మశానవాటిక లేక నానా అవస్థలు పడుతున్నామని పలువురు తెలిపారు. కొండాపురం మండలంలో పాఠశాల, జూనియర్ కళాశాలకు స్థలం, భవనాల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్.. జిల్లా కలెక్టర్ ను కోరారు. అలాగే.. దత్తాపురం పునరావాస గ్రామంలో చాలా స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని.. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని, ఆలయాలను పునర్మించాలని, కొంతమందికి పరిహారం పంపిణీ కూడా పెండింగ్ లో ఉందన్నారు. ఈ సందరరేగా పేస్-1, పేస్.2, పేస్ -3, పేస్ -4 కింద పునరావాసం కల్పించిన గ్రామాల్లో పెండింగ్ లోవున్న ప్యాకేజీ సమస్యను పరిష్కరించాలని పలువురు నిర్వాసిత గ్రామస్థులు వివిధ రకాల సమ,స్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఆర్ అండ్ బి, పీఆర్, హౌసింగ్ సంబందిత శాఖల అధికారులు, నిర్వాసిత గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### – ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘం డిమాండ్



**పోరుమామిళ్ల, అక్టోబర్ 6 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘాన్ని మరియు ఆ సంఘ సభ్యులైన చెక్క భజన గురువులు కందుల రవి కుమార్, గుడిమే సుదర్శన్, తలారి నరసింహులుపై సోషియల్ మీడియాలో అనుచిత పదజాలంతో దురాసేలాడిన బ్రహ్మంగారి మఠంకు చెందిన చిన్నపాటి కోలాటం గురువు చందుపై తగు చర్యలు తీసుకోవాలని పొరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు పిర్యాదు చేశారు. చందు అనే కోలాటం గురువు తమ వ్యక్తిగత మరియు తమ సంఘం యొక్క ప్రతిష‘ను దిగజార్చే విధంగా ఫేక్ సంస్థ అని సోషియల్ మీడియాలో పోస్ట్ చేశారని అతనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘ%శీ% అధ్యక్షులు కందుల రవి కుమార్, ఉపాధ్యక్షులు గుడిమె సుదర్శన్, తలారి నరసింహులు తెలిపారు. కావున పై అధికారులు తగు ప్రభుత్వపరంగాచర్యలు తీసుకొని మాకు న్యాయం చేయవలసిందిగా తెలియపరుస్తున్నాము. రాబోయే కాలంలో మాకు ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని విధాల అతనిపై కఠినమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేకూర్చే లాగా చేస్తారని మీకు విన్నవించుకుంటున్నాము.



## డిమాండ్ల సాధనకై రాష్ట్రస్థాయి ధర్నా..ఫ్యాప్టో




**బనగానపల్లె అక్టోబర్ 6నందిపత్రిక** ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థికపరమైన డిమాండ్ల సాధనకై 7న జరగబోయే ఫ్యాప్టో రాష్ట్ర ధర్నాకు ఉపాధ్యాయులు తరలిరావాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు బి.మాధవ స్వామి పిలుపునిచ్చారు.సోమవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడారు. గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థికపరమైన అంశాలను తుంగలో తొక్కి నష్టం చేకూర్చిందని ఈ ప్రభుత్వమైనా ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేస్తుందని ఆశించామని ప్రభుత్వం ఏర్పడి 15 నెలల అయినప్పటికీ నాలుగు డి ఏ లు పెండింగ్లో ఉన్నాయి. పి ఆర్ సి కమిషన్ లేదు, పిఆర్సి అరియర్స్ ఇంతవరకు జమగాలేదు. సిపిఎస్ ఉద్యోగుల 90% అమౌంట్ క్రెడిట్ కాలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం 2003 డి ఎస్ సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయడం తదితర అంశాల సాధనకై రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపుమేరకు 7న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు . అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండ్ల సింగవరం నందు పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ రసూల్ భాష,ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి లింగమయ్య రాష్ట్ర కౌన్సిలర్, గోవింద నాయక్, మహమ్మద్ షఫీ, తిమ్మయ్య, వెంకటసుబ్బయ్య, శ్రీలత, లత తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన పీపీ లింగమయ్య




**శిరివెళ్ల :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని యాదవ మరియు బిసి కాలనీలలో రేసన్ లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను టిడిపి సీనియర్ నేత బీసీ జిల్లా నాయకుడు పసుల పెద్ద లింగమయ్య సోమవారం పంపిణీ చేశారు.జనసేన పార్టీ శిరివెళ్ళ మండల కన్వీనర్ పసుల నరేంద్ర పంపిణి చేశారు.నూతన టెక్నాలజీ దిగ్గజం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నార చంద్ర బాబు నాయుడు మరియు నార లోకేష్ బాబు గారు రేసన్ కార్డుల స్థానంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం గల స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టారని పీపీ లింగమయ్య తెలిపారు.బడుగు బలహీనర్గాలకు ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు వర్తించేందుకు ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. ఇప్పుడు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ద్వారా మరింత పారదర్శకతతో, వేగవంతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల దాకా చేరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజిస్, పౌర సరఫరాల డీలర్ మహమ్మద్ రఫీ , లబ్దిదారులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగు బంగారమై అలరారుతున్న ఆధ్యాత్మిక వైభవం

## కోరిన కోర్కెలు తీర్చుతున్న అహోబిల నవ నారసింహ పుణ్యక్షేత్రం.

**సిరివెళ్ల (నంది పత్రిక)** దట్టమైన నల్లమల అడవిలో కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారమై అలరారుతున్న ఆధ్యాత్మిక అమృతవాహినినిలా విరాజిల్లుతున్న ప్రముఖ పుణ్య క్షేత్రం అహోబిల నవ నారసింహ క్షేత్రాలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామం నందు వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి అవతార విశేషాలు:-శ్రీ మహావిష?వు వైకుంఠ ద్వార పాలకులు జయ విజయులు శ్రీమహావిష?వు దర్శనార్థం వెళ్లిన సనక సనందాదమునులను జయ విజయులు అడ్డగించిరి,కోపముతో మునులు జయ విజయ లను శపించిరి, శాప విమోచనార్థం మహావిష?వును వేడుకోగా మూడు యుగములు నాతో శత్రువుగా ఉండి నా దరికి చేరుదురా లేక ఏడు జన్మల వరకు నాకు దూరంగా ఉందురా కోరుకోమనగా? శత్రువులు గానే ఉండి త్వరగా మీ దరికి చేరుదమని వేడుకొనిరి, ఆ విధముగా క ృతయుగము నందు హిరణ్యాక్ష ,హిరణ్యకశిపులుగా జన్మించిరి, కొద్దికాలమునకు హిరణ్యక్షుని బాధలు నుండి కాపాడమని మహావిష?వును దేవతలు వేడుకోగా మహావిష?వు వరాహరూపముతో హిరణ్యక్షుని వధించెను, తన సహోదరుని సంహరించినాడని కోపంతో హిరణ్యకశిపుడు గొప్ప తపస్సు చేసి బ్రహ్మ దేవునితో వరము పొందెను. వర గర్వం చేత హిరణ్యకశిపుడు ముల్లోకములందు హరినామ సంకీర్తన చేయు వారిసందరినీ హింసించెను, ఈ విషయమై దేవతలందరూ మహావిష?వును వేడుకోగా వారికి అభయమిచ్చి మహావిష?వు భూలోకమునకు వచ్చి అహోబిల క్షేత్రమునకు 30 కిలోమీటర్ల దూరంలో ప్రస్తుత జ్యోతి క్షేత్రం నందు "జ్యోతి" రూపముగా వెలుగుచుండెను, భూలోకము నందు హిరణ్యకశిపుడు శ్రీశైలం పూజా మందిరముగాను అహోబిలం సభ మంటపముగాను ఏర్పాటు చేసుకొని పరిపాలన చేసుకొనుచుండెను ,కొద్దికాలమునకు హిరణ్యకశిపునకు ప్రహ్లాదుడు జన్మించడం జన్మించినప్పటి నుండి హరినామ స్మరణ చేయుటచే హరి అంటే గిట్టని హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని ఎన్నో బాధలు పెట్టడం ఎన్ని బాధలు పెట్టినను ప్రహ్లాదునకు ఏమీ కాకపోవడం దీనికి కారణమేమని ప్రహ్లాదుడిని ప్రశ్నించగా ఆ శ్రీ హరే నన్ను రక్షించుచున్నాడని పలుకగా ఎక్కడున్నాడు నీ హరి వైకుంఠం వదిలి ఎక్కడ దాక్కున్నాడు తెలియట్లేదు నా కడుపున పుట్టినందుకు ధన్యుడవైనావు హరి ఎక్కడున్నాడో చూపించు అని ప్రహ్లాదుని ప్రశ్నించగా!జ్యోతి క్షేత్రం నందు ఉన్న మహావిష?వుకు సందేహం వచ్చెను భక్తుడైనటువంటి ప్రహ్లాదుడు నన్ను ఎక్కడ చూపిస్తాడో చూపించిన చోట లేకపోతే భక్తునికి విలువ ఉండదు భగవంతుడైనటువంటి మహావిష?వుకు విలువ ఉండదని అహోబిలం చుట్టూ గాలి ఉన్న ప్రతి చోట అణువణువున శ్రీమహావిష?వు వెలసి ఉండెను అందువలననే భక్తుడైనటువంటి ప్రహ్లాదునికి మాత్రమే మహావిష?వు కనిపించుచుండెను తక్షణమే ప్రహ్లాదుడు ఆ హరి విశ్వమంతా వ్యాపించి ఉన్నారు ఆయన లేని చోటు లేదు అని సమాధానమిచ్చెను (ఈ చర్చ అంతయు అహోబిల క్షేత్రంనకు 5 కిలోమీటర్ల దూరంలో గల ఉగ్రస్తంభం అను ప్రదేశం నందు సభా మంటపములో జరిగినది) అటులనైతే ఈ సభా మంటపము నందు స్తంభమునందు కూడ కలడా నీ హరి అని హిరణ్యకశిపుడు ప్రశ్నించగా ? ఉన్నారని సమాధానమిచ్చెను తక్షణమే సభ మంటపంనందులే స్తంభమును హిరణ్యకశిపుడు గద కొట్టగా శ్రీమహావిష?వు నరుడు సింహము రెండూ కలిపి నరసింహుడై రాత్రి గాక పగలుగాక సాయంకాలం వేళ భూమిపై గాక ఆకాశంలో గాక కోటకు గడప పైన తన తొడల పైన పరుండ పెట్టుకుని ఆయుధములు గాక చేతి గోర్లతోటి (శ్రీ నరసింహస్వామి తొడలపైకి తీసుకోక ముందు వరకు చావు లేదనే భ్రమలో ఉన్న హిరణ్యకసపుడు తొడల పైకి తీసుకున్న తక్షణమే హిరణ్యకశివునికి చావు తప్పదని తన మనసుకు అగుపించిన తక్షణమే హిరణ్యకశపుని ప్రేవులు హరినామ స్మరణ చేయును) తక్షణమే శ్రీనారసింహస్వామి హరినామ స్మరణ చేసినా మాత్రము చేతనే ప్రీతిగా హిరణ్యకశివుని పొట్టను చీల్చి ఆయన ప్రేవులను పూలమాలగా ప్రీతిగా ధరించెను, శ్రీ నారసింహస్వామి రక్తము చేతులు కడుకొనుటకు ఆకాశము నుంచి గంగాదేవి భువికి వచ్చెను ఆ గంగాదేవి పేరే భవనాసిని నది గా పిలుస్తారు, ఈ భవన సినీ నది జ్వాలా నరసింహస్వామి సన్నిధానం పైనుంచి ప్రవహిస్తూ ఎగువ ఆహ్వానం మీదుగా ప్రవహించును భవనాసిని అంటే పాప నాశనం అని అర్థం శ్రీ జ్వాల నారసింహస్వామి వెలసిన పర్వతం పేరు అచలచ్ఛాయ మేరు పర్వతం ఈ పర్వతం గరుడాద్రి వేదాద్రి కొండలకు నడుమ కలదు, హిరణ్యకశపని సంహారానంతరం దేవతలందరూ వేడుకున్న శాంతించని శ్రీ నారసింహుడు ప్రహ్లాదుని కోరిక మేరకు ఎగువ అహోబిలం నందలి గరుడాద్రి కొండన స్వయంభువు గా వెలసేను, తదనంతరం శ్రీ నరసింహ స్వామి ఈ విశ్వమంతా సంచరించుతూ ఒక్కో సమయంలో ఓ మునులకు భక్తులకు దర్శనమిస్తూ వారి కోరికలు తీరుస్తూ( కదిరి యాదగిరిగుట్ట మంగళగిరి సింహాచలం అంతర్వేది పెంచలకోన మట్టపల్లి వేదాద్రి...) శ్రీ నారసింహస్వామి దర్శనమిచ్చెను, శ్రీ నరసింహ స్వామి జన్మస్థలం అహోబిలం, శ్రీశైలం మహానంది అహోబిలం తిరుపతి ఈ ఫారెస్ట్ అంతయు నల్లమల ఫారెస్ట్ ఈ ఫారెస్ట్! శ్రీమహావిష?వు వైకుంఠంలో మహాలక్ష్మితో ఆదిశేషువు పానుపుపై ఏ విధముగా పాద సేవ చేయించుకొనచు ఉండునొ అదే ఆకారంలో శ్రీశైలం మల్లికార్జునుడు ఆదిశేషువు తోక మధ్యలో అహోబిలం శ్రీ నరసింహ స్వామి మహాలక్ష్మితో వేంచేసినట్టుగాను తిరుమల ఏడుకొండలు ఏడు శిరస్సులు గాను ఆదిశేషువు తల అదే ఆకారంలో ఫారెస్ట్ వారి ప్లాన్ చూసిన ను అదేవిధంగా కనిపించును అందువలననే ఈ ప్రదేశమును వైకుంఠముతో సమానంగా చెప్పుదురు, అహోబిలం అహో అనగా ఆశ్చర్యం బిలం అనగా గుహ లేక లోయ ఎగువ అహోబిలం నందు చుట్టూ కొండలు మధ్యలో బిలమార్గం పైన శ్రీ నారసింహుడు ఆసీనుడై ఉండుటవలన అహోబిలేశ్వరుడు గా నరుడు సింహ రూపముతో కలిపి హిరణ్యకశివుని సంహారము చేసినందున అహోబలేశ్వరుడు గా శ్రీ స్వామివారి నామధేయం, ఎగువాహోభిలం నందు భవనాసినీనదే తీరమున స్నానమాచరించి తూర్పు ద్వారమున దర్శనమునకు వెళ్లి శ్రీ నరసింహ స్వామి గరాలేయమునకు ముందుగానే చిన్న గుహలోపల శివలింగం శ్రీ నరసింహుడు శ్రీ సీతారాములు మనకు దర్శనమిచ్చేదరు, శ్రీ నరసింహ స్వామి ఉగ్రరూపం చాలించమని మహాశివుడు ఉగ్రం వీరం మహావిష?ం జ్వలంతం సర్వతో మ ృగం న ృసింహం భీషణం భద్రం మ ృత్యుం మ ృత్యుం నమామ్యహం ప్రార్థించెను, త్రేతా యుగములో శ్రీరామచంద్రుడు సీతామాత అన్వేషణకు వెలుతు శ్రీ అహోబిలం నరసింహస్వామి ని దర్శించి పంచామ ృత స్తోత్రం పఠించి దర్శనానంతరం కూర్చున్న శ్రీరామచంద్రునికి శ్రీ ఆంజనేయ స్వామి ద్వారా సీతామాత అమ్మవారు లంకలో ఉన్నారని వార్త తెలిసినది దీనికి ప్రతీకగా శివలింగం సీతారాములను ప్రతిష్టించారు శ్రీ నరసింహ స్వామి వారిని త్రేతా యుగములో శ్రీ రాముడు ద్వాపర యుగంలో పాండవులు కలియుగంలో వెంకటేశ్వర స్వామి , భగవత్ రామానుజులు ఆదిశంకరాచార్యులు,ఆల్వార్లు,.. శ్రీ స్వామివారిని దర్శించిరి, శ్రీ స్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం ఈ స్వాతి నక్షత్రం రోజున నవనారసింహస్వామి సన్నిధుల యందు అభిషేకం దిగువ అహోబిలం నందు సుదర్శన హోమం మరియు ఏకాదశి అమావాస్య పౌర?మి స్వాతి ఏకాదశి తిథుల యందు పర్వదినముల యందు దిగువహోబిలం నందు శ్రీ స్వామి వారికి అభిషేకం నిర్వహించబడును, 1).శ్రీ జ్వాల నరసింహస్వామి:- ఎగువ అహోబిలం నుండి మూడు కిలోమీటర్ల దూరంలో వెలసిన క్షేత్రం ఇక్కడ హిరణ్యకశిపుని సంహారం చేసిన స్థలం ఇక్కడ రక్త గుండం కలదు, ఈ తీర్థమును కనులతో వీక్షించిన ఎరుపుగాను చేతులకి తీసుకున్న తెల్లగ గాను మనకు కనిపించును ఆచలచ్ఛాయ మేరు పర్వతం దిగువన శ్రీ స్వామి వారు వెలసి ఉండెను, 2).శ్రీ అహోబిల నరసింహ స్వామి హిరణ్యకశిపుని సంహారానంతరం ప్రహ్లాదుని కోరిక మేరకు గుహలోపల స్వయంభుగా శ్రీ స్వామివారు వెలసెను, 3) శ్రీ మాలోల నరసింహస్వామి :- ఇక్కడ శ్రీ స్వామి వారు శ్రీ లక్ష్మి అమ్మవారు సమేతంగా వెలసి ఉండెను మా అంటే లక్ష్మి, లోల అంటే ప్రియమైన వారు అని అర్థం శ్రీ స్వామి వారు వేదాద్రి కొండపైన వెలసి ఉండెను 4)శ్రీ క్రోడా %శితీ% వరాహ నరసింహస్వామి శ్రీ స్వామి వారు వేదాద్రి కొండకు దిగువన వెలసెను. 5)శ్రీ కారంజ నరసింహస్వామి :- త్రేతా యుగము నందు శ్రీరామచంద్రమూర్తి స్వామి తో అహోబిలం వచ్చిన ఆంజనేయ స్వామి ఈ ప్రదేశం నందు మహా కానుగ వ ృక్షం కింద గొప్ప తపస్సు చేయగా నరసింహ స్వామి దర్శనమిస్తే లేదు నా రాముడు శాంతమూర్తి రూపంలో దర్శనం కావాలని కోరుకోగా నరసింహస్వామి శంఖు చక్రము విల్లంబులను ధరించి త్రినేత్రముతో స్వామివారు దర్శనమిస్తూ శ్రీనారసింహుడు శ్రీరామచంద్రుడు ఒక్కరేనని శ్రీ స్వామివారి నేత్రము ద్వారా చూపించేను, కానుగ చెట్టు కింద తపస్సు ఫలితముగా నేత్రములో అవతారములన్నీ చూపించుట చేత శ్రీ కారణజనారసింహస్వామిగ పేరుగాంచేను. 6)శ్రీ భార్గవ నరసింహస్వామి:- త్రేతా యుగమున పరశురాముడు క్షత్రియులందరిని సంహరించి ఈ సన్నిధానమునందుగల అక్షయ తీర్థమునందు తీర్థ ప్రవాహమును తన చేతులతో అడ్డగించి స్నానమాచరించి ఈ ప్రదేశం నందు తపమాచరించెను ఫలితముగా నారసింహస్వామి దశావతారంలతో దర్శనం ఇవ్వగా లేదు చిన్న బాలుడైన ప్రహల్లాదునికే హిరణ్యకశిపుని సంహారం చేయు విధమును చూచుటకు శక్తినిచ్చితివి కావున అదే విధముగా నాకు హిరణ్యకశివుని సంహారం ఏ విధముగా ఉన్నదో ఆ దర్శనం కావాలని కోరెను, అదేవిధంగా దర్శనమిస్తూ నీకు ఏ వరము కావలెను కోరుకోమనగా ఇక్కడ వచ్చే భక్తులు నా పేరు మీద మీ దర్శనం చేసుకొనవలెను అని కోరెను అదే విధముగానే భార్గవ రాముడు అన్న, పరుశురాముడన్న రెండు ఒకటే ఆ విధముగా భార్గవ నారసింహస్వామి అనియు మరియు బాల ఉగ్ర నరసింహ స్వామి గా పేరు ఉందేగా పిలవబడును.. . 7).యోగానంద నారసింహస్వామి :- వేదాద్రి పర్వతమునకు చివరన శ్రీ స్వామి వారు వెలసి ఉండెను హిరణ్యకశివుని సంహారానంతరం రాజ్య పరిపాలన తెలియని ప్రహ్లాదునికి శ్రీ స్వామివారే యోగాసనంలో ఆసీనుడై రాజనీతి శాస్త్రం లను బోధించెను యోగానంద నారసింహస్వామిగా వెలుగొందెను, 8) చత్రవట నారసింహస్వామి :- ఇద్దరు గంధర్వులు ఆకాశమార్గమున వెలుతూ ఈ ప్రదేశము శ్రీ




నారసింహ స్వామి సన్నిధని తెలిసి ఈ ప్రదేశం నందు గానము చేయగా వారి వెనుక మహా వటవ ృక్షం కింద వారి గానమునకు తాళం వేయుచు ఆసీనుడై ఉన్నందున చత్ర వట నారసింహస్వామిగా వెలసెను. 9) శ్రీ పావన చెంచులక్ష్మి నారసింహస్వామి :- ఈ ప్రదేశము చెంచుగూడెం నివాసం,శ్రీ స్వామి వారు చెంచులక్ష్మి అమ్మవారును వివాహం చేసుకున్న ది ఇక్కడే వివాహానంతరం చెంచువారు మాంస ప్రియులై విందుగా భోజనం చేసినారు అంతే తప్ప ఇక్కడ ఎటువంటి జంతుబలికి స్థానం లేదు, ఈ ప్రదేశమునందే భరద్వాజముని గోహత్యా పాథకం నివ ృత్తికి తపస్సు చేయగా శ్రీ స్వామి వారు అభయమిచ్చెను. దిగువ అహోబిలం :- కలియుగమున శ్రీ వెంకటేశ్వర స్వామి వారు పద్మావతి అమ్మవారు కళ్యాణ మహోత్సవమునకు ముందుగా చేసిన ప్రసాదములను శ్రీ ఎగువ అహోబిల ఉగ్ర నరసింహ స్వామీ వారికి సమర్పించుటకు వెళ్లగా ఎగువ అహోబిలం నందు శ్రీ స్వామి వారు ఉగ్రరూపంలో గలరని బ్రహ్మోత్సవములు జరుపుకొనుటకు వసతి సౌకర్యముగా లేదని దిగువ సన్నిధానం గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రతిష్టించి స్వామివార్లకు ప్రసాద నివేదన గావించి తదనంతరం తిరుమల వెళ్లి పద్మావతి అమ్మవారిని పరిణయమాడెను. శ్రీ అహోబిల మఠం ఆవిరాభావం :- కాకతీయుల కాలమున ప్రతాపరుద్ర మహారాజు ప్రతినిత్యము ఉదయముననే ఒక బంగారు శివలింగమును తన స్వహస్తములతో తయారుచేసి పూజ చేసిన తర్వాత శివలింగమును ఉత్తమ బ్రాహ్మణులకు దానముగా ఇచ్చేవాడు యధావిధిగా ఒకానొక దినమున అహోబిలమునకు అహోబిలమునకు 30 కిలోమీటర్ల దూరంలో రుద్రవరం ను గ్రామమునందు విడిది చేసి ఉదయముననే శివలింగమును తయారు చేయుటకు ప్రయత్నించంతయారు చేయుటకు ప్రయత్నించగా శివలింగాకారము రాకుండా లక్ష్మి నరసింహ స్వామి రూపము ఆవిరభావించెను, అయోమయంలో ప్రతాపరుద్రమహారాజు ఉపవాస దీక్షతో ధ్యానంలో ఉండగా లక్ష్మీ నరసింహ స్వామి వారి స్వయంగా ఈ విధంగా ఉపదేశించెను శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అహోబిలం దగ్గరలో కలదు అందు శ్రీ స్వామి వారు నవ నరసింహాలుగా వెలసి ఉన్నారు కావున మీరు అహోబిలం వెళ్లి నవ నారసింహులను దర్శించి ఎగువ దిగువ గరాలేయములను పునర్నిర్మాణము గావించమని తెలిపెను, తక్షణమే ప్రతాపరుద్ర మహారాజు అహోబిలం చేరి నవనాశములను దర్శించి ఎగువ దిగువ ఆలయాల గర్భాలయములను పునర్ నిర్మాణము గావించి తన స్వహస్తములలో ఆవిరభావించిన స్వర? లక్ష్మీనరసింహస్వామిని ఎవరికి సమర్పించాలని ధ్యానము చేయగా శ్రీ స్వామి వారు ఏ విధముగా సెలవిశ్రీ స్వామి వారు ఏ విధముగా సెలవిచ్చెను మైసూర్ రాష్ట్రం నందు మేల్కోటే అను గ్రామమున 16 సంవత్సరముల వయసుగల శ్రీనివాసచార్యులను బాల బ్రాహ్మణుని అహోబిలం ఆహ్వానించి సన్యాసం స్వీకరించిన తదనంతరం శ్రీ అహోబిలం పీఠాధిపతిగా పట్టం కట్టించి శ్రీ స్వర? లక్ష్మీనరసింహస్వామిని సమర్పించమని చెప్పెను, యధావిధిగా మైసూర్ రాష్ట్రం నందున్న 16 సంవత్సరముల బాలుడు లాంటి మహర్షిని అహోబిలం ఆహ్వానించి ఈ కార్యక్రమం జరుపుకొనుటకు ఎగువ అహోబిలం భవనాసినేనది తీరమునకు చేరగా ఈ కార్యక్రమమునకు ముందుగా ఎవరైనా సన్యాసం స్వీకరించాలంటే ఒక సన్యాసి ద్వారానే సన్యాసం స్వీకరించవలెను ఆ విధముగా ఆ ప్రదేశమునందు ఆ సమయములో ఆ బ ృందములో ఎవరు సన్యాసి లేనందు చేత ఆ బ ృందమంతా కలిసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ప్రార్థించగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఒక యతి అనగా సన్యాసి రూపములో ప్రత్యక్షమై ఆ కార్యక్రమమును పూర్తి గావించి ఆ 16 ఏళ్ల బాలులంటే మహర్షి ఆయనకై ఆయనే ఏదైనా చేయగలిగే శక్తులను శ్రీ స్వామివారి ప్రసాదించి అందరి ముందుగానే మటుమాయమైనారు అప్పటినుండి ఇప్పటివరకు ఈ దేవస్థానమునకు అహోబిలం మఠం పీఠాధిపతులు ఒకరి తరువాత ఒకరు ప్రస్తుతం 46వ పీఠాధిపతులుగా శ్రీ స్వామివారికి సేవలు చేయుచున్నారు , గత సుమారు 600 సంవత్సరముల కిందట అహోబిలం ఆరోవ పీఠాధిపతి అయిన షష' పరాంకుశ యతేంద్ర మహాదేశికన్ జీయర్ వారు తురస్కుల దండయాత్రల నుండి మన దేవస్థానమును కాపాడి దేవస్థాన నిధులను తీసుకొని బిల మార్గమునందు ప్రవేశించెను,ఈ విధంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య చరిత్రను తెలుపుతూ.,.. శ్రీ స్వామివారి పాదదాసుడు,,,చింతల .నరసింహుడు..

# సూపర్ జీఎస్టీతో అందరికీ మేలు.

## పేద,మధ్యతరగతి వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ఒక వరం

## ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని

**మహానంది అక్టోబర్ 06 (నంది పత్రిక):-** సూపర్ జీఎస్టీతో అన్నివర్గాల వారికి మేలు జరుగుతుందని,పేద, మధ్యతరగతి వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ఒక వరం అని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు.మహానంది మండలం మసీదుపురం గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై తెలుగుదేశం పార్టీ నాయకులు,మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి,ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ..జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు.నాలుగు స్లాబులుగా ఉండే జిఎస్టిని కేంద్రం రెండు స్లాబులుగా సంస్కరించిందని,నిత్యవసర వస్తువులు, మందులపై జీరో శాతం జిఎస్టి అమల్లోకి తెచ్చిందన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్ గా అభివరి?ంచారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ట్రాక్టర్లు, విడిభాగాలకు,పంట రక్షణ,పోషణకు సంబంధించిన ఉపకరణాలకు,అత్యాధునిక వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ భారీగా తగ్గింపు చేసిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ బెనిఫిట్స్ కల్పించిందన్నారు.చిరు వ్యాపారులకు,వ్యవసాయ, విద్యా రంగాలకు మేలు జరిగేలా జిఎస్టి తగ్గించారన్నారు.మనం తయారు చేసిన వస్తువులు మనమే కొనుక్కునే విధంగా ఉండాలని,దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య,టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు,గోపవరం సొసైటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి,మండల యూనిట్ ఇంచార్జి భాష్యం రాముడు గౌడ్,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డు పనులు మధ్యలోనే ఆగిపోవడంతో ప్రజల దుస్థితి!



**బద్వేల్ అక్టోబర్ 6 (నంది పత్రిక):** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్లో ఉన్న భాష్యం స్కూల్కు వెళ్లే దారి ప్రజలకు నిత్యవేదనగా మారింది. ప్రభుత్వం ఆ రోడ్డును మంజూరు చేసినప్పటికీ, కాంట్రాక్టర్ లెవెల్ చేసిన తర్వాత పనులు మధ్యలోనే ఆగిపోవడంతో రహదారి దారుణ స్థితికి చేరుకుంది. ఇటీవలి వర్షాల కారణంగా రోడ్డంతా బురదమయంగా మారి, నీరు నిల్వవడంతో విద్యార్థులు మరియు వీధి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్కు వెళ్లే చిన్నపిల్లలు, బైక్పై వెళ్లే తల్లిదండ్రులు పడి గాయపడిన సంఘటనలూ చోటుచేసుకున్నాయి. ప్రతిసారి వర్షం పడినప్పుడల్లా ఈ దారి దాటడం ప్రజలకు అసాధ్యమవుతుండటంతో, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, రహదారి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను ఈ వీధి ప్రజలు కోరుతున్నారు.

# నేడు ఆశాల వేతనాలు పెంచి, వారి సమస్యలు పరిస్కరించాలని డాక్టర్ల కు వినతి




**కడప చీఫ్ బ్యూరో అక్టోబర్ 06, నంది పత్రిక** ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ కడప జిల్లా సమితి ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఆశాడే సందరరేగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి నేతలు ఎన్నికల ప్రచారంలో ఆశాలకు మెరుగైన వేతనాలు ఇస్తామని, ఉద్యోగ భద్రత కలిపిస్తామని, సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలన్నారు. అధిక పని ఒత్తిడి వలన ఆశా కార్యకర్తల అనారోగ్యానికి గురై మానసిక వేదనతో మ ృతి చెందుతున్నారని, సర్వీసులో ఉండి మ ృతి చెందిన ఆశా కార్యకర్తలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ఆశా ఉద్యోగం ఇవ్వాలన్నారు. అలాగే హెల్త్ కార్డులు, 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉచితంగా ఇవ్వాలని, మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు, వేతనంలో సగం పెన్షన్, ఇప్పటివరకు రిటైర్మెంట్ అయిన ఆశా కార్యకర్తలకు వ ృద్ధాప్య పెన్షన్, వితంతువులైన ఆశాలకు వితంతు పెన్షన్, 5 జి సిమ్ తో సెల్లు, పెండింగ్లో ఉన్న లెప్రసీ, కరోనా, టిబి అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరణించిన ఆశా కార్యకర్తలకు మట్టి ఖర్చులు 20 వేల రూపాయలు, ఏఎన్ఎం చేసిన ఆశా కార్యకర్తలకు ఆశా సర్వీసును పరిగణలోనికి తీసుకుని ఏఎన్ఎం పోస్టుల భర్తీలలో ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి పదవోన్నతి కల్పించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్న మండల కేంద్రాలలో ఆశా వర్కర్లకు ఇంటి స్థలము ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశాలకు తల్లికి వందనం గురించి చర్చించి ఇస్తామని ప్రకటనచేసి ఉన్నారని తక్షణం ఆశాలకు తల్లికి వందనం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను క్లీన్ చేయాలని, పారిశుద్ధ్య పనులు చేయాలని అధికారులు చెప్పడాన్ని వారు తప్పుపట్టారు. జిల్లాలో గవర్నమెంట్ ఉత్తర్వులు లేనప్పటికీ మైదుకూరు మండలం క ృషా?పురం సెంటర్ నందు పేస్ రికగ్నేషన్ విధానం అమలు చేస్తున్నారని తక్షణ ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆశాలకు 3500 వేతనం పెంచుతున్నట్లు ప్రకటించి ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయలేదని తక్షణ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలు పరిష్కరించని యెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు అనసూయ, జిల్లా కోశాధికారి సి అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ పారిశుధ్య కార్మికులకు సన్మానం




**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 06,నంది పత్రిక** ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న ఎద్దుల శ్రీరాములు జిల్లా స్థాయి ఉత్తమ పారిశుద్ధ కార్మికునిగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గ స్థాయి ఉత్తమ పారిశుధ్య కార్మిలుగా నేరెళ్ల సల్మాన్, కొమ్ము శ్రీనివాసులు, గని శివలింగం, దొర్నిపాటి లింగమయ్య లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించి, గాంధీ జయంతి కీ అందించింది. వారందరిని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలో కార్మికులందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించడం జరిగిందన్నారు. స్వఛతే సేవా కార్యక్రమాల్లో వారు చక్కని ప్రతిభ చూపినందుకు అవార్డు అందుకోవడం హార్షంనీయం అన్నారు. వారిని నేడు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల తరుపున సన్మానించుకోవడం గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు,

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య.



**కేసముద్రం, అక్టోబర్ 06(నంది పత్రిక):** ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మండలం లోని పీక్లా తండాలో చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం కేసముద్రం మండలం పీక్ల తండాకు చెందిన గుగులోత్ భాస్కర్(40) వ్యవసాయం చేస్తూ తన ఇద్దరు అనునతనికి ఇద్దరు కుమారులను చదివిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి పీక్ల తండ శివారులో 3 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా గత కొన్ని రోజులుగా కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు డబ్బులు సరిపోక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఆదివారం రాత్రి అందరూ భోజనం చేసి పడుకోగా, తెల్లవారి జామున 5 గంటలకు భాస్కర్ భార్య సరిత లేచి చూడగా వాళ్ళ ఇంటి ముందు ఉన్న కొట్టంలో ఆమె చీరతో ఉరి వేసుకుని ఉన్నాడని భాస్కర్ భార్య గుగులోత్ సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించినట్లు ఎస్ఐ కాంతి కిరణ్ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బూర్జువా పార్టీలను ఓడించండి.

### ప్రజా పాలన కోసం ఎంసీపీఐ అభ్యర్థులను గెలిపించండి.
### జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య

**కేసముద్రం, అక్టోబర్ 06(నంది పత్రిక):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లాంటి బూర్జువా దోపిడీ వర్గ పార్టీలను ఓడించాలని ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య పిలుపునిచ్చారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజిలో సోమవారం ఉల్లి ప్రతాప్ అధ్యక్షతన ఎంసీపీఐ మహబూబాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పానుగంటి నర్సయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో మూడు జెడ్పీటీసీ స్థానాల్లో, పది ఎంపీటీసీ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు మళ్లీ బూర్జువా పార్టీల వంచనలకు లోనవకూడదని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయివరకు అవినీతి, ధన ప్రభావం, మితిమీరిన ఎన్నికల ఖర్చులు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కరించే వేదికగా స్థానిక సంస్థలు మారాలంటే ప్రజాపక్ష పార్టీలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ నిధులు పేదల అభివ ృద్ధికి కాకుండా నేతల జేబుల్లోకి వెళ్తున్నాయన్న ఆరోపణ చేశారు. రైతులు, కూలీలు, చిన్న వ్యాపారులు ఎదుర్కొంటున్న కష్టాలను పరిష్కరించగల శక్తి ప్రజా పోరాట పార్టీ అయిన ఎంసిపీఐకే ఉందని నర్సయ్య స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఓకే తాను గుడ్డలని వ్యాఖ్యానించారు. కేసముద్రం మండలం ఎంసీపీఐ బలమైన కోటగా మారాలని, ప్రతి కార్యకర్త గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలను చైతన్య పరచాలని కార్యకర్తలకు సూచించారు. యువత, మహిళలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో ప్రజా పాలనను నెలకొల్పడమే తమ పార్టీ లక్ష్యమని నర్సయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ, ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మద్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్, ఇరుప ప్రియాంక, బానోతు లాలు, బానోతు సుగుణ, సపావట్ లింబ, వాంకుడోత్ మొగిలి, వాంకుడోత్ శ్రీను, శివనాధుల శ్రీను, గుగులోతు కిషన్, గొల్లపల్లి ఎల్లమ్మ, ఎడ్ల శ్రీను, అజ్మీరా చందు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయితి ఈవో కు స్వఛ్ఆంధ్ర అవార్డ్



**బనగానపల్లె అక్టోబర్ 6 నందిపత్రిక** బనగానపల్లె గ్రామపంచాయితీని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణఆంధ్ర కార్యక్రమం అమలులో అగ్రగామిగా నిలపడంతో ఈవో కు స్వఛ్ఆంధ్ర అవార్డు బహుకరించారు. సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదుగా అయన ఈ అవార్డు అందుకున్నారు. పంచాయితీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులను స్వఛ్ఆంధ్ర కార్యక్రమం లో విధులు నిర్వర్తించేలా వారికి విధులు కేటాయించడం బనగానపల్లె పల్లె పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆలోచన కు అనుగుణంగా ఈవో విధులు నిర్వహిస్తుండడంతో ఆయన ఈ అవార్డు కు ఎంపికైనట్లు సమాచారం

## నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన పీపీ లింగమయ్య



**శిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని యాదవ మరియు బిసి కాలనీలలో రేసన్ లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను టిడిపి సీనియర్ నేత బీసీ జిల్లా నాయకుడు పసుల పెద్ద లింగమయ్య సోమవారం పంపిణీ చేశారు.నూతన టెక్నాలజీ దిగ్గజం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నార చంద్ర బాబు నాయుడు మరియు నార లోకేష్ బాబు గారు రేసన్ కార్డుల స్థానంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం గల స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టారని పీపీ లింగమయ్య తెలిపారు.బడుగు బలహీనర్గాలకు ప్రభుత్వం అందించే అభివ ృద్ధి సంక్షేమ పథకాలు వర్తించేందుకు ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. ఇప్పుడు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ద్వారా మరింత పారదర్శకతతో, వేగవంతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల దాకా చేరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజిస్, పౌర సరఫరాల డీలర్ మహమ్మద్ రఫీ , లబ్ధిదారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డులలో తిరుపతి జిల్లాకు 51 అవార్డులు ప్రధానం







### తిరుపతికి రాష్ట్ర స్థాయిలో స్వఛ్ మున్సిపాలిటీలలో 01 అవార్డు
### జిల్లా స్థాయిలో 18 కేటగిరీలలో 51 అవార్డులు
### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి చీఫ్ బ్యూరో ,అక్టోబరు 06 నంది పత్రిక** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వరా?ంధ్ర నినాదంతో ప్రతి నెలలోని మూడవ శనివారం నాడు వినూత్న థీమ్ తో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అన్నారు.

సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యుటిఫికేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యుటిఫికేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్ , డిప్యూటీ కమీషనర్ అమరయ్య, డి.పి.ఓ. సుశీలా దేవి లతో కలసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వరా?ంధ్ర నినాదంతో ప్రతి నెలలోని మూడవ శనివారం నాడు వినూత్న థీమ్ తో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో భాగంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా భాగ స్వామ్యమై ప్రతి నెలా ఒక జిల్లా నుండి పాల్గొంటున్నారని తెలిపారు. పరిశుభ్రత,స్వచ్ఛత పై, ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రజలకు అవగాహన , చైతన్యం కలిగించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. మన జిల్లా నుండి గత తొమ్మిది నెలల్లో వినూత్నమైనటువంటి కార్యక్రమాలు ప్రతి నెల వినూత్నమైన టీం తో మనము ఈ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ప్రతి కార్యాలయాల్లోను, గాని పబ్లిక్ లో గాని ఈ స్వఛతే పై కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్యక్రమాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం అవసరాల మేరకు దాన్ని మనం ప్రోత్సహించి తద్వారా పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా చెత్త నిల్వలు లేకుండా చెత్తను వేరుచేసే కార్యక్రమాలు నిరంతరాయంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలల్లోను ప్లాస్టిక్ నిర్మూలన దిశగా చర్యలు చేపడుతున్నామని, డిసెంబర్ కల్లా మొత్తం ప్రభుత్వ కార్యాలయాలలో ప్లాస్టిక్ నిర్మూలించే విధంగా అందరూ క ృషి చేయాలన్నారు. వివిధ కేటగిరీల వారీగా జిల్లాకు స్వచ్ఛతా అవార్డులు ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛ ఆంధ్ర స్వర? ఆంధ్ర నినాదంతో ముందుకు వెళ్లాలని ఇంకా మంచి స్థాయిలో స్వచ్ఛతా కార్యక్రమాలను చేపట్టి మరిన్ని అవార్డులు అందుకొని జిల్లాను స్వచ్ఛత జిల్లాగా మార్చడానికి మరింత క ృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లాకు మొత్తం 18 కేటగిరి లలో 51 అవార్డులు దక్కాయని, ఇందులో రాష్ట్ర స్థాయిలో స్వఛ్ మున్సిపాలిటీ లలో తిరుపతికి ఒక అవార్డు వచ్చింది. ఉత్తమ స్వఛతే హరిత అంబాసిడర్లు-5, ఉత్తమ స్వఛతే ఎన్ జీ ఓ లు -2, ఉత్తమ స్వఛతే వారియర్లు - 5, స్వఛ్ అంగన్వాడీలు-5, స్వఛ్ ప్రభుత్వ కార్యాలయాలు-3, స్వఛ్ బస్ స్టేషన్లు-1, స్వఛ్ గ్రామ పంచాయతీలు-5, స్వఛ్ ఆసుపత్రులు-3 స్వఛ్ హాస్టల్స్ - 3, , స్వఛ్ పరిశ్రమలు (పెద్ద/మెగా)-1 స్వఛ్ పరిశ్రమలు ( ఎం ఎస్ ఎం ఈ ) - 2, స్వఛ్ మునిసిపాలిటీలు-1, స్వఛ్ రెసిడెన్షియల్ పాఠశాలలు - 1, స్వఛ్ రైతు బజార్లు-1, స్వఛ్ పాఠశాలలు-5, స్వఛ్ ఎస్ ఎల్ ఎఫ్ ఎస్ - 3, స్వఛ్ గ్రామ సంస్థలు-5 లకు అవార్డులు వచ్చాయని తెలిపారు. గ్రీన్ అండ్ బ్యుటిఫికేషణ్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... గాంధీ జయంతి సందరరేగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వఛ్ఛాంధ్ర %--% స్వరా?ంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి కావడాన్ని మనమందరం సంతోషంగా జరుపుకుంటున్నామన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ప్రతి జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలు విజయవంతమయ్యాయని తెలిపారు. మన తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్య అన్ని శాఖల అధికారులు, శానిటేషన్ సిబ్బంది ఎంతో క ృషి చేసి తిరుపతికి స్వఛ్ఛాంధ్ర అవార్డు రావడంలో ప్రధాన పాత్ర వహించారని, ఈ కార్యక్రమాల ద్వారా రాష్ట్రం మొత్తం శుభ్రత, ఆరోగ్య స్ఫూర్తి, ప్రజల్లో అవగాహన పెరిగాయని అన్నారు. అవార్డులు తీసుకున్న వారికి అభినందనలు తెలిపారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ..స్వరా?ంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటడమే కాకుండా క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం, వారి ఆదేశాల మేరకు జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అవార్డులకు ఎంపికైన వారికి అభినందనలు అని అన్నారు. గ్రీన్ అండ్ బ్యుటిఫికేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ....స్వరా?ంధ్ర స్వఛ్ఛాంధ్ర లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, పరిశుభ్రంగా ఉండాలని మనందరం సంకల్పించుకోవాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణమే ఆరోగ్యానికి మూలమని, మన ఆరోగ్యం మన చేతిలోనే ఉందని, మనం మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే టాబ్లెట్‌లు, డాక్టర్లు అవసరం తక్కువ అవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దూరద ృష్టితో మన రాష్ట్రం బంగారం లాంటి స్వరా?ంధ్రగా, స్వఛ్ఛాంధ్రగా మారుతోందని ఈ కార్యక్రమంలో కష్టపడి పనిచేసిన అందరికీ హ ృదయపూర్వక అభినందనలు తెలిపారు. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ... స్వఛ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు 2025 జనవరి 22 న ప్రారంభించారని, ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోందని, ప్రజలతో మమేకమై పరిశుభ్రత, పచ్చదనం, కాలుష్యం తగ్గింపు లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని,ప్రతి పంచాయతీ, మున్సిపాలిటీ, పాఠశాల, అంగన్వాడీ స్థాయిలో అధికారులు, స్వఛరేద సంస్థలు కలిసి పరిశుభ్రత కోసం క ృషి చేస్తున్నారన్నారు. . చెత్తను సక్రమంగా నిర్వహించి, పచ్చదనం పెంచి రాష్ట్రాన్ని స్వరా?ంధ్రగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అందరూ కలసి కట్టుగా పనిచేయాలన్నారు. ఈరోజు జిల్లాలో 51 అవార్డులు రావడం ఇది మనందరికీ గర్వకారణమని, అందరూ కలిసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం, స్వఛ్ఛాంధ్రంగా మార్చుదామన్నారు. బెస్త కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ...స్వరా?ంధ్ర స్వచ్ఛంధ్ర ఒక అద్భుతమైన కార్యక్రమమని నిరంతరాయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి జిల్లాలో అమలు పరచే విధంగా అహర్నిశలు క ృషి చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరచిన వారికి నేడు అవార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. డి.పి.ఓ. మాట్లాడుతూ... స్వఛ్ఛాంధ్ర%--%స్వరా?ంధ్ర కార్యక్రమంలో భాగంగా మన రాష్ట్రంలో పరిశుభ్రతను పెంపొందించడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గత జనవరి 22 నుంచి ప్రతి నెల మూడవ శనివారం "స్వఛ్ఛాంధ్ర%--%స్వరా?ంధ్ర" కార్యక్రమం కొత్త కాన్సెప్ట్‌లతో విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ రోజు 18 విభాగాలలో స్వఛ్ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, హాస్పిటల్స్, అంగన్వాడీలు, రైతు బజార్లు, ఇండస్ట్రీస్, గవర్నమెంట్ ఆఫీసులు, బస్ స్టాండ్లు మొదలైన వాటిలో అత్యుత్తమంగా పనిచేసిన వారికి అవార్డులు అందజేయడం జరిగిందని తెలిపారు. అవార్డు ఎంపిక ప్రక్రియలో జిల్లా స్థాయి అధికారుల నుంచి స్టేట్ టీమ్స్ వరకు పరిశీలన చేసి ఉత్తములను గుర్తించారు. గ్రామ పంచాయతీ శానిటేషన్ వర్కర్స్ నుండి ఇండస్ట్రియలిస్టుల వరకు అందరూ ఈ గౌరవానికి అర్హులయ్యారు. జిల్లా కలెక్టర్ గారి క ృషితో వేల టన్నుల చెత్త తొలగించి జిల్లాలో పరిశుభ్రతను సాధించామని తెలిపారు. ప్రతి పంచాయతీ లో రోజువారీ చెత్త సేకరణ, కంపోస్టింగ్, రీసైక్లింగ్ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, డ్రై వేస్ట్ సేల్ ద్వారా జిల్లాకు 20 లక్షలకుపైగా ఆదాయం వచ్చిందన్నారు. ఇది రాష్ట్రంలోనే అత్యధికమని అన్నారు. ఇంకా వచ్చే నెలల్లో పూర్తి స్వఛ్ జిల్లా సాధించడమే మా లక్ష్యంమని, ఈ క ృషిలో భాగమైన ప్రతి అధికారికి, సిబ్బందికి, ప్రజలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 200 మంది అంధులకు పింఛన్ పంపిణి

### అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి : బిసి రాజారెడ్డి



**బనగానపల్లె అక్టోబర్ 6నందిపత్రిక** అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పట్టణ మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి అన్నారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆయన ప్రతినెల అంధులకు రూ. 500 పింఛన్ పంపిణీ చేస్తున్నారు అయితే ఈ నెల నుంచి పింఛన్ సొమ్మును మరో 200 రూపాయలను పెంచి రూ. 700 లను 200 మంది అందులకు పంపిణీ చేశారు. గత నెలలో పింఛన్ తీసుకుంటున్న వారి సంఖ్య 160 ఉండగా ఈ నెలలో మరో 40 మందిని అందులో చేర్చి వారికి కూడా రూ.700 పింఛను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి . శే.బిసి గుర్రెడ్డి జ్ఞాపకార్థం 2009 అక్టోబర్ లో ప్రారంభమైన ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమం 17 సంవత్సరంలోకి అడుగు పెట్టిందన్నారు గత 16 ఏళ్లుగా తన సొంత డబ్బులతో అందులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నానని తెలిపారు. మీరు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని వారికీ సూచించారు. అనంతరం సోమవారం స్థానిక బిసి గుర్రెడ్డి కాలనీలో అంధులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఒక్కొక్కరికి రూ.700 చొప్పున 200 మందికి బిసి రాజారెడ్డి సొంత డబ్బులతో పింఛన్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతులు, కీ.శే. బిసి బాలతిమ్మారెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 16 ఏళ్లుగా ప్రతినెల ఒకటో తేదీనే సొంత డబ్బులతో వారికి పింఛన్ అందిస్తున్నామన్నారు. నేటితో పింఛన్ల పంపిణీ కార్యక్రమం 17 సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. గత నెల వరకు 160 మంది అంధులకు ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున పింఛన్ అందించామని, నేటి నుంచి అదనంగా రూ.200 పెంచి 200 మందికి ఒక్కొక్కరికి రూ.700 చొప్పున పింఛన్ పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంధులంటే చిన్నచూపు చూడటం తగదన్నారు. అంధులు, దివ్యాంగుల పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు. వారికి మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ చెడు మాత్రం చేయకూడదన్నారు. నేటి సమాజంలో రోజురోజుకు మానవత విలువలు కనుమరుగవుతుండడం బాధ కలిగిస్తోందన్నారు.అనంతరం అంధులకు వారితో పాటు వచ్చిన సహాయకులకు భోజనం వసతి కల్పించి బిసి రాజారెడ్డి స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో బొబ్బల మహేశ్వర్ రెడ్డి , రోటరీ క్లబ్ నెంబర్ బలరామయ్య పాల్గొన్నారు.



## హైదరాబాదులో ఓ రెస్టారెంట్?లో షాకింగ్ ఘటన.. రాగి సంగటిలో బొద్దింక ప్రత్యక్షం!

హైదరాబాద్ నగరంలోని ప్రముఖ రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. రుచికరమైన వంటకాలకు పేరుగాంచిన క ృతుంగ రెస్టారెంట్‌లో ఓ వినియోగదారుడికి షాకింగ్ అనుభవం ఎదురైంది. నానక్‌రామ్‌గూడ బ్రాంచ్‌లో ఓ వ్యక్తి ఆర్డర్ చేసిన రాగి సంగటిలో బొద్దింక కనిపించడం కలకలం రేపింది. ఈ ఘటనతో హైదరాబాద్‌లోని ఆహార ప్రియులు మరోసారి ఉలిక్కిపడ్డారు. వివరాల్లోకి వెళితే, సోమవారం ఓ వినియోగదారుడు నానక్‌రామ్‌గూడలోని క ృతుంగ రెస్టారెంట్‌కు భోజనానికి వెళ్లాడు. అక్కడ రాగి సంగటి ఆర్డర్ చేశారు. సగం తిన్న తర్వాత అందులో బొద్దింక ఉండటాన్ని గమనించి షాక్‌కు గురయ్యాడు. వెంటనే ఈ విషయాన్ని రెస్టారెంట్ సిబ్బంది ద ృష్టికి తీసుకెళ్లగా, వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని బాధితుడు ఆరోపించాడు. దీంతో అతడు యాజమాన్యం నిర్లక్ష్యంపై ఆహార భద్రతా అధికారులకు ఫిర్యాదు చేశాడు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కామినేని పల్లె టిడిపి నేతలు

**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం లబ్ధిదారులకు టిడిపి నేతలు పంపిణీ చేశారు ఈ సందరరేగా మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ బ్రదర్ లక్క అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు కామినేని పల్లి గ్రామ ప్రజలకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని సిరిగిరి రాంభూపాల్ రెడ్డి తెలిపారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి స్మార్ట్ రీసన్ కార్డులు అందుతాయి అని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్మార్ట్ రేషన్ కార్డులను స్కాన్ చేసిన తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో, సిరిగిరి రాంభూపాల్ రెడ్డి, బ్రదర్ లక్క అనిల్ కుమార్.



## 69 మందికి సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 6,నంది పత్రిక** సీఎం సహాయక నిధి కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆళ్లగడ్డ తాలూకాకు మంజూరు చేసిన 39.22 లక్షల సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ 69 మంది బాధితుల కుటుంబాలకు పంపిణి చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సీఎం నారా చంద్రబాబు నాయుడు లకు క ృతజ్ఞతలు తెలిపారు.



# అందరికీ స్ఫూర్తి... “స్వచ్ఛ ఆంధ్రా పురస్కారాలు”..!









## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర - 2025 పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం

**కడపచీఫ్ బ్యూరో నంది పత్రిక, అక్టోబర్ 6 : నంది పత్రిక** స్వరా?ంధ్ర, స్వఛ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్వఛ్ఛ ఆంధ్రా పురస్కారాలు... ప్రతి ఒక్కరిలో సూర్తిని నింపాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సభా భవన్ లో “స్వఛ్ఛఆంధ్ర పురస్కారాలు - 2025” ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు ప్రభుత్వ విప్, జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, జేసీ అదితిసింగ్, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. స్వఛ్ఛ భారత్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం స్వరా?ంధ్ర, స్వఛ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధన కోసం అమలు చేస్తున్న “స్వఛ్ఛఆంధ్రా -2025 పురస్కారాలు”... ప్రతి ఒక్కరిలో సూర్తిని నింపుతున్నాయన్నారు. స్వఛ్ఛ ఆంధ్రప్రదేశ్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 3వ శనివారం చేపడుతున్న స్వఛ్ఛ దివస్ కార్యక్రమాన్ని విధిగా నిర్వహించడం ద్వారా జిల్లాలోని ప్రతి గ్రామం స్వఛ్ఛతేకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. దైనందిన మన జీవితంలో నిజమైన హీరోలు ఎవరంటే.. పారిశుధ్య కార్మికుల లే.. అని గర్వాంగా చెప్పుకోవాలన్నారు. వారి సేవలు వెల కట్టలేనివని అభివర్?ంచారు. స్వఛ్ఛతే వైపు ఒక ముందడుగు వేసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వఛ్ఛ అవార్డుల ప్రదానం రాష్ట్రానికే కాదు, దేశానికి ఆదర్శనీయం అన్నారు. ముందుగా రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న వారికి, 48 జిల్లా స్థాయి అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ శుభాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. స్వఛ్ఛ ఆలోచన అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ప్రతి పౌరుడు స్వఛ్ఛ ఆంధ్ర సాధన వైపు అడుగులేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మన జిల్లాను ఆరోగ్య జిల్లాగా, కాలుష్య రహిత జిల్లాగా తీర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. భారత దేశం అంత్యంత వేగవంతమైన ఆర్థిక అభివ ృద్ధి రేటుతో ముందుకెళు తోందన్నారు. ఈ తరుణంలో మన చుట్టూ వున్న సమాజాన్ని శుచిగా ఉంచుకోవడంలో ఇంకా వెనుకబడి ఉన్నామని చెప్పుకునేందుకు వెనుకడుగు వేయాల్సి వస్తోందన్నారు. ఈ వ్యత్యాసాన్ని.. సమూలంగా మార్చేసి.. గాంధీజీ కలలు కన్న స్వఛ్ఛ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ సంకల్పంతో ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ... మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వఛ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర? ఆంధ్రగా, స్వఛ్ఛఆంధ్రగా, మన జిల్లాను స్వఛ్ఛమైన కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వీయ స్వఛ్ఛతేను పాటిస్తూ.. సమాజాన్ని కూడా స్వచ్ఛంగా ఆరోగ్యవంతంగా ఉంచేలా.. చర్యకు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా స్వఛ్ఛతేకు మార్గదర్శకులు మహిళలే అని గుర్తు చేస్తూ.. స్వఛ్ఛసమాజాన్ని నిర్మించడంలో మహిళల పాత్ర కీలకమైనదని తెలిపారు. జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ అంతటా పరిశుభ్రత మరియు పారిశుధ్యాన్ని ప్రోత్సహించడంలో జిల్లాలు, సంస్థలు మరియు వాటాదారుల ఆదర్శప్రాయమైన ప్రయత్నాలను గుర్తించడానికి స్వఛ్ఛ ఆంధ్ర అవార్డులు -2025 అవార్డులు అందివ్వడం గర్వకారణం అన్నారు. వివిధ స్వఛ్ఛతే పరమితులలో పనితీరు మరియు ఇటీవలి స్వఛ్ఛతా హీ సేవా ప్రచారం మరియు నెలవారీ స్వర? ఆంధ్ర స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం ఆధారంగా ఈ అవార్డుల ఎంపిక జరిగిందన్నారు. జిల్లా అంతటా స్వఛ్ఛతే హీ సేవ, స్వఛ్ఛఆంధ్ర, స్వర? ఆంధ్ర కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు అందరికీ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ అవార్డులు జిల్లాలోని ప్రతి ఒక్కరికి సూర్తేనిస్తాయని, భవిష్యత్తులో జిల్లాలోని అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు అవార్డులు అందుకుంటాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముందుగా అమరావతి నుండి “స్వఛ్ఛఆంధ్రా - 2025 అవార్డుల ప్రదానోత్సవం” కార్యక్రమాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగింది. అనంతరం గౌరవ అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి.. జిల్లా అవార్డుల ప్రదనోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్.. పురస్కారాలకు ఎంపికైన వారిని అభినందిస్తూ.. వారి సేవలను అభినందిస్తూ అందరితో ఒక్క నిమిషం పాటు కరతాళ ధ్వనులతో క ృతజ్ఞతాభివందనలు తెలియజేశారు. అనంతరం అవార్డులకు ఎంపికైన వారికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య శాఖల అధికారులు, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








# అక్టోబర్ 16 న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూల్ రాక.

**ప్రధాన మంత్రి భద్రత ఏర్పాట్ల పై జిల్లా లైజనింగ్ , సెక్టార్ లైజనింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన...**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ .**

**ప్రతి ఒక్కరూ విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి.**




**కర్నూలు నంది పత్రిక....** అక్టోబర్ 16 వ తేదీన జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు భద్రతాపరంగా పకడ్బందీ ఏర్పాట్లు, బందోబస్తు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో లైజనింగ్ అధికారులు , సెక్టార్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రధానమంత్రి పర్యటన నిమిత్తం వీవీఐపీలు, డిజిపి, ఐజి,డీఐజీ స్థాయి వంటి ఐపీఎస్ అధికారులు జిల్లాకు వస్తుంటారని లైజనింగ్ ఆఫీసర్లు, సెక్టర్ ఇన్చార్జి లైజనింగ్ అధికారులు విధుల పట్ల బాధ్యతాయుతంగా అప్రమత్తంగా ఉండాల న్నారు. రూట్ లు, పార్కింగ్ ప్రదేశాలు , వసతి సౌకర్యాలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్పోర్టు, రోడ్డు డైవర్షన్స్ , చెక్ పాయింట్లు, ట్రాఫిక్ నియంత్రణ పై తీసుకోవాల్సిన చర్యల పై పలు ఆదేశాలు జారీ చేశారు. సమన్వయంతో పని చేయాలన్నారు. దాదాపు 6 వేల మంది ఫోర్స్ జిల్లాకు రావచ్చున్నారు. అక్టోబర్ 13వ తేదీ ఫోర్స్ రిపోర్ట్ చేసుకుంటారన్నారు. అక్టోబర్ 14వ తేదీ ట్రయల్ రన్ నిర్వహిస్తారన్నారు. జిల్లాలోని ఆయా నియోజక వర్గాల నుండి బస్సులలో ప్రజలు నన్నూరు టోల్ ప్లాజా దగ్గర ఉన్న రాగమయూరి లో ఏర్పాటు చేసే ప్రధానమంత్రి బహిరంగ సభ కు ప్రజలు వస్తారన్నారు. బస్సు రూట్ లలో రోడ్డు సరిగా లేని చోట గుర్తించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా సరిచేయించాలన్నారు. ప్రజల సురక్షితంగా బహిరంగ సభకు చేరుకునే రోడ్డు భద్రత పై చర్యలు తీసుకోవాలన్నారు. రేపు (మంగళ వారం) సాయంత్రం జిల్లా కు ఏపీ డీజీపీ వస్తారన్నారు. బుధవారం ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష?మోహన్, డీఎస్పీలు సిఐలు, ఆర్ఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.



## ఉరుటూరు గ్రామం లో మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక



**వీరప్ప నాయున పల్లి అక్టోబర్ 6 నంది పత్రిక** కడపజిల్లా, వీరపునాయునిపల్లె మండలము,ఉరుటూరు గ్రామంలో మాల మహానాడు నూతన గ్రామ కమిటీ,మండల కమిటి అన్నవరపు కిశోర్ వర్గం తరపున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త మాసు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగినది ఈ కమిటీ లో గ్రామ అధ్యక్షుడువర్ర వినోద్ కుమార్,గౌరవ అధ్యక్షులు గొర్రె శేఖర్, ఏషోబు, రాజేష్

**మండల అధ్యక్షుడు ఇళ్లూరు మనేష్** గౌరవ అధ్యక్షులు దానం, వైస్ ప్రెసిడెంట్ పంబల ఆంజనేయులు, ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవఅధ్యక్షులు ప్రకాశం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గొంగడి కిషోర్, జిల్లా కార్యదర్శి జక్కుల మనోహర్ పాల్గొన్నారు. ఉరుటూరు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా పదవులు పొందిన వారు మాట్లాడుతూ తమ వంతుగా దళితుల సమస్యలపై ఏక తాటిగా ఉండి న్యాయం కోసం పోరాడతాం అని మాట్లాడారు

## వ్యవసాయ అధికారులకు,మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి దువ్వూరు మండల రైతుల విజ్ఞప్తి

**దువ్వూరు అక్టోబర్ 6 నంది పత్రిక**మొక్కజొన్నలను మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి రైతులను నిండా ముంచుతున్న వ్యాపారస్తులు 2400/- కనీస మద్దతు ధర ఉన్నా కూడా కేవలం 1500 నుండి 2000 లోపల మాత్రమే కొనుగోలు చేస్తున్నారు అధికారులు మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు దువ్వూరు మండల వ్యాప్తంగా నీలాపురం, దాసరి పల్లె, మూడిండ్లపల్లె, బాలాయపల్లె, మధిరేపల్లె, చిన్న సింగన పల్లె, పెద్ద సింగన పల్లె, చల్లబసాయపల్లె, మనేరంపల్లె, గుడిపాడు, రామ్ సాయి నగర్, జిల్లెల్ల, భాకరాపురం, వివిధ గ్రామాలలో రైతుల మొక్కజొన్న సాగును విస్తారంగా చేశారు. కోతలు కూడా మొదలయ్యాయి. కేంద్రం మొక్కజొన్నలకు కనీస మద్దతు ధర గత సంవత్సరంతో పోలిస్తే 175/- రూపాయల పెంచి 2400/- రూపాయల గా చేసింది. కానీ రైతులకు దీనివల్ల ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. దీనికి కారణం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని దీనివల్ల వ్యాపారస్తులు అందరూ సిండికేట్ అయ్యి ధర అమాంతం తగ్గించి రైతులను నిండా ముంచుతున్నారని మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున వెంటనే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్నలను ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని దువ్వూరు మండలంలోని రైతులు అధికారులను మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారిని కోరుతున్నారు. వ్యాపారస్తులందరూ సిండికేట్ గా ఏర్పడి పైన రేటు బాగా పలుకుతున్న కూడా కేవలం 1500 నుండి 2000 లోపు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని దీనివల్ల ఆరుగాలం శ్రమించి పండించిన రైతన్నకు నష్టాలే మిగులుతున్నాయని రైతుల వాపోతున్నారు. మొక్కజొన్న సాగుకు సుమారుగా ఎకరాకు 30 వేల ఖర్చు అవుతుందని రైతులు తెలిపారు. కావున వ్యవసాయ అధికారులు మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 2400/-రూపాయల కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## శ్రీ కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో ఉమ్మడి కర్నూలు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శేషాద్రి దంపతులు ప్రత్యేక పూజలు..!

### ఆలయ ఈవో యం. రామక్రిష్ణ



**ఎస్.కొత్తూరు. అక్టోబర్ 06.** ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఉమ్మడి కర్నూలు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శేషాద్రి దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామక ృష?, ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, నారాయణ స్వామి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు జడ్జి శేషాద్రి దంపతులకు స్వామివారి కంకణ ధారణ, పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్సీయం డయాసిస్ ఎయిడెడ్ స్కూల్స్‌లో చట్టవిరుద్ధ నియామకాలు జరిపిన మేనేజ్మెంట్ మరియు సెలెక్షన్ కమిటీ సభ్యులపై విచారణ జరపాలని

**కడప బ్యూరో అక్టోబర్ 6 నంది పత్రిక** ఆర్సీయం డయాసిస్ పరిధిలోని ఎయిడెడ్ స్కూల్స్‌లో ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు నిబంధనలు, అర్హత ప్రమాణాలు అన్నీ ఉల్లంఘించి పలు అక్రమ చర్యలు చోటు చేసుకున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి: నోటిఫికేషన్ విడుదలైన సమయానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెట్ అర్హత లేని వ్యక్తులకు కూడా దరఖాస్తులు స్వీకరించారు. సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలను అతిక్రమించి టెట్ అర్హత కలిగిన అభ్యర్థులకు మాత్రమే నియామకం ఇవ్వాలని ఉన్న నిబంధనను ఉల్లంఘించారు. కొందరు ఒక సబ్జెక్టులో టెట్ అర్హత సాధించినా, వేరే సబ్జెక్టులో నియమించడం జరిగింది, ఇది చట్ట విరుద్ధం. నోటిఫికేషన్‌లో నిర్దేశించిన దరఖాస్తు గడువులో అర్హతలు లేని వీరిని ఉద్దేశపూర్వకంగా భారీ మొత్తంలో లంచం తీసుకుని దరఖాస్తు స్వీకరించారు. ఈ అక్రమ నియామకాల్లో సెలెక్షన్ కమిటీ లోని డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి బ ృందం, మరియు డయాసిస్ ప్రొక్రేటర్ ఫాదర్ సంబటూరు సురేష్, ఫాదర్ తలారి బాలరాజు వీళ్ళ నేరుగా ప్రమేయం ఉన్నారని సమాచారం. ఈ మొత్తం ప్రక్రియ చట్టపరంగా తప్పు మాత్రమే కాదు, పారదర్శక నియామక వ్యవస్థకు మచ్చతెచ్చే విధంగా ఉంది అందువల్ల చట్టవిరుద్ధంగా నిర్వహించిన ఈ నియామక నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి. ప్రతి అంశంలో పూర్తి స్థాయిలో జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలి. ఇందులో ప్రమేయం ఉన్న సెలెక్షన్ కమిటీ సభ్యులు మరియు డయాసిస్ ప్రొక్రేటర్‌పై తక్షణ విచారణ చేపట్టాలి. లంచం, అధికారం దుర్వినియోగం, మోసాలు వంటి క్రిమినల్ ఆరోపణలపై కేసులు నమోదు చేయాలి. అర్హతలతో కూడిన అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం నూతన నియామక ప్రక్రియ చేపట్టాలి. ఈ వ్యవహారంలో జరిగిన అవకతవకలకు సంబంధించిన ఆధారాలు (ప్రతులు, దరఖాస్తులు, అర్హత పత్రాలు) కావాలంటే అందించడానికి సిద్ధంగా ఉన్నాము. న్యాయం చేయవలసిందిగా, తక్షణ విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఆర్ అండ్ ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఆర్. యన్ రాజా. జేఏసి సభ్యులు డిఎం ఓబులేష్ యాదవ్. అప్ప భాస్కర్. సుబ్బరాయయుడు, ఎదురు బాబు. జగన్ నాయక్, గోపి, పాల్గొన్నారు



## ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడిన కాంగ్రెస్ -ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు: అక్టోబర్ 6, నంది పత్రిక** ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రభావవంతంగా ముందుకు సాగుతోంది. స్థానిక శ్రీనివాస్ నగర్ లో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా నేత ృత్వంలో సంతకాల సేకరణ నిర్వహించారు. కేంద్ర యువనేత రాహుల్ గాంధీ, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి పిలుపు మేరకు ఈ ప్రచారాన్ని చేపట్టినట్లు ఇరాన్ బాషా తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణే నిజమైన దేశసేవ అన్న ఆలోచనతో ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ఓటర్ల హక్కుల పరిరక్షణపై స్పష్టమైన సందేశం ఇవ్వడమే లక్ష్యమని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఇరాన్ బాషా మాట్లాడుతూ “ప్రజాస్వామ్యం అంటే ప్రజల స్వరం. కానీ నేటి పాలనలో ఆ స్వరం వినిపించకుండా చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిన తర్వాత మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల జీవితం భారమైంది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో కుటుంబాలు కష్టాల్లో కూరుకుపోతున్నాయి. ప్రజలు తమ ఇబ్బందులను నేరుగా కాంగ్రెస్ శ్రేణులకు చెబుతున్నారు. ఈ సమస్యలు కేవలం ప్రొద్దుటూరుకే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజలను వేధిస్తున్నాయి,” అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే “ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న అవకతవకలు ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పు. నిజమైన ఓటర్ల పేర్లు తొలగించడం, నకిలీ ఓట్లను చేర్చడం వంటి చర్యలు ప్రజల హక్కులను హరించే వాటే. ప్రజల గళం వినిపించే ఏకైక వేదిక కాంగ్రెస్ పార్టీనే,” అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు “ఓటు దొంగ %--% గద్దె దిగు” నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజల నుంచి సంతకాలు సేకరించి, ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర?యాలు సాధారణ ప్రజల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. పెరుగుతున్న ధరలు, ఉద్యోగ రాహిత్యం, విద్య, వైద్యం ఖర్చులు మధ్యతరగతి కుటుంబాలపై భారమైపోతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత,” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ అప్పపోగులు ఎల్లయ్య, గౌస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం గుడికినూతన కమిటీని ఏర్పాటు చేయండి

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 6 నంది పత్రిక** శివాలయం దేవాలయానికి సంబంధించి నూతన కమిటీని ఏర్పాటు చేయాలని ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామును మర్యాదపూర్వం కలిశారు. సోమవారం నాడు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో భార్గవ్ రామ్ ను కలిసిన వారు శివాలయం కు నూతన కమిటీని ఏర్పాటు చేయాలని విన్నవించారు. తప్పకుండా నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని ఆయన వారికి తెలిపారు.



# మానసిక ఆరోగ్య సంక్షోభంపై దృష్టి సారించాలి – (సి.హెచ్.ప్రతాప్)

భారతదేశంలో ఆత్మహత్యల సంఖ్య గత కొన్నేళ్లుగా పెరుగుతున్న తీరు, మన సమాజం మరియు పాలనా వ్యవస్థలపై వేస్తున్న ప్రశ్న. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజా గణాంకాల ప్రకారం, 2023లో దేశంలో ఆత్మహత్యల రేటు 12.3గా నమోదైంది. ఇది 1966 నుంచి నమోదైన కేసులలో రెండవ అత్యధికం. 2022లో ఈ రేటు 12.4కి చేరినప్పటికీ, కోవిడ్ అనంతర కాలంలో మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు మరింత తీవ్రతరమవడంతో ఈ సంక్షోభం ఇంకా తగ్గకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు కాదు, అవి మన కళ్ల ముందు కదలాడుతున్న వేదనకు, నిరాశకు అద్దం పడుతున్నాయి. ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా కుటుంబ సమస్యలు మరియు వ్యాధులు నిలుస్తున్నాయి. అప్పుల సమస్యలు, నిరుద్యోగం వంటి అంశాలు ఉన్నప్పటికీ, వాటితో పోలిస్తే కుటుంబ అంతర్గత విభేదాలు, దీర్ఘకాలిక అనారోగ్య చికిత్స ఖర్చులు మరింత ప్రభావం చూపుతున్నాయి. మరో విషాదకరమైన కోణం ఏమిటంటే, రోజువారీ కూలీలు, గృహిణులు ఎక్కువగా ఆత్మహత్యలకు గురవుతున్నారు. అంతేకాక, కళాశాల విద్య పూర్తి చేయని వారే అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ గణాంకాలను పరిశీలిస్తే, ఆర్థికంగా మధ్యతరగతి కంటే దిగువ స్థాయిలో ఉన్న కుటుంబాలలో ఆశలు నెరవేరకపోవడం, వైద్య ఖర్చులు, భవిష్యత్తు పట్ల నిరాశుఇవన్నీ కలిసి ఒక మానసిక ఉచ్చులో బిగిస్తున్నాయని స్పష్టమవుతోంది. ఈ ఉచ్చును తెంచాలంటే, ప్రభుత్వం మరియు సమాజం యొక్క జోక్యం తక్షణ అవసరం.

ఇప్పటివరకు ఈ సంక్షోభానికి పరిష్కారంగా సంక్షోభ సహాయ కేంద్రాలు (హెల్ప్‌లైన్‌లు) ప్రాముఖ్యత పొందాయి. అయితే, ఒక వ్యక్తి ఆత్మహత్యకు సిద్ధమైన చివరి దశలో మాత్రమే వీటిని ఆశ్రయించే అవకాశం ఉంది. కాబట్టి చివరి నిమిషంలో ఇచ్చే సలహాలు కాదు అసలు సమస్య తలెత్తకుండా ముందుగానే నివారణ చర్యలు చేపట్టడం మన దేశానికి ప్రస్తుతం అవసరం.దీనికోసం బహుళస్థాయిల్లో మార్పులు రావాలి. మొదటిగా, పాఠశాలలు, కళాశాలల స్థాయిలో మానసిక ఆరోగ్య పర్యవేక్షణను తప్పనిసరి చేయాలి. విద్యార్థుల్లోని ఒత్తిడి, నిరాశలను చిన్న వయసులోనే గుర్తించి, తగిన కౌన్సెలింగ్ అందిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తలెత్తకుండా నివారించవచ్చు. రెండవది, ప్రభుత్వాలు కేవలం సంక్షేమ పథకాలకే కాకుండా, ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత వంటి రంగాల్లోనూ మద్దతు ఇవ్వాలి. ఆర్థిక భారం తగ్గితే, కుటుంబ విభేదాలు, చికిత్స ఖర్చుల వల్ల వచ్చే ఒత్తిడి తగ్గుముఖం పడుతుంది. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో అతి పెద్ద అడ్డంకి మానసిక ఆరోగ్య నిపుణుల కొరత. ప్రస్తుతం దేశంలో లక్ష మందికి ఒకరు కూడా సైకియాట్రిస్ట్ అందుబాటులో లేని పరిస్థితి ఉంది. కానీ ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన ప్రకారం కనీసం ముగ్గురు ఉండాలి. ఈ భారీ వ్యత్యాసాన్ని తగ్గించడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వైద్య విద్యలో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి, తద్వారా కౌన్సెలింగ్ సెంటర్లు, మానసిక ఆరోగ్య క్లినిక్‌లు అందుబాటులోకి వస్తాయి. చివరగా, సమాజం తన సామాజిక బాధ్యతను గుర్తించాలి. మానసిక సమస్యలను ఒక కళంకం గా చూడకుండా, వాటిని ధైర్యంగా చెప్పుకోవాలి, సహాయం కోరాలి అన్న భావన పెంపొందాలి. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులను గమనించి, వారిలో నిరాశ, ఒత్తిడి లక్షణాలు కనబడితే ముందుగానే మానసిక మద్దతు ఇవ్వాలి. మీడియా మరియు సాంఘిక సంస్థలు "ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు" అనే అవగాహనను విస్తృతంగా కలిగించాలి. ఒక చిన్న సహాయం, ఒక సరైన సూచన లక్షలాది ప్రాణాలను కాపాడగలదనే సామూహిక చైతన్యం మన దేశంలో పెరగాలి. ఈ సంక్షోభం పట్ల నిర్లక్ష్యం వహించడం అంటే, మన జాతి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమే.

# ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేసినప్పుడే "స్వచ్ఛ ఆంధ్ర" సాధ్యమవుతుంది







## స్వచ్ఛత అంటే కేవలం శుభ్రత మాత్రమే కాదని, ఆరోగ్య కరమైన సమాజానికి పునాది రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టీజీ భరత్

**కర్నూలు, నంది పత్రిక.......**ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేసినప్పుడే "స్వఛ్ఛ ఆంధ్ర" సాధ్యమవుతుందని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టీజీ భరత్ తెలిపారు..సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో స్వరా?ంధ్ర స్వఛ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానం జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు...ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ ఈ మధ్యనే జపాన్ దేశం పర్యటనకు వెళ్లడం జరిగిందని , జపాన్ లో చెత్త నుండి ఆదాయం వచ్చే విధంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు.. ప్రస్తుతం అక్కడ చెత్త వేయటానికి చెత్తబుట్టలు లేవని, వారు చెత్తను నిర్దిష్టమైన స్థలాల్లో మాత్రమే చెత్త వేయటానికి చెత్తబుట్టలు ఉంటాయన్నారు... ఆ విధంగా వారు చేయడం, పరిశుభ్రత పాటించడం వలన స్వఛ్ఛమైన పర్యావరణాన్ని సమకూర్చుకోగలిగారని తెలియజేశారు.. వారు ఆ స్థితికి రావడానికి దాదాపు 30 సంవత్సరాలు పట్టిందన్నారు.... కర్నూలు నగరంలో వర్షానికి కాలువలు నిండిపోయి ఇబ్బందులకు గురి అవడానికి ముఖ్య కారణం మన ఇంటిలోని చెత్తను కాలువలో వేయటం అన్నారు.... దీన్ని మనము అరికట్టి కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. అవార్డులు రానివారు అవార్డులు వచ్చిన వారిని స్పూర్తిగా తీసుకొని వచ్చే సారి అవార్డులు తెచ్చుకోవాలన్నారు...జపాన్ లో హైడ్రోజన్ ను ఇంధనం గా వినియోగించి కార్లు వాడుతున్నారని, మనం ఆ టెక్నాలజీని అలవర్చుకోవడానికి ఇంకా ఆలోచిస్తు ఉన్నామన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సర్కులర్ ఎకనామిక్ పై ఆలోచిస్తు ఉన్నారన్నారు...వాడేసిన ఖాళీ సీసాలు తిరిగి వాడుకలోకి తీసుకుని రావడానికి ప్రభుత్వము నుండి చర్యలు ఉంటాయన్నారు.ఈ విధంగా చేయడం వల్ల వేస్ట్ నుండి వివిధ రకాలుగా ఇతర ఉపయోగాలు ఉంటాయని ఆ విధంగా కర్నూల్ లో కూడా వేస్ట్ నుండి కరెంటు ఉత్పత్తి చేసే చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు ను పరిశుభ్రంగా ఉంచి పర్యావరణాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ స్వఛ్ఛ ఆంధ్ర తోనే స్వరా?ంధ్ర సాధ్యమవుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వఛతే హి సేవ అనే నినాదంతో కార్యక్రమాలను మొదలు పెట్టడం జరిగిందన్నారు... ప్రపంచంలోనే అతి ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశమన్నారు.. ప్రతి ఒక్కరు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అదే విధంగా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, ఉమ్మి వేయకుండా ఉండాలని అప్పుడే స్వఛ్ఛ ఆంధ్ర స్వఛభారత్ సాధించుకోగలుగుతామన్నారు.. స్వరా?ంధ్ర స్వఛరేంధ్ర కార్యక్రమంలో భాగంగా మే నెలలో జిల్లా పర్యటనకి రావడం జరిగిందన్నారు.. పాణ్యం నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సీఎం అస్యూరెన్స్ కింద 50 కోట్ల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగిందన్నారు... రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను ప్రధానం చేసేందుకు 8 నెలలు జరిగిన స్వరా?ంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో సెల్ఫ్ అసెస్మెంట్ చేయమని ప్రభుత్వం చెప్పడం జరిగిందన్నారు.. అందులో భాగంగానే రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో ఈరోజు అవార్డులను ప్రధానం చేయడం జరిగిందన్నారు... అవార్డులు రానివారు గెలుపొందిన వారిని ఇన్స్పిరేషన్ గా తీసుకొని వచ్చే సారి అవార్డులు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. ప్రజలు కూడా చెత్తను తడి పొడి చెత్తగా వేరుచేసుకొని పెట్టుకోవాలన్నారు... అనంతరం ఉత్తమ స్వఛ్ఛ మున్సిపాలిటీ, స్వఛ్ఛ గ్రామ పంచాయతీలు, స్వఛ్ఛ స్లామ్ లెవెల్ ఫెడరేషన్, స్వఛ్ఛ రైతు బజార్, స్వఛ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్, స్వఛ్ఛ బస్ స్టేషన్, స్వఛ్ఛ ఎన్జీఓ లు, స్వఛ్ఛ ఆసుపత్రి, స్వఛ్ఛ పాఠశాల, స్వఛ్ఛ అంగన్వాడి, స్వఛ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు, స్వఛ్ఛ హాస్టల్ లు, స్వఛ్ఛ పరిశ్రమలు, స్వఛ్ఛ రెసిడెన్షియల్ పాఠశాలలు, స్వఛ్ఛ పారిశుధ్య కార్మికులు, స్వఛ్ఛ గ్రీన్ అంబాసిడర్ లకు మంత్రి, జాయింట్ కలెక్టర్ అవార్డ్ లను ప్రధానం చేశారు..కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఐసిడిఎస్ పిడి విజయ, అదనపు మున్సిపల్ కమిషనర్ కృష?, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# రేగడగూడూరులో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం..



**వెలుగోడు, అక్టోబర్ 06 (నంది పత్రిక):**రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా సోమవారం ఉదయం 7 గంటలకు రేగడగూడూరు పశువైద్యశాలలో పశువులకు ఉచితంగా గరకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరాన్ని పశు వైద్యాధికారి డా. సుమన్ మండ్ల ఏర్పాటు చేశారు. శిబిరంలో పశువులకు వివిధ వైద్య సేవలు, పరీక్షలు, టీకాలు, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి.డా. సుమన్ మండ్ల మాట్లాడుతూ,"పశువుల ఆరోగ్యం కాపాడటం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడమే మా ప్రధాన లక్ష్యం. ప్రతి రైతు తన పశువుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి. ఉత్పాదకతను పెంపొందిస్తాయి" అని తెలియజేసారు.శిబిరంలో చేపట్టిన కార్యక్రమాలు: 168 చూడి కట్టని మరియు ఎదకు రాణి పశువులకు వైద్యపరీక్షలు చేసి ఉచిత మందులు. 2పశువుల గరకోశ సంబంధిత పరీక్షలు జరిగాయి. 3 64 దూడలకు నట్టల నివారణ మందులు. 4 పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేసారు.5 5 పశువులకు ఎద సూదులు ఇచ్చారు.6 రక్తం మరియు పేడ నమూనాలను పరీక్షించారు.7 పిడుదుల నివారణ మందులను స్ప్రే రూపంలో ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఈ శిబిరాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ వంగల కృష? రెడ్డి మరియు గ్రామ పెద్ద శ్రీ రామ సుబ్బారెడ్డి . అనంతరం వారు పాడి రైతులకు ఉచిత మందులు పంపిణీ చేసి, పశువుల సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ , పశువైద్యాధికారులు , పశు సంవర్ధక సహాయకులు , పార సిబ్బంది , గోపాల మిత్రులు , మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాస్ పోర్టు కోసం కోర్టును ఆశ్రయించిన మిథున్ రెడ్డి

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి తన పాస్‌పోర్ట్‌ను విడుదల చేయాలని కోరుతూ విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. న్యూయార్క్‌లో జరగనున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) నుంచి ఆయన ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో, తన విదేశీ పర్యటనకు వీలుగా, సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్న పాస్‌పోర్ట్‌ను తిరిగి అప్పగించాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ నెల 27వ తేదీ నుంచి 31 వరకు న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సమావేశాలు జరగనున్నాయి. ఈ ప్రతిష‘త్మక కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉన్నందున, పాస్‌పోర్ట్ అత్యవసరమని మిథున్ రెడ్డి తరఫు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో మిథున్ రెడ్డి నాలుగో నిందితుడిగా (ఏ–4) ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో భాగంగా సిట్ అధికారులు ఆయన పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# సాంస్కృతిక కళా బృందంచే సామాజిక రుగ్మతలపై ప్రజలకు అవగాహన.



**కేసముద్రం, అక్టోబర్ 06(నంది పత్రిక):**గ్రామాలలో నెలకొన్న పరిసరాల పరిశుభ్రత, మూఢ నమ్మకాలు, ఆరోగ్య పరిరక్షణ, సామాజిక రుగ్మతల వంటి అంశాలపై సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక విభాగం దర్శనం యుగేందర్ కళాబృందంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు దర్శనం యుగేందర్, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, బొడ్డు కుమారస్వామి, ఆరేపల్లి నరేష్, బోడ పరమేష్, పందుల బిక్షపతి, కొందమూరు కీర్తి, డాంకీ రోజా, వజ్జా రాజ్యలక్ష్మి తదితర కళాకారులు పాల్గొన్నారు.



# విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం.. సురక్షితంగా బయటపడిన నటుడు

టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి సమీపంలో సోమవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. విజయ్ దేవరకొండ ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన సురక్షితంగా బయటపడ్డారు. ఆయనకు ఎలాంటి గాయాలు కాలేదు. కారు స్వల్పంగా దెబ్బతిన్నది. స్నేహితులతో కలిసి పుట్టపర్తి నుంచి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన అనంతరం ఆయన స్నేహితుడి కారులో అక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లిపోయారు.

# స్వచ్ఛ అంగన్వాడి కేంద్రం అవార్డు అందుకున్న అంగన్వాడీ టీచర్ చంద్రలీల




**మహానంది అక్టోబర్ 06 (నంది పత్రిక):–** స్వఛ్ఛ అంగన్వాడి కేంద్రంగా మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన అంగన్వాడీ కేంద్రం 2 ఎంపికైనట్లు అంగన్వాడి సూపర్వైజర్ తోట కవిత పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్లో జరిగిన స్వఛ్ఛ ఆంధ్ర అవార్డ్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి,పీడీ లీలావతి చేతుల మీదుగా అంగన్వాడి కేంద్రం నిర్వాహకురాలు చంద్రలీల మెమెంటో, సర్టిఫికెట్లు అందుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో కోటేశ్వరి పాల్గొని అభినందించారు.

# మహానంది క్షేత్రంలో వైభవంగా స్వామివారి పల్లకి సేవ





**మహానంది అక్టోబర్ 06 (నంది పత్రిక):–** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.సోమవారం సందరరేగా ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రాకారంలో మేళా తాళాల నడుమ వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి దేవస్థానం అధికారులు, సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆర్.సి.యం ఎయిడెడ్ విద్యాసంస్థలకు సంబంధించిన ఉపాధ్యాయ పోస్టులు రిక్రూట్మెంట్ కోసం నిర్వహించిన నోటిఫికేషన్ను రద్దు చేయాలని పోస్టుల అమ్మకాలపై 3 మ్యాన్ కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని

## విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది



**కడప బ్యూరో అక్టోబర్ 6 నంది పత్రిక** ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఆర్.సి.యం ఎయిడెడ్ పాఠశాల నందు 2023 24 25 కు సంబంధించిన ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం కోసం ఆర్సీఎం డయాసిస్ ద్వారా డీజిఎం జాన్సన్, చిట్టూరి నేతృత్వంలో 29 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది ఆ నోటిఫికేషన్ను పక్కన పెట్టి జాన్సన్ చిట్టూరు నేతృత్వంలో ఒక లిస్టును తయారుచేసి ఆ లిస్టు ప్రకారం దాదాపు 24 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయుల ద్వారా పోస్టులను భర్తీ చేస్తూ ఒక్కొక్క పోస్టుకు 35 లక్షల నుండి 13 లక్షల వరకు అమ్మకం చేయడం జరిగింది . ఈ సందరరేగా%ఖూళీ%( ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య ) రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి, తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘం(%ు=ాఖీ%) రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాజ్, రాయలసీమ విద్యార్థి అసోసియేషన్ (%=ూూ%)రాష్ట్ర అధ్యక్షుడు బందెల ఓబులేసు లు మాట్లాడుతూ నోటిఫికేషన్ తో పాటు ఎటువంటి రోస్టర్ విధానాన్ని పాటించకుండా నియామక ప్రక్రియను సరైన రీతిలో కొనసాగించకుండాపోస్టులను అమ్మకం ద్వారా భర్తీ చేస్తూ దాదాపు 6 కోట్ల 7 లక్షల రూపాయలను ఆర్సీఎం డయాసిస్ డీజి ఎం గారు తన ఖాతాలోకి బదిలీ చేపించుకోవడం జరిగింది అలాగే రోస్టర్ విధానంలో బీసీ ఏ వారిని బీసీసీ కింద అది కూడా నాన్ లోకల్ వారికి లోకల్ పోస్టులను కేటాయించి అన్ని సొమ్ము చేసుకున్న ఘనత జాన్సన్ చిట్టూరు గారిదే ఈ విషయాలపై విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో గత రెండు నెలల నుండి పి జి ఆర్ ఎస్ కంప్లైంట్ల ద్వారా వినతి పత్రాల ద్వారా ఫిర్యాదుల ద్వారా జిల్లా కలెక్టర్ గారికి ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల వారికి జిల్లా డీఈవో గారికి తెలియజేయడం జరిగింది ఈ సందరరేగా జిల్లా అధికారులు స్పందించి త్రీ మ్యాన్ కమిటీలను ఏర్పాటు చేసి విచారణ చేయడంతో ఆర్సీయం డయాసిస్ ఏయిడెడ్ పోస్టుల్లో జరిగిన అవినీతి బట్టబయలు కావడం జరిగిందని పూర్తిస్థాయిలో రోస్టర్ విధానాన్ని పాటించలేదని నోటిఫికేషన్ ప్రకారము సక్రమమైన ప్రక్రియలో ఏయిడెడ్ పోస్టులు భర్తీ కాలేదని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలియపరచడం జరిగింది అలాగే జిల్లా ట్రెజరీ నందు డిటిఓ గారు ఈ అక్రమ ఉపాధ్యాయుల జీతాలను ఆపాలని జిల్లా డీఈఓ గారిని లెటర్ సిఫారసులు అడిగి ఉన్నారు దానికి ఆర్జెడి కార్యాలయం నుండి సిఫారసు లేఖను పంపించి అక్రమ ఉపాధ్యాయుల జీతాలను ఆపాలని వారిపై సమగ్ర విచారణ చేసి ఆ పోస్టులను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులు చేసే విచారణ నివేదికలను బహిర్గతం చేసి అవినీతి అక్రమాలకు పాల్పడిన జాన్సన్ చిట్టూరి ఆయన బృందంపై చర్యలు తీసుకోవాలని అలాగే గత పైన డి ఈ ఓ వల పైన డిప్యూటీ డిఈఓ ల పైన చర్యలు తీసుకోవాలని ఇప్పుడు ఎటువంటి మరొక సారి ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా ఎటువంటి అవినీతికి తావ్వునివా కుండా చూడాలనిఈ ఏదైతే గతంలో తప్పుడు%వం% కులధృవీకరణ కింద ఉద్యోగం పొందారని అంబేద్కర్ అనే ఉపాధ్యాయుని పోలీస్ కష్టానికి అప్పగించారు అలాగే అవినీతి చేస్తూ అక్రమంగా పోస్టులు అమ్మకంకు గురి చేసిన అక్రమార్కులను పోలీస్ కస్టడికి అప్పగించాలని సందరరేగా విద్యార్థి యువజన నాయకులు ఆర్జెడి కార్యాలయ సూపరెంట్ సీతారామకృష? గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఎస్ వై ఎఫ్ జిల్లా కన్వీనర్ బయన్న, ప్రవీణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ముద్దనూరు మండలానికి 840 క్వింటాలు శనగ విత్తనాలు మంజూరు.

**ఒక క్వింటాలు శనగలు పూర్తి ధర 7800/-రూపాయలు**

**ఒక క్వింటాలు పైన25 శాతం రాయితీ 1950/-రూ''లు**

**ఒక క్వింటాలుకు రైతు చెల్లించాల్సిన వాటా 5850/-రూ''లు**

**రాయితీ శనగలను రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలి**

**మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి**




**ముద్దనూరు అక్టోబర్ 6 నంది పత్రిక** ముద్దనూరు మండలంలోని శనగ పంట సాగు చేసే రైతు సోదరులకు రబీ సీజన్ కు గాను మండలానికి 840 కింటాల్స్ శనగలు మంజూరు అయ్యాయని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ శనగలు ఒక క్వింటా పూర్తి ధర 7800/–కాగా రాయితీ 1950/– పోను రైతు వాటా 5850/–చెల్లించాలి అన్నారు.మన రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీ తో రైతులకు శనగలను పంపిణీ చేయుటకు విధి విధానాలను రూపొందించి నట్లు తెలిపారు. ఒక రైతుకు కనిష‘ముగా 20 కిలోలు చొప్పున గరిష్టంగా 200 కిలోలు చొప్పున విస్తీర?ం ను బట్టి శనగలను పంపిణీ చేస్తామని ఒకొక్క ప్యాకెట్ 20 కిలోలు బరువు ఉంటుంది అన్నారు .రైతు సోదరులు కావాల్సిన వారు పట్టాదారు పాసు పుస్తకం ,ఆధార్ కార్డ్ తీసుకుని రైతు సేవా కేంద్రములో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు.రైతులు తప్పనిసరిగా విత్తనాలు తీసుకుని పంట సాగు చేయాలి అన్నారు.రాయితీ శనగలను దుర్వినియోగం చేయరాదు అన్నారు.త్వరలోనే శనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్ తేదీలను ఖరారు చేస్తామని తెలిపారు. డీ క్రిష్ యాప్ అందుబాటులో కి వచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్ పక్రియ మొదలుపెట్టిస్తామని వ్యవసాయ అధికారి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.

# జీఎస్టీ 2.0 పై అందరూ అవగాహన పెంచుకోవాలి

**రాష్టానికి 8వేల కోట్ల ఆదాయం తగ్గుతున్నా ఆ మేరకు ప్రజలు లాభపడతారనే ఆనందం ఉంది.... స్వదేశీ ఉత్పత్తులు పెరిగినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది....**

**రావులపాలెంలో జరిగిన జీఎస్టీ 2.0 అవగాహన సభలో ఎమ్మెల్యే బండారు సత్యనందరావు.....**



రావులపాలెం చీఫ్ బ్యూరో అక్టోబర్ 6 నంది పత్రిక జీఎస్టీ 2.0 పై అందరూ అవగాహన పెంచుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం వేమన రెడ్డి కళ్యాణ మండపంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ2.0 అవగాహన సదస్సులో ఆయన జె.సి నిశాంతి, ఆర్డీవో శ్రీకర్ తదితరులతో కల్సి పాల్గొన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు పాలు, పాలపదార్థాలు, కృషి ట్రాక్టర్లు తదితర వస్తువులపై గతానికి ఇప్పటికీ జీఎస్టీ ఎంత మేరకు తగ్గిందో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహనా సదస్సును ప్రారంభించారు. సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రకరకాల పన్నులు ఉండేవని, రాష్టానికి, రాష్ట్రానికి ఈ పన్నుల వ్యవస్థ వేరువేరుగా ఉండేదని, దేశవ్యాప్త పన్ను సంస్కరణలలో భాగంగా వ్యాట్ వచ్చిందని, ఆ పై దేశమంతా ఒకే పన్ను నినాదంతో జీఎస్టీ వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 పేద, మధ్యతరగతి వర్గాలతో పాటు రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు ఊపు రావడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 వల్ల రాష్ట్రానికి 8వేల కోట్ల ఆదాయం కోల్పోతున్నామని, అయితే ఆనందంగా ఆ ఆదాయాన్ని కోల్పోతున్నట్లు ఎమ్మెల్యే బండారు అన్నారు. ఆ ప్రయోజనాలు ప్రజలకు చేరాలనే సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వదేశీ ఉత్పత్తులు పెరిగినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ అభివ ృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. గతంలో 5%,8%,12%,18%,28% వంటి ఐదు రకాల స్లాబులు ఉండేవని, ఇప్పుడు కేవలం 5%,18% స్లాబులు మాత్రమే ఉన్నాయని తెలియజేశారు. 28% పన్ను అంటే వందకు 28 రూపాయలు పన్ను ఉండేదని, అత్యధిక శాతం ఉన్న 28% పన్ను పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వ్యవసాయానికి సంబంధించి పాలు, పన్నీరు, డ్రిప్, బయో పెస్టిసైడ్స్, యంత్ర పరికరాలు వంటి వాటిపై పన్ను గణనీయంగా తగ్గిందని దానితో వాటి ధరలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు. క ృషి ట్రాక్టర్ మీద రూ.16,500 ధర తగ్గుతుందని తెలిపారు. టెలివిజన్ మీద రూ.3,500 నుంచి ఆ పైన ధరలు తగ్గుతున్నాయని తెలిపారు. చిన్నకార్ల మీద రూ.70వేల వరకూ ధరలు తగ్గుతున్నాయన్నారు. సెలూన్, బ్యూటీ ఇండస్ట్రీ పై పన్నులు సైతం 5శాతానికి దిగివచ్చాయని తెలిపారు. సెలూన్లు, బ్యూటీపార్లర్లు, స్పాలు మొదలైనవాటిపై తగ్గిన పన్నుల వల్ల ఏడాదికి ఒక కుటుంబానికి రూ.8,500లు ఆదా అవుతుందన్నారు. మధ్యతరగతి కుటుంబీకుడు ఒక మోటారు సైకిల్ కొనుగోలు చేస్తే రూ.8వేల వరకూ ధర తగ్గుతుందన్నారు. ఇలా ప్రతీ వస్తువు మీద ధరలు తగ్గి వినియోగదారులు లాభపడుతున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ జీఎస్టీ2.0పై అవగాహన పెంచుకోవాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశ్యమని ఆయన వ్యాఖ్యానించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ఫలితాలు సామాన్యులకు చేరాలన్నారు. కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి రమణ, అసిస్టెంట్ జిఎస్టి కమిషనర్ సునీల్, వెటర్నరీ ఎడి ఉమామహేశ్వర రెడ్డి,ఆకుల రామక ృష?,గుత్తుల రాంబాబు,పాలూరి సత్యానందం మరియు అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమంలో పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



ఏలూరుచీఫ్ బ్యూరో, అక్టోబర్, 6నంది పత్రిక : జిల్లాలో 'సూపర్ జీఎస్టీ ... సూపర్ సేవింగ్స్' కార్యక్రమంపై జిల్లాలోని అన్ని గ్రామ సమాఖ్య, గ్రామ/వార్డ్ సచివాలయంలో అవగాహన కార్యక్రమాలు వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి సోమవారం సాయంత్రం 'సూపర్ జీఎస్టీ ... సూపర్ సేవింగ్స్' మొదటి రెండు దశలలో చేపట్టిన కార్యక్రమాలపై కలెక్టర్ అధికారులతో టెలి కానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందఠరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ఫలాలు సమాజంలోని ప్రతీ కుటుంబానికి తెలిసేలా అవగాహన కలిగించాలని, దీనిపై ముద్రించిన కరపత్రాలను సచివాలయ స్థాయిలో ప్రతీ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ సమాఖ్య, గ్రామ/వార్డ్ సచివాలయాల పరిధిలో జీఎస్టీ తగ్గింపు ద్వారా నెలకు ప్రతీ కుటుంబానికి ఏ వస్తువుపై ఏ మేరకు ఆదా అవుతుందో తెలియజేసేలా అవగాహన కార్యక్రమంతో పాటు ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్దేశించిన విధంగా చేపట్టవలసిన అవగాహన కార్యక్రమాలపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు , ప్రభ ృతులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు.



కేసముద్రం, అక్టోబర్ 06(నంది పత్రిక):సోమవారం మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.మురళీ నాయక్ పుట్టిన రోజు వేడుకలను మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి రావ్ పూలే కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి నాయకు లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసముద్రం మండల కేంద్రంలో జ్యోతి రావు పూలే సెంటర్ నందు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదినం సందఠరేగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, మాజీ ఎంపిటిసి బాలు నాయక్, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకట్ రెడ్డి, కొండ సురేష్, నరేటి కొమరయ్య, శంకర్, రాము, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రషీద్ ఖాన్, మాజీ ఉప్పసర్పంచ్ రఫీ, గుల్లేపెల్లి రాజేష్, రామచంద్రు, చెడుపెల్లి ఎలందేర్, బోడ విక్కిబిఆగే చిన్న వెంకన్న, నలగుర్తి ఉప్పలయ్య, కోమాకుల రమేష్, జలంపల్లి శ్రీనివాస్, బానోత్ నరేష్, ఆంగోత్ బాల, హనుమ, బానోత్ బాలు, తరాల సుధాకర్, మాజీ సర్పంచ్ దాసు, ఎండీ నవాజ్ అహ్మద్, సామల నరసయ్య, శ్రీను, అరుణ్, మహేష్, అజిత్ రెడ్డి, సురేష్, ఎండీ సమీర్, హరి క ృష?, అభి, పాల ముకేష్, ఎండీ రఫీ, యుగేందర్, కనుకుల రాంబాబు, భాష, బాధ్య, రామ్ రెడ్డి, కొల్లూరు శ్రీనివాస్, జాటోత్ నవీన్, కోతి కొమరయ్య, కొలిపాక వెంకన్న, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలతో పోటీ పడుతుంది







**కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ**

**స్వచ్ఛత మన సంస్కృతి నాగరికతలతో ఒక భాగంగా ఉండే విధంగా అలవ రుచుకోవాలి :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 6, నంది పత్రిక ప్రపంచ దేశాలు మెచ్చే విధంగా పరిశుభ్రతలో భారతదేశం తలమానికంగా నిలిపేందుకు ప్రజల సహాయ సహకారాలు ఎంతో అవసరమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు సోమవారం జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి స్వఛ్ఛ ఆంధ్ర అవార్డ్స్ ప్రధానోత్సవం కార్యక్రమానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, క ృష? బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంట త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందఠరేగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ స్వఛ్ఛతే విషయంలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలు చెప్పుకునే అంత మార్పు ప్రజల సహాయ సహకారాలతోనే సాధ్యమన్నారు. భారతదేశం అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని దీనితోపాటు పరిశుభ్ర భారత్ అనేటువంటి ఆరోగ్యవంతమైన భారతదేశం కావాలన్నారు. గ్రామీణ స్వరాజ్యం కావాలి, భారత దేశంలో మార్పు రావాలి, భారత దేశంలో స్వఛ్ఛతే అనేటువంటి నినాదాన్ని ఆ రోజుల్లోనే ప్రారంభించిన వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. 2014 లో భారత్ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన తరువాత అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు స్వఛ్ఛభారత్ ఉద్యమానికి పెద్ద ఎత్తున దేశంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పరిశుద్ధ భారతదేశం కావాలి, దీనికి ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం తీసుకురావాలనే టటువంటి ఆలోచన భారత ప్రధాని నరేంద్ర మోడీ చేయడం జరిగిందన్నారు. ఈ దేశంలో ప్రముఖ నాయకులు చాలా మంది స్వఛ్ఛభారత్ కార్యక్రమం స్వీకరించి పెద్ద ఎత్తున పారిశుద్యానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒక ఆరోగ్యవంతమైనటువంటి భారతదేశ నిర్మాణం జరగాలి, రాబోయేటువంటి భవిష్యత్ తరాలు వారందరికీ కూడా ఆరోగ్యవంతులుగా ఉండాలని తీసుకున్నటువంటి కార్యక్రమం స్వఛ్ఛభారత్ అన్నారు. ఆంధ్రప్రదేశ్లో పెద్ద ఎత్తున 2014లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్వఛ్ఛఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తీసుకురావడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా గ్రామాలకి టెక్నాలజీ కనుగొనడం, అనేక వాహనాలను తీసుకురావడం జరిగిందన్నారు. స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని నేడు దాదాపు చాలా విభాగాల్లో కొంతమందిని ఎంపిక చేసి అవార్డులను ఇచ్చేటటువంటి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రిలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వఛ్ఛ మున్సిపాలిటీలు, గ్రీన్ అంబాసిడర్లు, కొన్ని స్వఛ్ఛరేద సంస్థలు, ఇలా పలు విభాగాల్లో ఎంపిక చేసి వారికి అవార్డులు ఇవ్వడం ద్వారా మరింతగా ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో అవార్డులకి రాష్ట్రంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. సన్మానించడం, ప్రోత్సహించడం ద్వారా రాబోయేటువంటి రోజుల్లో వారు మరింత ఉత్సాహంగా తీసుకుంటారని, వారు మిగతా వారికి మార్గదర్శకం కావాలని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది కేవలం నినాదంతో మిగిలి పోకూడదనేటువంటి విషయాన్ని మనం అంతా కూడా గమనించాలిని, స్వఛ్ఛతే భారతదేశంలో ఈ విధంగా ఉంటుంది అనేటువంటి విషయం ప్రపంచ దేశాలు చెప్పుకునేలాగా ఉండాలన్నారు. ఇవాళ ప్రపంచ దేశాలతో పోటీపడుతూ మిగతా దేశాలకు మార్గదర్శకంగా ఉండాలంటే ఉపన్యాసాల ద్వారా, నినాదాలు ద్వారా మాత్రమే సాధ్యం కాదు అనేటటువంటి విషయాన్ని ఈ సందఠరేగా మనం అంతా కూడా గుర్తు తెచ్చుకొని, రాబోయేటువంటి రోజుల్లో ఈ విషయాన్ని మనం శ్రద్ధ చూపెట్టాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు మన జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే సమర్థవంతమైన కలెక్టర్ గా నిలుస్తున్నారని, అన్ని జిల్లాల్లో యూరియా కొరత ఉంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పశ్చిమగోదావరి జిల్లా మాత్రమే యూరియ కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నందుకు ఈ సందఠరేలో జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు.రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ 2014 సంవత్సరంలో నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత స్వఛ్ఛ భారత్ పై సంకల్పించారని ఆ సంకల్పమే 10 సంవత్సరాల కాలంలో దేశంలో పారిశుధ్య పరిస్థితులలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. దేశంలో కిడ్నీ, లివర్ వ్యాధులు పెరిగిపోతున్నాయని ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తుందని వాటి నివారణకు ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. పారిశుధ్య కార్మికులు నిర్వహిస్తున్న సేవలకు మనమంతా రుణపడి ఉండాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు జిల్లా కలెక్టర్ చదలవాడ నగరాన్ని మాట్లాడుతూ స్వఛ్ఛ భారత్ సర్వేక్షణ అవార్డ్స్ మాదిరిగానే, స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ కూడా స్వఛ్ఛతా కార్యకలాపాల్లో అదుతే ప్రదర్శన చూపిన వారిని గుర్తించి, అన్ని వర్గాలను స్వఛ్ఛతే సూర్తేని అందించడానికి, ప్రోత్సహించడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయన్నారు. స్వఛ్ఛతే మన సంస్క ృతి, నాగరికతలతో ఒక భాగంగా ఉండే విధంగా అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ రోజు స్వఛ్ఛఆంధ్ర అవార్డ్స్ 2025 జిల్లా స్థాయి పురస్కార వేడుకను నిర్వహించడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. స్వఛ్ఛఆంధ్ర అవార్డ్స్ కేవలం పోటిగా కాకుండ చేయవలసిన స్వఛ్ఛతే, స్థిరత్వం, గౌరవం తో కూడిన ఉద్యమం అని, ఇది ప్రతి మనిషి కలిసి కట్టుగా చేయాలన్నారు. మన ముఖ్యమంత్రి విజన్, పట్టుదల కారణంగా స్వఛ్ఛఆంధ్ర ఆశయాలపై మన రాష్ట్రం మొదటిసారి గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టల్స్, పరిశ్రమలు, తదితర 16 అంశాలలో రాష్ట్ర స్థాయి స్వఛ్ఛతే సర్వే నిర్వహించడం జరిగిందని, ఇది భారతదేశంలోనే మొట్టమొదటిగా చేపట్టిన ఆపరిశుభ్రతపై సర్వే అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, హాస్పిటల్స్, పరిశ్రమలు స్వఛ్ఛతే కోసం ప్రేరణ కల్పించుకోవడం ముఖ్య ఉద్దేశం అన్నారు. మనకి 490 గ్రామపంచాయతీలు ఉన్నాయని, వీటిలో 384 గ్రామపంచాయతీలలో వర్మీ కంపోస్ట్ కేంద్రాలను నిర్వహించుకుంటున్నాం అన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీలో మహిళలను భాగస్వాములు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గల ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాలలో మొత్తం 44,572 కిలోల వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి చేయడం ద్వారా రూ.3,56,576/- ఆదాయం లభించిందనీ, అదనంగా 39,529 కిలోల ఘన వ్యర్థాలను విక్రయించుట ద్వారా రూ.2,76,703/- ఆదాయం వచ్చిందన్నారు. పురపాలక సంఘాల పరిధిలో స్వఛ్ఛతేపై జనవరి నెలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకున్నామన్నారు. ఫిబ్రవరి నెలలో అన్ని మున్సిపాలిటీలు ఇంటి వద్దనే వ్యర్థాలు వేరుచేసి అందజేయడంపై ప్రజలకు అవగాహన కల్పించడం, మార్చి నెలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం వాటి స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగించుకోవడం, సింగిల్ యుజ్డ్ ప్లాస్టిక్ వస్తువులు వాడకాన్ని మన జిల్లాలో నిషేధించి, మన కలెక్టరేట్ నుంచి మొదలుపెట్టుకొని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, హెూటల్స్, రెస్టారెంట్స్ ఫంక్షన్ హాల్స్, వాణిజ్య సముదాయాలు, అన్ని బహిరంగ ప్రదేశాల్లోనూ ఈ యొక్క సింగిల్ యుజ్డ్ ప్లాస్టిక్ అనేది ఉండకూడదని చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తణుకు బాయ్స్ హై స్కూల్ కార్యక్రమంలో పాల్గొన్న సందఠరేలో గుహమిత్ర యాప్ ను ప్రారంభించడం కూడా జరిగిందన్నారు. ఖాళీ స్థలంలో మొక్కలు నాటించే కార్యక్రమాలను కూడా మన జిల్లాలో విస్త ృతంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ స్వరా?ంధ్ర కార్యక్రమాన్ని నిజమైన ప్రజా ఉద్యమంగా జరుపుకోవడానికి ప్రజలందరూ క ృషి చేయాలన్నారు. ప్రతి స్థానిక సంస్థ, ప్రతి పౌరుడు చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. స్వఛ్ఛతే అంటే ఒక్క రోజు పని కాదని, ప్రతి రోజు మనం కలసి అనుసరించాల్సిన అలవాటు అని, దీని ద్వారా ఆరోగ్యవంతమైన, పచ్చని ఆంధ్రప్రదేశ్ రుపొందించగలమని కలెక్టర్ పిలుపునిచ్చారు. భీమవరం శాసనసభ్యులు మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఏ ఒక్కరూ చెత్తను రోడ్లపై వేయరాదని, చెత్తను తీసుకువెళ్లే వాహనం వచ్చినప్పుడు మాత్రమే వారికి అందించాలన్నారు. భీమవరం మున్సిపాలిటీ స్వఛ్ఛ మున్సిపాలిటీగా అవార్డు వచ్చినందుకు మున్సిపల్ కమిషనర్ను అభినందించారు. ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని అప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించగలుగుతారన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు.ముందుగా తాడేపల్లి గూడెంకు చెందిన వీర్నాల గౌరి కళాబ ృందం పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం, మొక్కల పెంపకం పై ఇచ్చిన ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నది. భీమవరం జి. ఎల్.బి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పరిసరాల పరిశుభ్రతపై ఇచ్చిన సందేశాత్మక ప్రదర్శన ప్రశంసలు అందుకుంది.స్వఛ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా భీమవరం పురపాలక సంఘంతో లైన్స్ క్లబ్ సంయుక్తంగా స్వఛ్ఛతే కార్యక్రమాల నిర్వహణకు అవగాహన ఒప్పందం( ఎం ఓ యు) చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి. భీమారావు, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, ఖదిబ్ కైసర్ బానో, డిపిఓ ఎం రామనాథరెడ్డి, భీమవరం మున్సిపల్ కమిషనర్, కె. రామచంద్రారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు,స్వఛ్ఛఆంధ్ర అవార్డు గ్రహీతలు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు.. మజ్లిస్ విషయంలో మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

**మజ్లిస్ పార్టీ తమతోనే ఉంటుందన్న టీపీసీసీ చీఫ్**

**మజ్లిస్ తమకు ఫ్రెండ్లీ పార్టీ అన్న మహేశ్ కుమార్ గౌడ్**

**రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ప్రకటిస్తామని వెల్లడి**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉప ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ తమతోనే ఉంటుందని, తమ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మజ్లిస్ తమకు ఫ్రెండ్లీ పార్టీ అని వ్యాఖ్యానించారు.కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అదుతే విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టిక్కెట్‌ను బీసీలకు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ప్రకటిస్తామని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై కూడా ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితిని బట్టి మిత్రపక్షాల అభ్యర్థులకు కూడా టిక్కెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. సీపీఎం, సీపీఐ, తెలంగాణ జనసమితి అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. డిసెంబర్ చివరి నాటికి పార్టీ పదవులన్నింటిని భర్తీ చేస్తామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు తీర్పును తాము ముందుగా ఊహించిందేనని ఆయన అన్నారు. త్వరలో కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.

## మావోయిస్టుల మందుపాతర పేలి ఏనుగుకు తీవ్ర గాయాలు

ఝార్ఖండ్‌లోని సారండా అటవీ ప్రాంతంలో బాధాకరమైన ఘటన చోటుచేసుకుంది. భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చినట్లుగా భావిస్తున్న శక్తివంతమైన మందుపాతర (ఐఈడీ) పేలి, ఓ ఏనుగు తీవ్రంగా గాయపడింది. ఈ పేలుడు ధాటికి దాని కుడి ముందు కాలు ఛిద్రమై, ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోంది. పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోని సారండా అడవుల్లో ఈ ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. సుమారు 10 నుంచి 12 ఏళ్ల వయసున్న ఆడ ఏనుగు, నడవలేని స్థితిలో తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న విషయాన్ని స్థానిక గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు తెలియజేశారు. పేలుడు తీవ్రతకు దాని పాదంలోని కొన్ని భాగాలు తెగిపడి, మాంసం వేలాడుతూ కనిపించిందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ అధికారులు, పశువైద్యుల బ ృందం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుంది.బాధతో ఉన్న ఏనుగు వద్దకు వెళ్లడం ప్రమాదకరమైనప్పటికీ, దాదాపు నాలుగు గంటల పాటు ఎంతో శ్రమించి దాని సమీపానికి చేరుకున్నారు. అనంతరం దానికి యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, ఇతర మందులతో ప్రథమ చికిత్స అందించారు. చికిత్స బ ృందానికి నాయకత్వం వహించిన పశువైద్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, "ఆ ఏనుగు పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. దానిని సురక్షిత ప్రాంతానికి తరలించి మెరుగైన చికిత్స అందించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాం" అని వివరించారు. అరటి పండ్లలో మందులు కలిపి అందించగా ఏనుగు వాటిని తిన్నదని, ప్రస్తుతం అటవీ సిబ్బంది దానిని 24 గంటలూ పర్యవేక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. గతంలోనూ సారండా అడవుల్లో ఇలాంటి ఘటనలు జరిగాయి. ఇదే ఏడాది జూన్ 24న జరిగిన ఐఈడీ పేలుడులో గాయపడిన 'గాద్రు' అనే ఆరేళ్ల ఏనుగు చికిత్స పొందుతూ జూలై 5న మరణించింది. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండే ఈ ప్రాంతంలో పదేపదే మూగజీవాలు బలికావడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. "అటవీ ప్రాంతాల్లో ఐఈడీలను గుర్తించి, నిర్వీర్యం చేయడానికి అన్ని ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలి" అని ఓ సీనియర్ అటవీ శాఖ అధికారి విజ్ఞప్తి చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com